వేగుఁజుక్క గ్రంథమాల — 32 పండిత ప్రతి.

సరసశృంగారము.

(లేక)

హేమసుందరోపాఖ్యానము

(పూర్వకవి ప్రణీతము)

Scholar's Edition

(For Private Circulation Only.)

బ్రహ్మశ్రీ భాగవతుల నృసింహశాస్త్రిగారిచేఁ

పరిష్కృతము.

Printed by :-COCANADA PRINTING WORKS,
COCANADA.

Published by:-**Bh. N. Serma,**
Proprietor **Vegu jukka Series,**
Pudipeddivari Street,
BERHAMPORE, *(Ganjam)*

1st Edition

1000 COPIES.

1929

Copy right Registered

వెల రూ 2-8-0] [ఖర్చులు ప్రత్యేకము

THIS CANCELS ALL PREVIOUS RULES.

Estd in 1911.

భాగవతుల నృసింహశర్మ,

Registered.

ప్రొప్రైటర్,

NOTE THIS TRADE MARK

గ్రంథమాల

వేగుంజుక్క

గ్రంథమాల,

పూడిపెద్దివారి వీధి,

బరంపురం (గంజాం)

1929.

నిబంధనలు.

నిరూపకనవలలు, సాంఘికనవలలు, పుణ్యచరిత్రములు, మృదుమధుర ప్రబంధములు, మనోహరనాటకములు, మనోల్లాసకరములగు నితిహాసములు, చక్కని కాగితముతో, రమ్యమగు అచ్చుతో రెండు మాసముల కొక్కటిగా వెలువడును.

2 గ్రంథము వెలువడినవెంటనే చందాదారులకు ఒక్కొక్కగ్రంథము ఒక్కొక్క రూపాయికి వి. పి. చేయఁబడును. ఖర్చులు ప్రత్యేకము. ఇతరులకు ప్రతిగ్రంథము రూ 1—8—0 (ఖర్చులుగాక)

3. ఆరుగ్రంథములు (పోస్టేజీలుగాక) సంవత్సరమునకు ఆరురూపాయలు మాత్రమే. ఈయారురూపాయలు ముందు (ఎడ్వాన్సుగా) బంపు చందాదార్లకు రిజిస్ట్రీఖర్చులుండవు. ఎప్పటికప్పుడు 1 రూ॥ అడ్వాన్సుగా బంపినను ఖర్చులుండవు. ఇందువలన చందాదారులకు రూ 2—4—0 లాభముగలదు.

4. చందాదారులగువారు వెనుకటి గ్రంథములలో నేయొకగ్రంథమునైనఁ గోరిరేని ప్రవేశరుసుము 0-4-0 మాత్రమే. అట్లుగాక, తాము ప్రవేశించిన పిమ్మటనుండి గ్రంథములఁ బంపగోరిరేని ప్రవేశరుసుము 0-8-0 మాత్రమే !

5. చందాదారులగువారు వెనుకటి గ్రంథములు పుచ్చుకొనవలెనను నిబంధన యెంతమాత్రమును లేదు. వారు కోరిరేని (కోరినగ్రంథములబట్టి) చౌకగా నిచ్చెదము.

6. అప్పుడప్పుడు వెలువడు అనుబంధగ్రంథములు శాశ్వతచందాదార్లకు మాత్రమే యుచితము. ప్రతిగ్రంథముం దప్పకుండ స్వీకరించువారు శాశ్వతచందాదారులు.

గ్రంథరచనా నియమములు.

1. Characterisation. 2 Developement of character, 3· New Ideas. 4. Historical Beauties, 5. Description of Nature and other varieties.

గమనింపుడు:—చందాదారులు ప్రతిగ్రంథముం బుచ్చుకొనుట తమకు విధియై యున్నది. తీర పంపించినపిమ్మట గ్రంథము నెంతమాత్రము ద్రిప్పి వేయరాదు. ప్రతి గ్రంథమునకు ముందు యింటిమేషను పంపుదుము. ఇష్టము లేనివారు వెంటనే మాకు దెలియం జేయవలెను. త్రిప్పివేయక ప్రతిగ్రంథము పుచ్చుకొను చందాదారులకు మాత్రమే అనుబంధ మచితముగా పంపుదుము. అడ్వాన్సు పంపిన చందాదారులకు ఖర్చులుండవు. (రూ 2-4-0 లాభము.)

నూతనప్రచురణలు. (New Publications.)

శ్రీతులసీరామాయణము.

నిర్వచనము—చిత్రపటశోభితము.

వాల్మీకిరామాయణమువలెనే హిందూదేశమునం దంతటం బ్రఖ్యాతిం గాంచిన రామాయణ మిది. మనభాష కిదియొక నూతనాలంకారము. ఇది హిందీభాషయందు శ్రీతులసీదాసమహాకవిచే వ్రాయబడినది. బ్ర॥ శ్రీ॥ భాగవతుల నృసింహశర్మగారిచే నాంధ్రీకరింపబడుచున్నది. జగద్గురువగు శ్రీగాంధీమహాత్మునిచే నిత్యముం బారాయణము జేయబడు నీరామాయణ

ప్రాశస్త్యముం జదివినవా రనేకవిధములం గొనియాడకపోరు. వివిధరసములను, నుపాఖ్యానములను, మనోహరగాథలను నిది జన్మసీమ. ఒక్కొక్క కాండము చొప్పున వెలువడును. ఆంధ్రీకృతశ్రీతులసీ రామాయణముం బోగడుచు మహనీయులు వ్రాసిన యభిప్రాయములు మును ముందు ప్రచురింపంబడును. బాల కాండము వెలువడినది. ద్వితీయముద్రణములోనున్నది. అయోధ్యాకాండము రెండుభాగములు ప్రతిసంపుటము చందాదారులకు రూ 1-0-0. ఇతరులకు రూ 1-8-0. పోస్టేజీ ప్రత్యేకము. బాల + అయోధ్యాకాండముల నిండు కేలికో బైండు సంపుటము రూ 3-0-0 ఖర్చులుప్రత్యేకము—అడ్వాన్సుపంప వలెను. అరణ్యకాండము విక్రయమునకు సిద్ధముగనున్నది.

నవలలు

1	ఉగ్రభైరవము చిత్రపటశోభితము—చందాదారులకు			1-0-0
2	సర్వమంగళ (నిండు కేలికో)		,,	1-0-0
3	పద్మరాగము	245 పుటలు	,,	1-^-0
4	చపల	287 పుటలు	,,	1-^-0
5	విషమరహస్యములు	226 పుటలు	,,	1-0-0
6	కాళీఘట్టరహస్యములు	272 పుటలు	,,	1-0-0
7	ప్రణయసామ్రాజ్యము		,,	1-0-0
8	ఉత్తమవంచకుడు (The Righteous Rogue)			0-10-0
9	కాంతాపహరణము			1-0-0

నాటకత్రయము

(భాగవతుల నృసింహశర్మ, గ్రంథకర్త)

1	విజయవిజయము-కర్ణార్జునుల యుద్ధము	0-10-0
2	విచిత్ర వీరబొబ్బిలి (లేక) పద్మనాయకవిక్రమములు	0-12-0
3	ప్రతిజ్ఞాచాణక్యము	1-0-0

మృదుమధుర పద్యగ్రంథములు

1 శృంగారసంధ్య గ్రంథకర్త భాగవతుల నృసింహశర్మ.	1-0-0
2 అభినవభర్తృహరి	0-10-0
3 కామాక్షీసరసము, గ్రంథకర్త మండా వేంకటేశశర్మ	0-1-0
4 గాంధీశతకము గ్రంథకర్త భా॥ నృసింహశర్మ	0-4-0

☞ ఖర్చులు కొనువారే భరించుకొనవలెను.

చందాదారులకు, గ్రంథాలయములకు మాత్రమే.

(కొలఁదిదినముల పర్యంతమే.)

ఇందుగల పద్యములు—నాటకములు—శతకములు—కోరినయెడల మిక్కిలి చౌకగానిచ్చెదము. ఈకన్సెషను కొలఁదికాలము పర్యంతమే. వలయువారు వేగముగ మాకు తెలియఁజేయవలెను. కొలఁదిప్రతులుమాత్రమే మిగిలియున్నవి. గమనింపవలెను.

వలయువారు:—భాగవతుల నృసింహశర్మ,
వేగుఁజుక్క-గ్రంథమాల, పూడిపెద్దివారివీధి,
బరంపురము, గంజాంజిల్లా అని వ్రాయవలెను.

గమనింపుడు:—మాచందాదారులు, తమకువచ్చినట్టి పార్సెల్సుపైని మా చిరునామా బాగుగ గమనించినపిమ్మట సొమ్ముచెల్లించి పుచ్చుకొనవలెను. మాపూర్వప్రచురణములలో, నేనే, వాఁడేవీఁడు, ప్రతులులేవు. అందు విక్రయమునకు సిద్ధముగానున్న గ్రంథములు 1 కాలూరాయి 2 కోటీశుతన 3 విభ్రమరాఘవము. (జానకీపరిణయ వృత్తాంతము)

ప్రధానపోషకులు.

1. M. R. Ry. I. V. Sivaramadass garu, Mokhasadar Narasingaraopuram.
2. „ K. Krishna Rao garu, Land lord, Berhampore.
3. „ K. Gurnadha Rao garu, Proprietor, I. L. P. Press, Berhampore.
4. „ C. S. Natesam garu, Proprietor, Sree Krishna Mohana Samaj, Madras.

రాబోవు గ్రంథములు.

1 భానుమతి:—అత్యద్భుతమైన నవల దరిదాపు 300 పుటలుండవచ్చును.

గ్రంథకర్త:—M. K. నాగప్పగారు B. A. బళ్ళారి.

2 "రెయినార్":—నిరూపకనవల, హంతకుఁ డత్యద్భుతసాహసికాగ్రగణ్యుఁడు. తుదిముట్టఁ జదువనిదే విడువరు.

గ్రంథకర్త:—K. V. గోపాలరావుగారు.

3 "పిశాచసందర్శనము":—ఇది నవలా ? నాటకమా ? దీనిఁగూర్చి యేమని వ్రాయవలెను. యథార్థములగు సంఘటనములు గలిగి, చదువుచున్న కొలంది నొడలు పులకరింపఁజేయు నంశములతో మెండుగ నిండుకొన్న యీ గ్రంథము నెల్లరుఁ జదివి యానందింపకపోరు.

గ్రంథకర్త:—S. V. రామమూర్తిగారు B. A. L. T.

ప్రశంస.

1923 వ సం॥ మార్చి నెల 23 వ తేదీని, ఆంధ్రపత్రికయందును, తత్పూర్వ మాంధ్రవాణియందును బ్ర॥ శ్రీ॥ పూడిపెద్ది వేంకటరమణయ్యగారిచేఁ బ్రకటింపఁబడిన హేము సుందరోపాఖ్యానోదంతముఁ బరికించి, * బ్ర॥ శ్రీ॥ శ్రీరంగము సోమేశ్వరశాస్త్రి B. A. గారిచే, సంపూర్ణముగ విమర్శింపఁబడిన యేతద్గ్రంథముఁగూర్చి మే మధికముగ వ్రాయనవసరము లేకయే, యాంధ్రులు సమగ్రముగ నెఱుంగఁగలరు.

ఈగ్రంథము ననుసరించియే నేను కామాక్షీనగవమను చిన్నగ్రంథముఁ బ్రకటించితిని. నాఁటినుండియు నీగ్రంథముఁ బ్రకటింపవలెనని విశ్వప్రయత్నముఁ జేసిచేసి, పద్యగ్రంథములఁ బ్రకటించుటకు సాహసింపని, యీగ్రంథమాలవారిచే నెట్టకేలకుఁ బ్రకటింపఁజేసితిని.

బందరులో సాహిత్యపరిషత్సభ జరగినప్పుడు నే నచ్చటికి వెడలియుంటిని. అచ్చటిపండితు లనేకు లీగ్రంథము నెట్లయినఁ బ్రకటింపవలెనని నన్ననేకవిధముల నిర్బంధించి ప్రోత్సహించిరి. అందుచేఁ గష్టముపై నిప్పటికిఁ బూనొని యిప్పటికీవిధముగఁ బ్రకటింపఁబడెను.

---

* ఆంధ్రపత్రిక:—రుధిరోద్గారిపుష్యశుద్ధ 18 శనివారము.
„ రక్తాక్షి జ్యేష్ఠబహుళ 12 శనివారము.
„ „ ఆషాఢశుద్ధ 3 శనివారము.
„ రక్తాక్షి „ 10 శనివారము.
„ „ „ బహుళ 8 శనివారము.
„ „ మార్గశిర „ 9 శనివారము.
మొదలగు సారస్వతానుబంధములలోఁ బ్రకటింపఁబడినది.

బ్రి॥ శ్రీ॥ శ్రీరంగము సోమేశ్వరశాస్త్రిగారు వ్రాసినట్లు గ్రంథాంతమునఁగల గద్యముఁబట్టిగాని, గ్రంథాదిఁగల పద్యములఁబట్టిగాని కవి కాలాదుల నిర్ణయించుట కవకాశము లేదు. గ్రంథాంతమునఁగల "మ॥ ధనకాంతాకుచమండలంబు నకుఁ జిత్తం బిచ్చి, విత్తంబు యీ ! వనమున్ ప్రాసి......" ఈ పద్యముఁబట్టి కవి తన నామధేయము సూచించుట కిష్టపడలేదని స్పష్టమగుచున్నది.

ఈగ్రంథము మూఁడాశ్వాసములుగల ప్రబంధము. శ్రీరామాంకితము. ఈకవీశ్వరుని పద్యకవిత్వ మనపద్యముగ హృద్యముగనున్నది. సంస్కృతాంధ్రములఁ జక్కని పాండిత్యము గలవాఁడని యీగ్రంథము స్పష్టముఁజేయుచున్నది. బ్రి॥ శ్రీ॥ శ్రీరంగము సోమేశ్వరశాస్త్రిగారికిందియభిప్రాయముతో నే నేకీభవించుచున్నాను. "ఈతనికవిత్వము పదలాలిత్యము గలిగి మృదుమధురపదఘటితంబయి, సర్వలక్షణములకులోనై యున్నది. చేసినవర్ణనములన్నియు నూతనములై మనోరంజకములుగానున్నవి. ఇక్కవి పూర్వులుచెప్పినచోప్పుననే పదములుమార్చి చెప్పక నూతనాభిప్రాయములను జొన్పియున్నాఁడు. కవిత్వము గంగాప్రవాహమువలె నిరర్గళముగా ప్రవహించుచున్నది." కథ యాద్భుతముగాను, నీతిబోధకముగానున్నదనుటకు సందియము లేదు. ఈగ్రంథమునను గడుగునకు నీతిప్రబోధకములగు పదములున్నవి. మేము ప్రత్యేకముగ నిం దుదహరింపనవసరము లేదు.

ఈగ్రంథమున లోపించిన కొన్నికొన్ని పదములు, పాదములు, శ్రీమదాంధ్రతులసీరామాయణాది బహుగ్రంథకర్త

లగు బ్రి॥ శ్రీ॥ భాగవతుల నృసింహ శర్మగారిచేఁ బూరింపఁ బడినవి.

ఈగ్రంథ మొకానొక దుష్టవైద్యుని యసన్మార్గప్రవర్తనముఁగూర్చి వ్రాయఁబడినట్లు కన్పట్టుచున్నది. భోగవిలాసలాలసు లగుదుర్నీతిపరులకు, వైద్యవృత్తి, ధనార్జనమునకు సాధనముగానున్నదను విషయము నేఁటికిని మనకనుభవైకవేద్యముగా నేయున్నదిగదా? ఇట్టి కపటవైద్యుల నేమిచేసినను దప్పులేదు. ఈకవి, క్షేమేంద్రాదిసంస్కృతమహాకవుల యమూల్యశ్లోకరత్నంబుల, మిక్కిలి రసవంతముగ నాంధ్రీకరించి, తనగ్రంథమున జొన్పియున్నాఁడు. ఈభాగమంతయు, బ్ర॥ శ్రీ॥ శ్రీరంగము సోమేశ్వరశాస్త్రిగారు విపులముగ నాంధ్రపత్రికా సారస్వతానుబంధములయందుఁ జర్చించియున్నారు.

ఈగ్రంథమునఁగల కొన్ని పద్యములు నిరంకుశోపాఖ్యానము, తారాశశాంకవిజయములోని కొన్నికొన్ని పద్యముల పోలికలుగాఁ గన్పట్టుచున్నవి. ఆవిమర్శనాభారము పాఠకులకు వదలితిమి.

ఈగ్రంథము సాంతముగఁ బఠించితేని, యీ మూలాగ్రముగ నెల్లవిషయములు గ్రహింపనగును. ఆంధ్రసోదరులు ప్రోత్సహించితేని యిట్టి యుద్గ్రంథములఁ బ్రకటించి, యాంధ్రభాషాపోషణైకసేవకులమై, మన్ననలఁ బొందఁగలమని మనవిచేయుచు, నింతటితో విరమించుచున్నాను.

ఇట్లు భాషాసేవకుఁడు,
మండా వెంకటేశము,
గ్రంథసంపాదకుఁడు.

సరసశృంగారము
౨-౫/-

హేమసుందరోపాఖ్యానము.

శా. "ఆవేళన్ మనహేమసుందరుఁడు, కాంతామూర్తిఁ విలోకించి, యా
హావక్త్రాంబుజ మిట్టి సొంపుఁగలదే? యాకన్నులన్ జన్నులన్
గావా లతులుఁ గోటులన్? మరుని భాగ్యం బబ్బెరాయంచు మో
హావేశంబునఁ గౌఁగిలించుకొనె; భార్యంగూర్చి చింతించుచున్

శ్రీరామచంద్రాయనమః

శుభమస్తు — అవిఘ్నమస్తు.

శ్రీహంససుందరీపాఖ్యానము

ప్రథమాశ్వాసము.

—* ఇష్టదేవతాప్రార్థనము *—

మ. సరసీజాలయ లక్ష్మియున్ భయపడన్ సంవర్తసాహస్రభా
స్కర తేజోమయ నేత్రయుగ్మము సటాజాలంబు దీపింప వీ
రరసోద్రేకము చేభువిన్ గహకహారావంబు నిండన్, భయం
కరకంఠీరవవక్త్రగహ్వరమునన్ గర్జించి భర్జించి ని [ర్జ
ర్జరవైరిన్ వధియించి యాంత్రమయహారస్ఫూర్తిజృంభించు
నరకంఠీరవమూర్తి, దైత్యకులకాంతారాగ్నివత్కీర్తి, సుం
దరునిస్తేజు నొనర్చు తన్ సితనిశాతక్రూరదంష్ట్రాగ్నుృశేశ్.

సీ. అతులగంభీరసుధాంభోధిసంభూత
కాలకూటానలకంధరుండు

ఆభోగిభోగసహస్రమణీఘృణీ
భూషితభుజగేంద్రభూషణుఁడు
ప్రళయకాలాభీలఫాలనేత్రోద్భూత
వహ్నిభస్మీభూతపంచశరుఁడు
కోపప్రతాపసంతాపితలోకహా
హాకారదనుజలోకాంతకుండు.

గీ. కాలకాలుండు, రుద్రుండు శూలధరుఁడు
పాపఖనియైన సుందరుభవనమునను
భూతబేతాళవితతి సమ్మోద మొంద
జ్వలితఫాలనేత్రుం డయి మెలఁగుఁగాత.

సీ. శత్రువక్షశ్శైలజాతశోణితనదీ
కలితసంగ్రామరంగప్రతోళి
మండలాగ్రదళితమహిషరాక్షసమాంస
తృప్తాఖిలక్షుద్రదేవతాళి
శుంభనిశుంభరక్షోవీరభీకర
రుండమాలాంకితోరోజపాళి
గరుడామరోరగగంధర్వకిన్నర
వర్ణితకల్పకప్రసవధూళి

గీ. భయదవక్త్రగండూషితవరమధూళి
వైరిజనగాఢగర్వాంధకారహేళిఁ

గరతలాంచిత శుష్కకంకాళిఁ గాళిఁ
బ్రస్తుతింతు సుందరుని గర్వంబణఁప.

ఉ. క్రూరనిశాతవజ్రనఖకోటివిఖండితవైరిమస్తకాం
భోరుహభూషితుండు, పరిభూతసమస్తనిశాచరుండు భం
భారవరావకృద్విపులవక్త్రుఁడు విక్రమనిగ్రహోగ్రకం
ఠీరవుఁడైన భైరవుఁడు ఢీకొని సుందరురూపుమాపుతన్.

ఉ. తాళుఁడు తాళుఁడంచు రిపుతండములన్ విదళించు సద్భుజో
త్తాలుఁడు, దీర్ఘదేహజితతాలుఁడు పాదవిఘాతభీతపా
తాళుఁడు, వజ్రఖండసమదంతవిఖండితసాలుఁడైన బే
తాళుఁడు, హేమసుందరుని దర్పము శ్రీయు నణంగఁ జేయుతన్

చ. ధనికులమంచు నిక్కి లిమదంబున క్రిందును మీఁదుగానకుం
డను గరువంబుతోడను జనంబుల బాధలఁ బెట్టుచుండు న
మ్మనుజుల వక్త్రజాతపదమార్గణఘాతలచేతఁ గాలునిం
గనుఁగొనఁ జేయఁజాలు కవినాథులఁ గొల్చెద నిష్టసిద్ధికిన్.

వ. ఇష్టదేవతలఁ బ్రార్థించి, సుకవుల సన్నుతించి,

మ. పడపుంగొమ్మల యొమ్మెలన్ మఱియుఁ బైపై వన్నెలం జూచి లో
బడి యారోగ్యము భాగ్యము న్వ్యయముగా వర్తించువారా
త్మలో, నడల న్సజ్జను లెల్ల మేలనను పాఖ్యానప్రబంధంబు నా
బడు గ్రంథంబు రచించువాఁడఁ గవితాప్రాగల్భ్య మేపారఁగన్

వ. అని నిశ్చయించి,

సీ. సజ్జనోద్యానవ। సంతున కవనిజా
కాంతున కసురలో। కాంతకునకు
వాహవక్రమునకు। నతిపరాక్రమునకు
విక్రమునకు సింహ। విక్రమునకు
ఖలవిభీషణునకు। నకులసంగ్రామవి
భీషణునకు శత్రు। శోషణునకు
శితహేతికరునకు। సతతసన్నుతలీల
కంధరునకు దాన। కంధరునకు

గీ. శంకరునకు నాశ్రితభక్త। కింకరునకు
శ్రీకరునకు భక్తాహిత। భీకరునకుఁ
గృష్ణునకు ధరాభారస। హిష్ణువునకు
విష్ణువునకు జిష్ణునకు రో। చిష్ణువునకు.

వ. అంకితంబుగ నేవిరచింపంబూనిన మహాప్రబంధంబునకు
కథాప్రారంభం బెట్టిదనిన.

కథాప్రారంభము.

చ. ధనతృణకాష్ఠసస్యభరితంబయి, కూపతటాకవాహినీ
వనములచేఁబవిత్రమయి, పర్వతపఙ్క్తికినాలవాలమై
వినగవినఁగఁబూర్వమొకవీడురహించు, వచింపరాదు ప
త్తనమని, వెండియున్ జనపదంబనఁబోలదు రెంటమధ్యమై
తనరిసుఖాస్పదం బయిముదంబొనగూర్చునుపౌరకోటికిన్.

ఉ. ఆపురిభూతలంబునఁ బరాంకుశనామమునం దనర్చు, భూ
మీపతియొక్కఁడాపురసమీపమునంగల కోటనుండు నే
లోపముఁజెందకుండజనలోకముహాయిగనుండు నచ్చటన్
గాపురముండువార లఁకాపురముం దలపెట్ట రెన్నఁడున్.

ఉ. పాడుచు నాడుచుండు సురభామలపాటల నాలకింపగన్
బ్రోడలుసంచరించుటకు భూగగనంబులనాక్రమించు బల్
మేడలు లేకయుండినను మిద్దెలతోడ దిటంబు లైనటా
గోడలతోడ నొప్పు గృహకోటి విరాజిలు నప్పురంబునన్.

ఉ. కొండలుచుట్టుఁబట్టు నెలకొన్న కతంబున నెండకాలమం
దుండఁగరాదు, వేండ్రముఁగోపరు పౌరులు శీతకాలమం
దుండఁదరంబుగాదు చలియున్ జలపట్టును వానకాలమె
ట్లుండునొ చెప్పరాదచట నొక్కవసంతము జెప్పనొప్పగున్.

ఉ. యోగులురాగులన్ధనవియోగులు భోగులువిప్రయోగులున్
ద్యోగులు, రోగులున్నపవియోగులుగానిని యోగులన్ధన

త్యాగులు, సంగహీనులగు యాచకబృందముఁ బ్రోవఁగన్న
హో, భాగులు వీధివీధిఁ గను పట్టుదురెల్లెడఁ దత్పురంబునన్.

ఉ. కానలకైన నూకొని మొగంబునఁ బూత మెఱుంగులూనిన
న్మానులనైన సోఁబఱచు మాటల నేరుపుఁ జూచి సంకట
గ్లానులఁ జేయుచుం ద్రువిట కాంద్రకుమారుఁడు పన్నినట్టి మో
ల్బనులు గాఁ సానులనఁ బోలదు తత్పురివారకాంతలన్.

ఉ. చోరులు, జారులున్ ఖలులుఁ సూరులు సజ్జనులైన వారలున్
ధీరులు నెవ్వరెవ్వరొ మదిన్ గ్రహియింపఁగ రాము వెండియున్
జారిణులన్ బతివ్రతల సానుల భర్తలతోడ నుండు సం
సారిణులన్ గ్రహింపఁదర మాయల బ్రహ్మకునైనఁ దత్పురిన్.

ఉ. తొ్మపతులంచు, జాతియును ఖ్యాతియు నీతియు లేని హీనుఁడు
న్గోపియు దుష్టుఁడున్ ఖలుల కొంగు పసిండియునైన విక్రము
డా పురి నెల్ల వేళల సహాంకృతి నేలుచునున్న యట్టు లా
టోపముఁ జూపుచుండు నుద్ధతుండని యెల్లరు నీసడింపఁగన్.

ఉ. ఇమ్మెగఁ బూర్వభూవరు లహీనబలంబున నేలియుంటన
త్యమ్ముగ నప్పురంబొగిఁ బరాంకుశమయ్యెను నేఁడు వారివం
శమ్ము నశించి యన్యులవశంబున నుండుట, నేతిబీరసా [మై
మ్యమ్మున వ్యర్థమయ్యెను వరాంకుశ నామము నామమాత్ర.

సీ. మోక్షమార్గముఁ దెల్పి శిక్షించు బ్రహ్మవి
ద్యాభ్యాసులైన బ్రాహ్మణులు గలరు

శత్రులసాధించి । శాసింపలేకున్న
నయమార్గచరులు క్ష । త్రియులుగలరు
ధనమునార్జించియు । ధర్మంబుఁ దప్పని
యోగ్యులైనట్టి వై । శ్యులునుఁగలరు
బ్రాహ్మణులంజూచి । సద్భక్తితోడఁ జే
తులను జోడించు శూ । ద్రులునుగలరు.

గీ. వారెవ్వరని వేర్వేఱ । బలుకనేల?
అఖిలజాతులవారికి । నాటపట్టు
సకలసుగుణావగుణముల । జన్మగృహము
నై, తనర్చుఁ బరాంకుశం । బనుపురంబు.

వ. మఱియు.

గీ. దుర్జనోపార్జితాస్తోక । మర్త్యశంబు
విషయలంపటప్రాప్త క । ల్మషభృశంబు
సకలజనవిగర్హితజార । జారిణీవి
రంకుశం బనిశంబుఁ బ । రాంకుశంబు.

ఉ. పరభూమీశులచేతనప్పురముమున్ । బ్రఖ్యాతిఁ బెంపొందియు
న్బరభూపాలురకుఁ గవశంబగుటనో? । పైదేశవాసుల్ నిరం
తరమచ్చోటవసించుహేతువుననో । తద్రాజపక్షీయులం గ్రిన్
దఱుక్షీణింపఁబరాంకుశాహ్వయము వ్య । ర్థంబయ్యెనానాటి

సీ. సాహిత్యసాహిత్య । సరణిసంభాషించి
వాగ్దేవిచేమెప్పు । వడయఁజాలి

కృత్రిమప్రక్రియ శత్రు నోడించి, వి
శ్వామిత్రునతిఁ గాంచు ప్రతిభ గలిగి
సతతంబు మిత్రుల సంతసింపఁగఁ జేసి
కమలమిత్రునికంటె ఘనత కెక్కి
బంధకవిత్వప్రబంధంబులను వ్రాసి
సత్కవిప్రఖ్యాతి సంగ్రహించి

గీ. వైష్ణవాచారసంపత్తి బ్రాహ్మణప్ర
వృత్తిఁ గలిగినవారని ప్రణుతిఁ గాంచి
శిష్టులని చెప్ప నొప్పగు శీలమునను
వఱలుచుండుదు రొకజాతి వార లచట.

గీ. చెలఁగి సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేయఁజాలు
నక్కులంబున దుష్టాత్ముఁ డొక్కఁ డకట
హేమసుందరాఖ్యుఁడు జనియించె నొకఁడు
తులసివనమునఁ గంజాయి వెలసినట్లు.

సీ. అతినీచభోగినీ సతతసంభోగదు
ష్కార్యసంభూతభగంధరుండు
కాకఘూకానేకఖంజరీటసమాన
ఘనదుర్యశోవ్యాప్తకందరుండు
నిఖిలభూజనబృందనిందితాస్పందిత
కపటహాలాహలకంధరుండు

ఖరదూషణాదిరాక్షసతుల్యదుర్గుణ
క్షోభితసకలవసుంధరుండు

గీ. సాధుసత్కవీశ్వరసద్యశఃపయోధి
మథనదుర్గుణధూర్వహమంథరుండు
భయదమేహావ్రణసమూహనయనజితపు
రందరుం డగు నాహేమసుందరుండు.

ఉ. నీతియుజాతిలేని యవినీతిపరుం డని జెప్పవచ్చుఁ; బ్ర
ఖ్యాతిగణింపఁగాఁదలఁచి "యాడినమాఁటదప్పినవాఁడనేనియో
జాతికిఁ బుట్టలేదిదినిజం" బనిదబ్బఱలాడునాతఁడే
జాతికిఁబుట్టెనో యెఱుఁగశక్యముగాదనియందు రెల్లరున్.

వ. అతండు వంచనాపరుండయి, ధనమార్జించువాఁడగుట,

శా. నానాశాస్త్రపురాణనామములనైనన్ బల్కనోరాడ ద
జ్ఞానంబత్యధికంబు, లేదనుభవజ్ఞానంబు, బాల్యంబునం
దోనామాలుపఠించియుండుననిలోనూహింపగావచ్చు; వి
ద్యానైపుణ్యముఁగల్గినట్లుపలుకున్ దంభంబులశ్రాంతమున్

మ. వలపొక్కింతయు లేకయున్నఁగకట వ్యాపారపారీణతన్
వల పున్నట్లు నటించి, పల్లవులయైశ్వర్యంబుఁ గొల్లాడురో
పొలఁతుల్దేవతలంచు సంతతము వ్యామోహంబునన్వారియా
త్మలనైక్యంబగు హేమసుందరుఁడు సామాన్యుండుగాకన్యుఁడే.

మ. కలలోనైనను నన్నుఁ జూడఁడని శో।కవ్యాకులస్వాంతయా
కులకాంతం గని మీఁదుమిక్కిలి కడున్।గోపించు, దండించు, న
వ్వాలయన్ వేశ్యలఁ జూచి లోనలరు నో।హో యంచు నింతేటి
కిం, దలఁ దాఁ గట్టుఁగఁ బెట్టియైన వెలకాం।తం జేయు దేవేరిగా.

క. తలిదండ్రులు దూషించిన
జెలికాండ్రును జట్టములు హ।సించిన మఱియున్
దఱిపోయిన మొలపోయిన
వెలకాంతలఁ బాయఁ డెట్టి।వేళల నైనన్.

చ. కులసతిసొంపుఁ బెంపునా।కోటికిహెచ్చినఁగన్నులెత్తి డ
గ్గలమగుపేర్మిరో వేలఁదిఁ।గాంచినఁ జాలును దానియందము
న్నలపక బానిసీఁడగును।తానుమునింగిన యేఱుగంగ తా
వలచిన కాంత రంభ యను।వాక్యము సార్థకమయ్యె వానికిన్.

శా. శీలంబుం గులమున్ యశంబు మదిలోఁ।జింతింపఁడే వ్వేళ వే
శ్యాలోలుండయి యుండు నన్న నదియా।శ్చర్యంబుఁగా దోచదే
లోలంజూచినఁ జాలుఁ గామవశుడై।లోచూపు గోల్పోవు, నిం
కేలా వానిస్వభావముం దెలుపఁగా।హీనుం డనం జాలదే.

క. ఆయూర గోపియనియెడు
పోరియాలోర్తుకవసించు। మును తనమగనిన్
బాయని కులసతియయ్యుఁ
మాయావినియయ్యెఁ దుదకు।మగనిం బాసెన్.

సీ. మగవాఁడువిడనాఁడె । మగువకుదిక్కేమి
యనిప్రజల్ చింతింప । నణఁగిమణఁగి
తలవాకిలిల్లుగాఁ । దలపోయుసతతంబు
నదియేమొ యనికొంద । ఱనఁజరించి
యెట్టిపోఁకలఁబోవు । నతివగాదనికొంద
ఱనునట్లు లనుమాన । మొనరమెలఁగి
ప్రియులకోర్కెలఁదీర్చు । వేల్పుటావనివిట
సంతతిమోదింప । సంచరించి
'మబ్బుఁబాసినయెండ । మగనిరోసినముండ'
యనిజనుల్ దూషింప । నారితేరి

గీ. మేడలన్ దాఁగి వాడలన్ । గూడి యాడి
గోడలన్ దాటి సందుల । గొందు లందు
దిట్టయై ఱాఁగయై అవ । ఱట్టుదెచ్చి
తుదకుఁ దెరఁదీసె విటులసం । పదలుమాసె.

గీ. తుదకు సందేహయువనికఁ । దొలఁగఁద్రోచి
మట్టుమీఱిన యాలంజె । గుట్టుమట్టు
బట్టబయలైనయంతనే । కట్టునడలి
బట్టబయలయ్యె విటులకుఁ । బట్టపగలు.

కం. ప్రజలెల్లఱు దూషింపఁగఁ
గుజనంబులఁగూడి యగ్ర । కులదూషితయై

నిజజాతిచ్యుతయై య
గ్గజగామిని తుట్టతుదకు । గణికలఁజేరెన్.

గీ. జారుఁడొకఁడైనఁ జేరని । కారణమునఁ
భార్య యింతకుఁ దనకుఁ గై । వ్రాలుకతన
సొత్తుగుత్తగఁ దనకిచ్చు । సుందరునకు
మెచ్చు లిచ్చెనాతరితీపు । మెచ్చులాడి.

సీ. ఇల్లుగుల్లగఁజేసి । యిల్లాలిఁబడఁదన్ని
యామెసొమ్ములనెల్ల । నటమటంచి
ఒకనాఁడుమంచంబు । నొకనాఁడుకంచంబు
నక్రమంబుగఁదెచ్చి । విక్రయించి
సోదరునిల్లాలి । సొత్తును వలవల
మెల్లమెల్లగనెల్ల । గొల్లలాడి
ఉన్నవారనితన్ను । గన్నవారనివచ్చు
చెల్లెలిముల్లియ । బొల్లుచేసి

గీ. ఆలిబెగడొందఁ దండ్రియు । నాత్మఁగుంద
చుట్టములు దిట్టమఱఁదులు । ఱట్టుబెట్ట
"సిగ్గులేనట్టి దొంగ ఛీ-ఛీ" యనంగఁ
బ్రాపకుం డయిగోపి కా । పాపియిచ్చె.

ఆ. వె. ఎట్టిచోరునైన । నెట్టిజారునినైన
వానిఁజెప్పిచెప్ప । వలయుఁ బిదపఁ

దాఁడికన్న వాని । దలఁదన్నువాఁ డుండు
ననెడు న్యాయ మతని । యందగలదు.

చ. అలయక పెద్దలెల్లఁ గు । లాంగనలుండుచుండ వేశ్యలన్
గలయుట ప్రాణహానియని । కన్విని వాఁడు "విరక్తిఁ జెందికా
నల మునినై తపింతు" నని । నవ్వుచుఁ బల్కుచు వెళ్లిదీరె రో
కలిఁ దలఁ జుట్టుమన్నటులు । గా; నవివేకికిఁ జెప్పవచ్చునే.

సీ. త్రైవిద్యులైనట్టి । బ్రాహ్మణవర్యుల
వైదికజడు లంచుఁ । బలువరించుఁ
బాండిత్య మేపార । భాషించు పెద్దల
వదరుఁబోతు లటంచు । వాదు పెంచు
ముక్తిఁ గాంక్షించు వి । రక్తుల భక్తుల
వంచనాపరులంచుఁ । బంతగించు
తీర్థయాత్రలఁ జేయ । నర్థించు నర్థుల
వ్యర్థజీవులటంచు । నపహసించు

గీ. నఖిలముం బాసి సన్న్యాసు । లైన ఘనుల
నార! దొరకోలు సన్న్యాసు । లంచు నెంచు
గోపివల పింతచేసె వా । పాపినహహ
మందు నేమందుఁ దలపలే । దెందు మందు.

వ. ఇట్టి యాదుష్టాత్మునకుఁ జేదోడువాదోడుగ,

ఉ. కీవివహించి, సాము గరి । డీక సరత్తుల నారితేరి, మైఁ
జేవఁగలట్టివాఁడనఁ బ్ర । సిద్ధి రహించి పెనంగవచ్చుపై

లావరులఁ జయించి, జయలక్ష్మియుఁ దన్వరింప వే
శ్యావనధూర్వహుండనఁగ నప్పురిరెడ్డియొకండు రాజిలున్.

గీ. రోసము విలాసముం గల మీసములను
సాముచే నామ మీరిన మోముఁ గలిగి
కానుకలిమి హరించిన మేనుఁ దనర
బెబ్బులిం బోలి యాతఁడు భీతిఁ గొలుపు.

ఉ. రెడ్డికులంబునం దవతరించినహీనకులీనుఁ డయ్యు రా
బిడ్డను బోలుఁ ఠీవి, భుజవీర్యమునన్ గడిమీఱుబంటు నా
గడ్డుదనంబుఁ గాంతల నెగాదిగఁ జూచుగుణంబుఁ గల్గి, యే
యడ్డును లేక వాఁడు తిరుగాడుచుఁ బాడుచునుండు నెప్పుడున్.

గీ. మగల నెడఁబాసి వాడలఁ దగవులాడు
వాడవదినెల వలపించు వలపుకాఁడు
విటులగృహములఁ గొల్లాడు వేశ్యలకును
అచ్చుపొడిచిన యాఁబోతు మచ్చుతండు.

సీ. బలవంతుఁ డనుభీతి వారకాంతలు వాని
ప్రాపుఁ గోరుచునుందురు బావయనుచు
ధనవంతుఁ డనునాస జనులుకొందఱు వాని
భావించుచుందురు ప్రభు వటంచు
నేపోరులేకుండఁ గాపాడునని వాని
నాదరింతురు కొంద ఱన్న యనుచు

మల్లయుద్ధము నేర్పు మంచిమల్లని వానిఁ
గొందఱు సేవింతు గురు వటంచు

గీ. వానితో నున్న నేసాని యైన వలచు
ననుచుఁ గొందఱు ధనహీను లనుగమింతు
వానిఁ గొలువని విటకాఁడు గానరాఁడు
విటుల కెల్లరకున్ రెడ్డి వేల్పుగిడ్డి.

ఉ. చానలమేలుబంతులగు జాణలతోడ రమించి విత్తముల్
మానములన్ హరించు మతి మంతుఁడితండనుఖ్యాతియుండగా
సానుల నెందఱెందఱిని చక్కని చుక్కలఁ గూడి యొక్కకా
సైన నొసంగియుండడని యందురు తప్పరినుండు దుర్విటుల్.

గీ. ఈఁగ కుంగాటు పాముని కెపుడు బలియు
నొసఁగఁ డనునట్టిమాట య ట్లుండ నిందు
చిట్టచివరకు నెంగిలి చేతనైనఁ
గాకి నేయనివాఁడని లోకు లందు.

గీ. అట్టివాఁడయ్యె నా రెడ్డి యప్పుడపుడు
హేమసుందరునకు మాత్ర మిచ్చుచుండుఁ
దన్ను విడనాడ కేవేళఁ దప్పకుండ
మెచ్చు లిచ్చిన చిరకాల మిత్రుఁడగుట.

వ. ధనవంతుండగు నీరెడ్డిని సందర్శింపఁదలంచి, హేమసుంద
రుండు విచారగ్రస్తుండై యొకనాఁడేకాంతంబున గూర్చుం
డి కర్తవ్యం బేమియుఁ బాలుపోక యిట్లు దుఃఖించుచుండె,

గీ. తల్లిగతియించె, మదిమదిఁ । దప్పెఁ దండ్రి
పచ్చపూసైనలేదు ని । ష్పచ్చరంబు
వలపుఁ బెంపున నాగోపి । బాయరాదు
వసుధ నీలీల కూళనై । బ్రదుకరాదు.

సీ. గోపిసంతాపించి । కోపించునే మొకో?
దినవెచ్చ మేరీతిఁ । దీర్పవచ్చుఁ
దండ్రియెంతయులోన । వేండ్రమొందుచునుండు
నాతని నేరీతి । నరయవలయుఁ
దమ్ముండు మఱఁదలు । దపియించుచుందురు
వారికిం దేరీతిఁ । బాపవచ్చు
గట్టఁబట్టయులేక । బిట్టలుకతోనున్న
కులకాంత కేరీతిఁ । దెలుపవచ్చు

గీ. నారి! యిల్లమ్మఁబోయిన । నడవియయ్యెఁ
గోరి కొనఁబోవువారికిఁ । గొఱవియయ్యె
వాడలంగలకొండంత । పలుకుఁబడియుఁ
గోలుపోతి నీరీతి నే । బేలనైతి.

గీ. వలచివలపించి కలయిక । నలరఁజేసి
బాల నాజాలమున సైపఁ । జాల దార
కలికిగా దదిమరునిపూ । ములికిగాని
గోపి గాదది పీయూష । వాపిగాని.

గీ. హెచ్చుగ ధనం బొసంగక యిచ్చకములఁ
బలికినంతనె నను మెచ్చి వలపుగొను నె?
మెచ్చులాడి వలపు ధన మిచ్చుదాక
పచ్చపైకంబు గుత్తంబు చచ్చుదాఁక.

ఉ. అన్నలినాయతాక్షికి బ్రియంబొన గూర్చెదనంచు నాత్మలో
నెన్నిన లాభమేమి? ధన మొల్లుఁ బిదుః? విరక్తిఁ జెంది రా
మున్నది రాకమానదని యూఱకయుండిన, నందు మీఁదఁగా
నున్నది కాకమాన దని యుక్ దలపెట్టి సహింపగావలెన్.

గీ. కలిమి లేకున్న లంజెతోఁ జెలిమియేటి
కనుచుఁ గొందఱు వచియింతు రల్పమతులు
చెఱకుపండైన వలపుఁ దా రెఱుఁగఁగలరె?
బిడ్డకు ప్రేమెఱుంగును గొడ్డురాలు.

వ. ఇట్లు తం డపరిమితచింతాభరంబున డోలాయమానమానసుండై,

ఉ. ఆవగలాడి నన్నిఁక గృహంబును జేరఁగనీదు వీసమున్
నావలనన్ లభింప దను నమ్మికఁ గల్గి యనాదరించు, నే
నేవగనైన విత్తము గ్రహించి యొసంగెదనంచు నాసుతోఁ
గ్రోవివలెన్ దడంబడుచుఁ గ్రుమ్మరుఁ జిక్కఁడు గుడ్డిగవ్వయున్.

ఉ. వారిజపత్త్రనేత్రఁ దన భార్యను జూచి యనేకభంగులన్
గూరిమిఁ బెంచినట్టి జనకుం గని చీఁకటి తప్పుచెయ్యులన్

జారులఁ జూఱకొన్న నెఱజాణను గోపిఁ దలంచి ముప్వారం
గూరిచె ముండ దైవ మని కుందున తండు వివేకశూన్యుఁడై.

చ. మదవతి యైనగోపి క సమానముగా ధనమీయకుండినన్
వదరుచు నింటికేగుఁడని పల్కు నిజంబని యాతఁ డెంతయు
న్మదిఁ దలపోయు వేళఁ గులమానిని పిల్చినఁ జాలునుగ్రుఁడై
బెదవులచేటుగాక నిరుపేదలకోపము లాభహేతువే.

క. అలరులనమ్మిన స్థలమునఁ
గలకల పురమెల్లనవ్వ గట్టెలనమ్మన్
వలసెఁగదా యని కుందున్
కులసతి వీత్తించెనేని కొట్టంబోవున్.

క. వలవల యేడ్చుం దడఁబడి
విలవిలమని గింజుకొనుచు వెంగలి వరుసన్
బలుకులఁ బలుకును తుదకున్
గులజులలో దాని బ్రదుకు గొడ్డే అయ్యెన్.

వ. ఇట్లనేకవిధంబుల దుఃఖించి సూర్యుం డస్తమించుటయు నెఱింగి,

సీ. ప్రేమించి యొసఁగఁడే రెడ్డిఁ జూచెదనంచు
గుమ్మమ్ము దిగినంతఁ దుమ్మెనొకఁడు
ఆకీడుఁ దొలఁగింప వాకిటఁ దఱివేఁచి
వడిఁబోవ నెదురయ్యె బాలవిధవ

ఇదియేమియని లోని । కేగివచ్చినయంతఁ
గన్నులంబడెఁ దల।ఘూతకుండు
తులసినిదర్శించి । యెలమివచ్చుచునుండ
బలుకరించెను విప్ర।వరుఁ డొకండు

గీ. కూళ కేరీతిసరిపడు । వేళయనుచు
గోపిదరిఁజేరఁజాలఁ డీ।పాపియనుచు
వదను సరియైనఁగార్య మా । ననుచు నెంచి
యొండుఁదలఁపక యింటఁ బ।రుండె నతడు.

వ. అట్లుతం డింటఁ బరుండుటంజూచి, పృథుల వేదనాభరంబు న ననేకదినంబులనుండి దుఃఖించి మోడ్రైయున్న కుల సతి యించుక సంతసించి, నేఁటికి మతిమంతుఁ డయ్యెనొకో యని యడియాస వహించి, వదినెను విలోకించి, యిట్ల నియె.

వ. వదినె! యెఱుంగవే మొశుభ।వార్త? గృహంబుననిట్టివేళలన్
గదినిబరుండజూడ ముక।నాఁడయినన్ భవదీయసోదరుం
డదవదఁ జెందెనే మొ? వల।పాఱిఁడిపోవ మెలంగెనే మొకో
ముదిత? ధనవ్యయంబునకుఁ।బోక్కనో లేకవివేకమెక్కనో?
ఆసలణంగనాదుకన।కాభరణంబుల వెచ్చఁబెట్టినన్
బాసె ధనాంగనన్ వలచి।పాడతికుత్తుకబంటియప్పులన్
జేసె, యశంబురోసె, సిరి।చిందులుద్రొక్కనయింటఁగాసులో
వీసము లేదు, చెప్పటకుఁ । బెద్దలు లేరు; వివేకముండునే

ఉ. అత్తగతించెఁ గాక, మగ। నాలు పతివ్రత సద్గుణాఢ్యరా
లిత్తఱినామె యుండినస। హించునె? యింతటి ఘోరమున్నె? రో
తొత్తుల గుత్తకుంచుకొని। మర్జనుఁడైన కుమారు బాయునే?
చిత్తము నచ్చఁజెప్పి, చెడు। సీతలనుండి మరల్పకుండునే ?

సీ. మామగా రప్పుడీ। మార్గంబు తప్పని
చెప్పిన నీ ముప్పు। తప్పకున్నె ?
పినతండ్రియైన రో। వెలఁదుక కలయిక
ధనహాని యనినఁ దా। వినకయున్నె ?
మఱియు నీరీతి। మర్యాదగా దని
నొక్కి చెప్పిన నింత। పొక్కియున్నె?
వదినెరో నీవైన। వాదించి క్రమరీతి
బోధించియున్న నీ। బాధయున్నె ?

గీ. ధనకనకవస్తువస్త్రసం। తతు లణంగెఁ
జెప్పఁ దలనొప్పి, యప్పులు। కుప్పలయ్యె
నంత యింతయ్యె, నింతకు। వంత హెచ్చె
నెందు కీకుందు చాలు నిం। కెవతెఁ బొందు ?

ఉ. ఆయమెఱుంగకుండఁగవ్య। యంబొనరించుటయట్టులుం
దుర్జ్ఞేయపథప్రవర్తియయి। శీలము నాశముఁజేసె నక్క
వేయి వచింపనేటికిఁక। విత్తమొసంగక యున్న గోపిరా
నీయదు; నీవెఱుంగ విధి। యేచుమి కారణమింటనుంటకు

ఉ. కంటసమేటి కావలపు కానికిఁ దొత్తులు భార్యలైరి, నా
యంటుసహింపఁడించుక యునంటిన స్నానముసేయునేమొ? యే
గంటునెఱుంగ, నింక కసుగందని వాసొగసేల? చాలుఁ బా
డింటికి దీపమేల? త్యజియించెదఁ బ్రాణము లేల చెప్పుమా.

క. అకళంకమైన సతినో
వికటాత్ముల విటులఁ గూడు వెలవెలఁదినొ యే
లుకొని సుఖించిన మేలగు;
నొకయొరలో రెండుకత్తులుండునె చెపుమా.

క. ఘనసారమిళితనవచందన
మున్ మైనలఁది గోష్ఠిదరిఁ జేరును నన్
గనునో చెప్పిన వినునో
కనకాంగి! మొద్దుపుండు కాకికి ముద్దా.

క. ననుజేరి కష్టసుఖముల
వినునో? కొనియాడునో? ననుఁ బ్రేముడిఁ గనునో?
తనకలిమి యింద్రభోగము
తనలేమియె స్వర్గలోకదారిద్ర్యంబున్.

క. ఆడికపడ నా కేటికిఁ
బాడి వచించుటకుఁ బెద్దవారలు లేరో
దూడయు బఱ్ఱెయు నుండగ
వాడంబరమునకు గుంజ యఱచిన కరణిన్.

వ. అని యిట్లు విలపించిన యువ్వనితామణిం జూచి యావదినె యిట్లనియె.

శా. నీలోఁ జేవరవంతయైనఁ గలదేన్। నీభర్త యీలీల వే [యో
శ్యాలోలుండయియుండునే? యకటసం। సారంబు పాడౌనె ?
బాలా నీతులనెవ్వ రెన్నగతులన్। వాక్రుచ్చినన్ లేదసు
మ్మాలాభంబిసుమంతయైన; వినుమా। మేలొందుమా జాణవై.

కం. నమ్మింపుము నీవలపున
నమ్మింపకు మింకకొంప; । నతిచతురతతోఁ
దిమ్మని బ్రహ్మని, బ్రిహ్మని
తిమ్మనిఁగావించు నేర్పు। తెలియుము గోలా.

కం. మెల్లగ భూనయనంబుల
నుల్లము రంజిల్లఁ జేయ। నోపవె ? బేలా
విల్లమ్ములు గలవారికిఁ
జల్లకడవలుగలవారి। సాయం బేలా.

కం. తగవేటికి మగనాలిని
తెగుదెంపుగ మగఁడు విడువ। దిక్కున్నదె ? యో
మగువా మగఁడొల్లడనుచు
మొగసాలకు మొరలు వెట్టు। ముగుదవుగావా ?

గీ. వలచి వలపించి వగలచే। నలరఁజేసి
మగనిలోఁగొనఁ జాలవే। మగువ వినుము

చెలిమిమైఁ జేదు మేపింప । వలనుపడును
బలిమిమైఁ బాలుద్రావింప । వలనుపడదు.

గీ. వెలిచవుల్ గోరి మెలఁగెడు । ప్రియునిఁ దాను
లోఁగొనఁదలంచినట్టి యా । లోలనయన
హావభావవిలాసంబు । లరయవలయు
మగనివలపింపవెలలేని । నగలువగలు.

కం. ఇమ్మెఱుఁగవా? యనునయవా
క్యమ్ములపద్ధతి, నెఱుఁగవా? । కలికివి గావో?
ఎమ్మెలు లేవో? కొమ్మా
హో మ్మెవ్వతె నేను నీకు । బుద్ధులఁదెలుపన్.

వ. అని బోధించిన తనవదినెంగని యవ్వనితామణి,

సీ. కలికి! లోటిపిట శూలరో।కండ్లఁగాని
యణఁగ దను సామ్యమునకు మీ।యన్నగారు
వెక్కసములాడినంగాని । చక్కఁబడరు
వినయముగ నెంతచెప్పిన । వినరు కనరు:

గీ. "ఆ"యనినయంత భయవిన।యములుదోప
సతము తలలోనినాలుక । గతిమెలంగు
నట్టి మగనాలిచందాన । నతనియాన
కడుగుదాటనిచాన నే । నడుగమాన.

వ. అని వచించి, యమ్మందయాన తనడెందంబున నుప్పొంగు
దుఃఖంబు నణంచుకొనుచుఁ గన్నులఁ గన్నీరు రాకుండ

నరికట్టునట్లు చేలచెఱంగునం దుడుచుకొనుచు, లోనికేగి యెల్లరు భుజించి పండుకొనిన యనంతరమున,

సీ. కమ్మనంపెంగతావిఁ గడలఁ బిసాళించు
జాలుకొప్పున జాజిసరులఁదుఱిమి
క్రొన్నెలతలఁదన్ని చెన్నొందుమోమున
సిందూరతిలకంబుఁ బొందుపఱిచి
నిజతనూకాంతులనిగనిగల్ వెలిఁబుచ్చి
చెలువారు చెంగావివలువఁగట్టి
పిటపిటలాడుచుఁ బెల్లుబ్బుగుబ్బలు
కదలకుండఁగఁ గంచుకంబుదొడిగి

గీ. కుందనముఁబోలు నెమ్మేన చందనం బ
లంది యుత్సాహమునను మిన్నంది, వచ్చి
కప్పురపుఁదావి దిక్కులఁగుప్పకొనఁగఁ
దమలపాకుల నమలుచుఁ దలిరుఁబోణి.

గీ. మందహాసంబు కెమ్మోవిఁజిందులాడ
వలుఁద పైఠిణీఱవికె పైఁ బైటజార
కూర్మిమితిమీఱ నాత్మలోఁ గోర్కెలూర
నాత్మవిభుఁజూడ వగఁజెంది యవ్వేలంది.

ఉ. కాళ్లతడంబడన్ నగుమొగంబునఁ జిఱ్ఱునవంకురింప నే
నెల్లచెమర్పఁ జెక్కులియొకించుక కెంజిగిఁగ్రాల లజ్జచే

నుల్లముతల్లడిల్లఁ జను । లుబ్బఁగఁగన్నులుచెమ్మగిల్లగా
మెల్లగవచ్చి భర్తకు స।మీపమునన్ నిలిచెన్ వినమ్రయై.

గీ. సరసశృంగారసరసిలో । జలకమాడి
రతులహావణిల్లు భూలోక।రంభయనఁగ
నచ్చట నతాంగి యెనల।తాంగిఁజూచి
సొంపుపెంపొంద నతఁ డాద।రింపకుండె.

కం. తనుజూచి మాటలాడక
కనికర మింతైన లేక । కను లెత్తక, ర
మ్మనిప్రేమఁ గౌఁగిలింపక
తనపతియట్లున్న తెఱఁగుఁ । దలపోసిమదిన్.

మ. వనితారత్నముచేరి భర్తయనిసం।భావించి ప్రాణేశ్వరుం
డని ప్రేమించిమగండు దైవమను మన్।బ్రార్థించి,గాఢోపగూ-
హనమీఁబోయినయంతఁబొమ్మనియెలం।జాయించు వేశ్యాంగ
జనలోలుండుగ్రహించునే కులసతీ।సంభోగసౌభాగ్యమున్.

కం. విటులను వంచింపంగల
కుటిలాత్మలఁ గూడువాఁడు । కులసతిసురతం
బెటు లనుభవింపఁ జాలును
అటుకులరుచి యెద్దెఱుంగ । దనగా వినమే.

గీ. ఎదురుపాటున కెంతయు । నేడ్చుచుండ
నెత్తుకొన వేమియని నెత్తి । మొత్తుకొనిన

వానిపోలిక నాచాన । వానిపజ్జ
వెక్కికొనియేడ్చెఁ గొండదవ్వించునట్లు.

వ. అట్లు,

చం. వలవలయేడ్చి క్రిందఁ బడు। భార్యనుజూచి యతండు:నీవయి
న్వలపురవంతయున్ గలదె?। నాకునునీకుఋణంబుదీరె లం
జలవలెనుండువో యకట। చచ్చెదొ పొమ్మనియేవగించుచున్
బలికెను; త్రాడుచాలదని। బావినిబూడ్చెదువారలుందురే.

శా. వాపీకూపతటాకవాహినులకున్। ప్రాణంబులర్పింతు, సం
తాపంబోర్వఁగఁజాలనంచుఁగులకాం। తారత్నమత్యంతమున్
గ్రోపంబొందితపించిదుఃఖమున నుద్ఘోషింప నామూఢుఁడా
గోపీలంబకుచోపగూహనములన్। గొండాడునున్మత్తుఁడై.

వ. అంత నానారీమణి హితోపదేశంబునకు నైన సమ్మతించు నని యుడియాసవహించి, భర్తంజూచి,

చం. కులసతియైనభార్యమదిఁ। గోరికలీరికలెత్త భక్తితో
నెలమినొనర్చుకార్యమతి। హేయముగాఁగనుపట్టుమీకుమీ
వలపులకున్ నిధానమయి। పల్కులనేర్చునమీమనంబు రం
జిలునటులుండులంజ; పని। చేసిన పాతికవట్ట మాఁగదా?.

కం. వాలాయంబుగ నింటను
మేలోగులఁ బాలఁగొనుచు । మెలఁగెడు నాయి
ల్లా, లొల్లని మగవాఁడును
పాలొల్లనియట్టిపిల్లి । బాగుపడుదురే.

కం. మనకున్నది లేనిది మును
వెనుకలడలపోయకుండ । వెచ్చించుదురే
ధనమెంతయున్నఁగలదే
మనసెఱుఁగని కలయు నొడలు।మఱదిన సివముగ్.

ఉ. అగ్గలమైనమోహమున । నాచపలాక్షికిఁ జిత్తమిచ్చి యి
ల్లగ్గికి బుగ్గికిన్ విడచి । యక్కటపొక్కరొ సుంతయైన? నే
నెగ్గులఁబల్కినన్ దగదె। యీసువహించినఁ బాడియా నే? కా
దగ్గదికాకమాన దని । దైవముదా తెదఁ జావుఁగోరెదన్.

ఉ. జారులు లేరొ? యెందు నెఱ।జాణలఁగూడినవారుగారొ? సం
సారముగుల్లఁజేసి కుల।మానినిఁబాసి యశంబురోసిరో?
"హా! రసికుండ విట్లుతగు। నా"యని యించుక వెక్కివెక్కిపై
బోరున నేడ్చి పైఁబడియె। ముద్దులగుమ్మయతండుమ్రాన్పడన్.

కం. న్యాయాన్యాయము తెఱుఁగని
యాయతిహీనునకుఁ జెప్ప । యత్నించిన యా
జాయ "అపృష్టోపిశుభం
బ్రూయా" త్తనునీతివాక్య।మును వినెనేమో"

కం. నయపద్ధతిచే నానతి
ప్రియునిన్ వ్యసనంబునుండి । ద్రిప్పఁదలంచెన్
దయలేనివాఁడు వినఁ డా
రయఁ; జక్కిలిగింతకలదె । రాత్రిప్రతిమకున్.

వ. అట్లు వలవలయేడ్చి, పైఁబడిననిజకాంతంజూచి యాదు
ర్విటుండు,

కం. ఇల్లలికినఁ బండువగునె
యుల్లాసముఁజూపినంత నొల్లునె యుల్లం;
బిల్లాలననుచు మిక్కిలి
యుల్లాపములాడనేటి కోడలుముఱదితే.

కం. చెఱచితివే సంసారము
మఱచితివే గౌరవంబు? మగనికిబుద్ధుల్
గఱపగవచ్చితివే? నీ
యఱచేతికిఁ బండ్లువచ్చె నౌనే లంజా.

ఉ. గవ్వకుఁజేయు వీవడవిఁ గాచినవెన్నెలఁ బోలియుండు నీ
జవ్వనమీవెఱుంగవు శ్మశానమునందలిపూవు చూపె? నా
నొవ్వుదలంప కిట్లుఱవ నోటికివచ్చినయట్లు పేలెదే!
క్రొవ్వణఁగింతునంచుఁ బడఁద్రోచెఁ గులాంగనఁదిట్లొనర్తురే.

తే. అంతతోఁబోక క్రూరుండు పంతగించి
యొండుదండంబుచేనంది రండయనుచు
వెలఁదిఁజాఁగొట్టె దుష్టులు విఱుగునట్లు
మెచ్చఁదగుఁగాక యేమనవచ్చు నౌర.

చ. వెలవెలఁదిన్ వరించియు వివేకమునన్ ధనధాన్యసంచయం
బలఁతిగ వెచ్చఁబెట్టి, వలపాఱడిసేసిన భర్త యెగ్గులం

జలికిన నోర్వలేనికులు। మానిని పైఁబడు దండతాడనం
బులకు సహించునే? యుసుఱు। వోయిన మేలగుఁగాక; దగ్గనన్
న్నిలువని మా క్షుత్తమ్ములకు। నిల్చునె? మూఢుఁడెఱుంగకుండు నే.

సీ. వెలకాంత మొలపొంత। వలపెంత నెలకొన్నఁ
గులకాంత యనుచింత। కొంతలేదె?
ధనకాంతయనిసంతఁ। దనకెంత నెనరున్నఁ
దనకాంతవలవంతఁ। దలఁపవలదె?
వగలాడివగజాడ। లొగిఁజూడ, మగవాఁడ!
మగనాలి దిగనాడ। వగవఁదగదె!
పల్లవాధరబుల్ల। సిల్లు పల్లవుఁడైన
నిల్లాలనిననుల్ల। మొల్లకున్న?
గీ. మెచ్చి కుచకోకలకుఁ గోక। లిచ్చుగాక
గృహిణికి కోకరూక యొకపోక। యీయరాదె?
ఎందు కీపీఁక జోకగ। నేలలేక;
యేటికీధాక సానింటి। కెలమిఁబోక.

వ. వెండియు నాధూర్తుం డుగ్రుండై, విలపించిన వధించెదం
జూడు మావలికేగు మను డమ్మానినీమణి చేలచెఱంగునఁ
గన్నీరొత్తుకొనుచు లేచి, యుల్లముతల్లడిల్లఁ గాళ్ళతడం
బడఁ బల్లటిల్లక యించుక యోర్చి, భర్తం జూచి,

ఉ. "పొడ్చినమాడ్చినన్ బొరలి। పొంగినదుఃఖము రాక యున్నన
న్నిడ్చినఁబూన్చినన్ మఱియు। నేపఱగొట్టిన నేడ్చుదాన, నే

నేడ్చునఁ బాలుగారునె? యొ।కించుకకించపహించికన్నులన్
దుడ్చెడు వారలుంగలరె? ।దోసము నాయది ప్రాణనాయకా!

ఉ. కొట్టిననేమి నామనము।కుందునె? నన్విడనాడి యాపెఁ జే
పట్టుటఁగాదె యింతవల।వంతకుఁ జిక్కితి; త్రాడు నా మెడన్
గట్టినదాది మిమ్ము నఱ।కంటనుజూచి యెఱుంగనట్టి నా
కిట్టియవస్థ రాఁదగునె? । యింతకు నోర్చితి నెంతజంతనో.

కం. ఏగోడు లేక హాయిగ
భోగించి సుఖింపకుండ । భూతమువలె నా
కీగోపి దాపరించెను;
బాగోగులఁ జూడ రీరు । బ్రదుకంగలనే.

ం. నిందించిన దాసిగనభి
నందించిన భార్యఁగఁ జర।ణంబులఁ గొలుతున్
నందింబందినిఁ, బాదిన్
నందినిఁ గావింపఁజాలి।న ఘనులుగారో ?

కం. అనరాదు గాక యాడుది;
తనవలె ధర్మంబుఁదప్పి । తప్పులగనియై
తనభార్య సంచరించిన
మనసొప్పునె చెప్పు డెట్టి । మగవానికి నేన్.

ఆ. వె. తగనిపనులు సేయు।మగవాఁడు సరసుండు
యువతిసేయు నేని । యుసుఱువోవు

నత్తకొట్టైనేని । యడుగోటికుం డండు
కోడలైనఁగొత్త । కుండయుండు.

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లి। యాడినయట్టి కాం
తారత్న మనిదైనఁ । దలఁపవలదె?
కాసులో వీసంబుఁ । గానరాక గృహంబు
గుల్లయ్యెననిదైనఁ । గుందవలదె?
పలువురరోషించి । భాషించి దూషింతు
రనిదైన నించుక । యరయవలదె?
సానితో బేరంబు । సంసారమున కెంబుఁ
గడుదూర మనిదైన । నడలవలదె?

గీ. కాము మనునంధకారంబు । కనులఁగప్పఁ
గడకుఁ గడతేఱఁ గంపంత। కాపురంబు
పాడిఁ జెప్పిన మీకుఁగో।పంబువచ్చు
దప్పు దీయుప్పు మీకు లే । దొప్పుఁదప్పు.

గీ. జలధి మీకు తియ్యని తెల్ల। చెఱకుపండు
గంటు లేని యిల్లాలు మీ। కంటిపుండు
విడువుఁ డీచెయ్వులనిన మీ । యొడలుమండు
నెడరుగన రొండు మీయింట । నెవతెయుండు.

గీ. కడకుసతియని యైన నా । కడకురండు
కాఁగిలిదెగొండు వేగ మీ। కాఁగిలిండు

ఉన్నమాటన్నఁ జాలు మీ । యొడలుమందుఁ
గింక; వేలెందు సానింటి । కింకఁ బొందు.

మ. అని యీరీతిఁదెగింపులాడుతతిఁగా । నల్లాడఁగా శ్యామిక
గనులన్ బాష్పములూరవర్షమువలెన్ । జన్గొండలంజాఱహా
యనుచుం దైవము దూఱుచున్నగనిసౌ । ఖ్యంబున్నదిన్ గోరుచు
న్వనితారత్నము బోవుచున్విడిచెని । శ్వాసంబువిశ్వాసముల్.

వ. అనంతర మాహేమసుందరుండు.

గీ. "కాంతయేగేఁగదా" యని । సంతసించి
పానుపుం జేరి మెల్లగఁ । బవ్వళించి
రాత్రిఁ బాటించె బ్రహ్మచ । ర్యవ్రతంబు
జన్మమున కొక్క శివరాత్రి । సామ్యమునను.

వ. అట్లుతంపు పవ్వళించియు, నించుకంతయు నిద్దుర లేమింబొరలాడుచు, లేచుచు, వెండియుం బండుకొనుచు, నేఁటిరాత్రి కంతంబు లేదో కోయని నలుగడలఁ దిలకించుచు, నేఁ డెట్టియవస్థఘటిల్లునే యని చింతిల్లుచు, గోపీఁదలంచి సంతాపించుచుఁ గన్నులఱచేతఁ బెట్టుకొని యుండునంత.

మ. సిరులాసింపకుఁడింటికేగుఁడనుచున్ । శీఘ్రంబుగామీపుర
స్సరతాసక్తికిస్వస్తిఁ జెప్పఁదగునం । చుంజోరులన్ జారులన్
గరుణందోలియినుండువచ్చెననుచున్ । గాఢాంధకారంబుసుం
దరునజ్ఞానములోనదుర్యశములో । నన్ దాఁగెఁ బెంపొందగన్.

క. గులగుల మేల్కొనుపక్షుల
కలకలనాదంబు లెసఁగెఁ । గాకులు కూసెన్
వెలవెలఁబాఱెను దివ్వెలు
తెలతెలవాఱెను, కడలను । దెమ్మెరలు దోఁచెన్.

మ. సరసుండౌనె కులాంగనన్విడచి వే । శ్యాలోలుఁడౌ దుర్జనుం?
డరయన్ నాయకులందు వాతఁడు శఠుం । డౌ; దక్షిణుండౌనె నా
వరుసన్? ఛాయనుబద్మినీసమముగాఁ । బాలించెదన్ జూడుడం
చరుణార్కుండుదయించెగా ముకులుచిం । తాక్రాంతులై భీతిలన్.

వ. అనంతరము శీఘ్రముగఁ గాలకృత్యంబుల నిర్వర్తించి,

గీ. చిన్నవోయిననెమ్మోము । చెన్నుదొఱఁగఁ
గనుల కెంజాయదిక్కులఁ । గడలుకొనఁగ
బలిమిఁ యుడివోవ జీవచ్ఛ । వంబుఁబోలి
హేమసుందరుఁ డారెడ్డి । యింటి కేఁగె.

ఉ. వచ్చినవానిఁజూచి విట । వర్యుఁడు రెడ్డికులావతంసుఁ డిం
పచ్చుపడంగ నిట్లనియె; నా । దట నాచపలాక్షి గోపి రా
నిచ్చెనె నిన్ను? నన్ను గన । నిచ్చెనె? సుద్దులమెచ్చుముద్దులన్
ముచ్చటలందు నిర్వురము । పొచ్చెము నొచ్చెము లేక యుందురే.

ఉ. కోపము వచ్చెనో? యకట । కూరిమి దప్పెనొ? యేవపుట్టెనో
నాపయి? మూఁడునాలుగుది । నంబులనుండి యుమిస్త్రుఁడైన యీ
పాపినిఁజూడరావు; నిడు । వాలికచూపుల నేపుఁజూపు నా
గోపి లభించె నీకిపుడు; । క్రోఁతికిఁ గొబ్బరకాయ రీతిగన్.

ఆ. పిచ్చుగుంటుమీఁద । వచ్చె భాగీరథి
యనినయట్లు నేఁటి । కైన నన్ను
నాగృహంబుఁ బావ।నం బొనరింపఁగఁ
జూడవచ్చి తదియ । చోద్యమయ్యె.

ఆ. నిన్న రేయి నేను । నిన్నుఁ జూడఁదలంచి
యెలమి గోపియింటి । కేగియుంటి
నామె నన్నుఁజూచి । యరిగెఁబోనికి నిన్ను
జూడనైతి నీకు । జాడలాఁతి.

చ. అనవుడు సుందరుండు హృద।యంబుననించుక సంశయించి
యావనితకు వీనికిం జెలిమి । వాటిలెనో యనియెంచి, వెండియు
న్ననువిడవాఁడియింకొకని । నాతి కనుంగొన దాచునెంచి యి
ట్లనియెను కూర్మి పేర్మియుఁబ। యల్పడఁబల్కులఁ దేనెలూరఁగన్.

చ. ఎఱుఁగవె గోపికాం దగుల । మేర్పడి నేఁటికి వత్సరత్రయం
బరిగెఁగదా నిజంబుగ ల।తాంగిననువ్వలపించి మెచ్చె; మా
యిరువుర దైవమిట్టు సృజి।యించి ఘటించెను గాక యీ
సరిపడునే పరస్పరము? । జారలుజారులు లేరె భూస్థలి

గీ. ఈ వెఱుంగవె? యీయంశ । మిట్టులుండఁ
జెప్పగారాని యప్పులు । కుప్పలయ్యె
ముప్పుఘటిలై నీతోడఁ । జెప్పకేమి?
చల్లకైవచ్చి ముంత దాఁచంగ నేల?

గీ. ఈరహస్యంబు లెవరితో । నే వచింతు
నే వచించెద వినువార । లెవరు గలరు?
ప్రాణసఖుఁడవు నినుమించు । వారు గలరె?
ఎఱుక పిడికెడుధనమందు । రెఱుఁగ వాక్కొ?

సీ. అహహా! వెచ్చింపఁ జేతఁ గా । సైన లేదు
ప్రొయ్యిలోఁ జూడఁ బిల్లి ప । రుండెఁ జూవె
గ్రిచ్చపాదఁ గడలించిన । కరణిఁ గాదె
యనుచు నీప్రాపుఁ గోరితిఁ । బ్రాణసఖుఁడ.

ఉ. జేనెడుపొట్టనింపుటకు । సీగిఘటిల్లిన, దైవ మీయఁడే?
హానితొలంగకున్నె? యని । యాత్మఁ దలంచితిఁ గాని రాజుపెం
డ్లానికి ముష్టివ్రాతయను । లాగున నీవు సఖుండవయ్యుఁ గా
సైనను లేకయుంటి నహా । హా విధి నేమనవచ్చు మిత్రమా.

చం. అరయస్వయంమహేశుఁడుధ । నాధిపుఁడాత్మసఖుండుమా
మయు, న్గిరులకుఁ జక్రవర్తి, పరి । కింపసుతుండుగణేశుఁడైననీ
శ్వరునకుఁ దప్పెనే యొరుల । పంచకుఁ బోవునవస్థ? యిందిరా
వరునకుఁ దప్పెనో పరుల । ప్రాపక మేనన నెంతవాఁడనో.

క. అని వెక్కి యేడ్చి పలికిన
విని యెంతయు జాలిఁ దూలి । ప్రియమిత్రునితో
ధనవంతుఁ డైన యతఁ డి
ట్లనియెఁ బీయూషవర్ష । మఁతటఁ గురియన్.

చం. అలరుల నమ్మి కట్టెపుల నమ్మినవారలు లేరొ? నేఁడు నీ
తలఁ జనించెనే? వినమె ధర్మజుఁ డెంతయు వంతఁ గుందె, వా
నలుని యవస్థయున్ వినవె? వానికి నీకును భేదమున్నదే?
యలజడిఁ జెంద నేటికి గృహంబునఁ గాపురముండ వాపదల్

ఉ. ఏమపువచ్చెఁ గాక సహియింపరె ధీరులు? కల్మిలేములం
దోఁడినవారు లేరొ? గెలుపొందినవారలు లేరొ? యెంతమా
టాడితి వేను నీకొసఁగవా? విను మోడలు బండ్లవచ్చు బం
డ్లోడలవచ్చు; నేనెఱుఁగనో? గ్రహియించితి నీదు భావమున్

చ. ఎఱుఁగవు గా? కృపామయుఁడు హీనగుణాఢ్యుఁడు వారకామినీ
సరసుఁడు, వెంకునాయుఁడను సజ్జనుఁ డిచ్చటి రాజుగారికిం
బరమహితుండు, నాకుఁ బ్రియబాంధవుఁ డాప్తుఁడు వానితోఁడ నీ
చరితముఁ జెప్పినాఁడను నిజంబుగ నీకు లభించు వృత్తియున్.

ఉ. "నీతిఁ గలట్టి శూరుఁడవు నీ" వనినన్ దన పాణి మిచ్చు, మా
జాతికిఁ బెద్దవాఁడు, గుణసంపదలం గలవాఁడు లోకవి
ఖ్యాతిఁ గలట్టివాఁడు, చెలికాండ్రకుఁ గొంగుపసిండి యెల్లవా
రాతని మెచ్చువారలవు రాయనిరాయని వెంకునాయనిన్.

చం. వెరవున నేర్పునం దగినఁ బేరుఁ బ్రతిష్ఠయు సంగ్రహించి సుం
దరుఁడు ఘనుండు ధీవరుఁ డనంగ నటింపుము నేఁటితోన నీ
కఱవు నశించెఁ జూవె యధికారము చేకురెఁ జూవె యెట్టులే
నిరువదిరూకలైన లభియించినఁ జాలదె నీదు వృత్తికిన్.

చ. సరసుఁడు వెంకువాయుఁడ నజాణఁడు సానుల మేలువాఁడు నీ
వరమర లేనిభావమున వాతనిఁ గొల్చెదవేని గోపికోఁ
బరిచయ మించుకంత గలుపం గలవాఁడవ యేని మిత్రమా
సిరులకు లోపముండునె? వచించితి నీకు రహస్యమార్గమున్

గీ. గోపి తనవాలుఁజూపులఁ దూపుగముల
నేపుఁజూపిన నానాఁటు డోపఁగలఁడె?
పాదదాసుఁ డౌఁగాక; పోవలయుఁ జూవె
భానుఁ డస్తమించినయంత వానికడకు.

చం. కలనయినన్మొఱాక్కఱుసిఁ గన్నులఁ జూడదు నిశ్చయంబ ని
న్నలచిన జాణగోపి యొకపట్టున నూఁకొన దెట్టులైన నీ
పలుకుల నేర్పుఁజూపి ధనవంతుని బ్రాపని నచ్చఁజెప్పు మీ
వలనుల నీకుఁ జెప్పఁగలవాఁడనె నేర్పరి వీ నెఱుంగవే?

చం. అనివచియించి రెడ్డిసఖుఁ డాయని యాతనిఁ గౌఁగిలించి నా
యనిఁ గనివృత్తియున్ బడయు నాయని నాయని కూర్మి వర్థము
న్గానుమనియిచ్చి, వానిమదిఁ గోరికలీరికలెత్తఁ బొమ్మనెన్;
మును వినమో శ్రితావన సమానహిరణ్యధర్మ్య యనంగఁ బండితుల్

ఉ. ఆతఁ డొసంగినట్టిధనమంతయుఁ గైకొని సంతసించి, నీ
చేతనగాదె నేఁటికి నశించె పేదఱికంబు, నాదు వా
క్చాతురిఁ జూపి యెట్లయినఁ గార్యమొనర్చెదఁ జూడుమంచుల
జ్జైరచిత్తవృత్తిఁ జనియెన్ మదిఁ బెక్కుతలంపులూరఁగన్.

ఉ. జాత్యభిమానముఁ విడువ । సత్పథవృత్తిదొలంగలేమి దు
ష్కృత్యములాచరింపఁ బెర । రే చుఁగదా? యపకీర్తిమూల వీా
దాత్య మొనర్చియాతరుణి । దార్చవలెంగద; యింతకుం ధనం
బత్యధికంబు చేకుఱుఁగ । దా? మతికన్యవిచార మేటికిన్.

గీ. తార్చుటయు దాత్యకృత్యం బొ । నర్చుటయును
తప్పుగాఁదోచ దదియు నా । తలన లేదు;
తరుణివమయంతిఁ దార్చ దా । త్యం బొనర్చ
సద్యశఃస్ఫూర్తి (శ్రీ)నల । చక్రవర్తి.

గీ. కలిమి బలిమిని చెలిమిని । గలుగవలయు
సకలకార్యంబుల కివియ । సాధనములు
విత్తము ప్రధానమనియుండు । విత్తమున్న
దీని తలఁదన్ను లంజలు । వేనవేలు.

వ. అని యిట్లు హేమసుందరుండు నిశ్చయించి, చని చని, వే
శ్యవాటికంబ్రవేశించి, గోపినసించుగృహసమీాపమున
కేగినంత,

సీ. సంగీతనామక । స్తనముఁ దుర్రించినయంత
విలపించుపలుకుల । వెలఁదిఁ దలఁచి
చాకిదెబ్బల కోర్వ । జాలక యోండిర్రించు
గార్దభకంఠ స । ఖ్యంబుఁబడపి
దుర్గంధభూయిష్ఠ । మార్గంబులను రేఁగు
మశ్కికామశక స । మ్మతినిబొంది

జనుబు రాలనఁ బువ్వ । సాధ్వసంబునఁ బాఱు
వానరంబులతోడఁ । బ్రీతిఁ ఘటించి

సీ. కాక ఘూక భేకంబులఁ । గాఁపుసేసి
కాసరీకా సరంబుల । నీసడించి
శాకినీఢాకినులఁ దోలఁ । జాలినట్లు
పాటలాధరి యొకపాట । పాడుచుండె.

గీ. అట్టులాలపించినపాట । నాలకించి
పాటిలేనట్టి యాంబోఁటి । కోటిసేయు
కూటమికిఁ గాక పాటకు । సూటిపడునె?
యనుచు మదినెంచి లోనికి । నరిగెనతఁడు.

వ. అనంతర మాగోపి, తన గానకళానైపుణ్యా మట్లుండనిచ్చి.

చ. తనసరసుండు వచ్చెనని । దబ్బున లేచి, వియోగబాధకున్
గినిసినయట్లు వానిఁ బరి । కించి, కులాంగన కుందుఁ దీర్పగా
ననువిడనాడిరో? యకట । నాతలఁ దన్ను మఱొక్క సుందరి
న్గనుఁగొనిరో? వచింపుఁడని । నన్ విపసుందరుఁ డామెకిట్లనున్.

చ మగువ! యెఱుంగవేమొ? యను । మానవశంబున రాకయుం
డు నా?
తెగువకు హేతువాత్మసతి । దేర్పఁగఁ గాదు మఱొక్క సుందరి
న్దగిలియుఁ గాదు చెప్పెదయ । థాస్థితి నిన్నటి రేయి యింటనే
మిగిలితిఁ జూవె విత్తము ని । మిత్తము చిత్తము తత్తఱిల్లుటన్.

చం. నలినదళాక్షి నిన్నెఱుఁగ । నా? చిరకాలసఖుండ, రూకలన్
జలజలరాల్చి, ముద్దుల నొ । సంగిన పైమొగమెత్తి సుద్దులన్

బలికెదవానె జాణయని పైఁబడి కౌఁగిటఁ జేర్చి "గోపికిన్
వెలగలఁజేయుసంగఁగలనే" యనియిచ్చెఁబదాఱురూకలన్

వ. ఇట్లు,

గీ. రాకరాకవచ్చిన యట్లు రూక లొసఁగి
అఖిలసంపద లిచ్చినట్లలరి యతఁడు
మత్తుగొని తత్తరిల్లన మ్మగువఁజూచి
"చాలు సరసుండ విప్పుడు సమయమగునె."

చ. అనితొలఁగించి యిట్టనియె హారసికుండవు నీవెఱుంగవే?
దినరతికిందడంబడుదె తేఁకువఁదప్పి యినుండు గ్రుంకకుం
డునె? శశిరాకయుండునె? కడుంగడునుల్లసుపల్లవింప ని
న్నెనయకయుందునేయకట యెందుకుతొందర హేమసుందరా

ఉ. చౌకఁగఁజిక్కిపట్టినెర జాణఁగదాయని యాత్మనెంచినన్
జోకఁగనేలుచుక్కరతుల సొక్కుచు సోలుచు నిన్నినాళ్లకీ
రూకలొసంగివాడ వపురూపముగా విధినేమనందు; నీ
రాకడలేడనేర్చితవు రావిటరాయఁడ సంతసించితిన్.

ఉ. ఈపదునాఱురూకలకు నింతయవస్థ తటస్థమయ్యె న
న్నీపయినెట్లు లేలెదవొ? యెట్లుసుఖించెదనో? యెఱుంగ; నీ
కాపున నిన్నినాళ్ళుఁ గసుగందక కుందకయుంటి నింక నా
కాపురమంతరించెఁ; గడగండ్లకుఁజిక్కితిసొంపుఁదక్కితిన్.

చ. అనవుడుసుందరుండు ధవళాంబుజపత్రవిశాలనేత్రి వే
ధనికుఁడు నీదుకంటఁబడి తాళఁగలండు? జగాన నేనొకం

డనెమగవాఁడనే? తగిన। నాథులు నిన్ను భరింపలేరె? మే
లొనరకయున్నె? పూనుమిఁక। యోపికనోపికవాణి గోపికా.

ఉ. చెప్పెదనొక్కమాటవిను । శీతకరానన! ముప్పదప్పి నా
యప్పులుతీరుఁదాక ధన। మంతయుఁ జేకురుదాక సౌఖ్యముల్
తప్పినఁదప్పుఁగాక, నినుఁ। దప్పిచరింతునె? యాకు వేరునిన్
దప్పక తెచ్చినీకొసఁగి। దక్ మనకే మిటలోపముండునే!

క. ఈయూర వెంకునాయఁడు
వాయుపువలెఁ బాయకుండు । వైభవజితగో
నాయకుఁ డనుసేవిత భూ
నాయకుఁడు ధనవిజితధన। నాయకుఁ డనగన్.

క. వనితలతలమానిక మని
జనులెల్లఋఁగూడి నీకు । చక్కదనంబున్
గొనియాడఁగఁ జెవులారఁగ
విని యాతఁడు నిన్నుఁ గూడ। వేఁడురుగొనియెన్.

కం. ఈనాఁడు నిన్నుఁ జూడఁగ
నా నాయఁడు వచ్చు మెచ్చు। నర్థము నిచ్చున్
లోనాడక లోఁగొనుమా
నీ నేరుపుఁజూపి వాని। నెయ్యముఁగనుమా.

కం. మనరాజగారిమిత్రుఁడు
ధనవంతుఁడు నీదు పాద। దాసుం డయ్యెన్.

మన కెందులోప ముండునె?
వనజాయతపత్రినేత్రి । బాగుగవినుమా.

గీ. అని యతండు వచించిన । న వ్వెలంది
రెడ్డి తాను గతించిన । రేయిఁ గూడి
యనుకొనిన యట్లులాయెఁ బో । యనితలంచి
యిట్టు లనియెను తనగుట్టు । మట్టుమీఱ.

శా. చాలుం జాలుమనోహరా యెఱుగుదున్జాలింపుడీమాటలిం
కేలా? నాహృదయంబెఱుంగుటకుఁ గా । దే మీరలూహించిరీ
లీలల్ క్రొత్తగ నేర్చినారొ? హృదయ । క్లేశంబుఁ బొందింపఁగా?
మేలో హో! యతఁడా మహేంద్రుఁడు యనన్ । మిమ్ము న్విసర్జింతు నే

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లి । యాడి ప్రేమించిన
భర్తకుఁ దొలఁదొల్త । స్వస్తిఁ జెప్పి
కడుపార ననుఁగాంచి । కడుఁ బ్రేమఁ బెంచిన
తల్లిదండ్రుల యుప్పు । చెల్లుఁ జేసి
రాకపోకలలోటు । లేకుండఁ గొసయాడఁ
గల బంధువులకు మం । గళముఁ బాడి
ననుఁ గన్నులను గప్పు । కొని యేలుకొను విట
కాండ్రకు భరతవా । క్యంబుఁ బలికి

గీ. తప్పిదం బయ్యె నాముప్పు । తప్పె ననుచు
నిన్ను బిగికౌఁగిటం జేర్చు । కొన్న నన్ను

వెంకునాయునికిం జేర్చి । విడువఁదగునె?
యీనఁగాచి నక్కల కిచ్చు । వానిపోల్కి.

మ. చనవుంగైకొని తన్నినన్ గఱచినన్ । జంకించినన్ వద్దువ
ద్దనినన్ బొమ్మవియేడ్చినన్ వడివడిన్ । హస్తంబులన్ బట్టినేఁ
గినుకంజూచిన జాణవేయుచుచుఁ జ । క్రీవద్రితప్రక్రియన్
నను మెప్పించిననిన్నుఁ బాయఁగలనే । నాయందు నా కేటికిన్.

ఉ. ఏమనుదాన నేమనిన । నేమగునో గద నిన్నుఁ బాసి యె
ల్లేమనుదాన, నీవు వచి । యించినచొప్పునఁ జేయకున్న లో
నేమనినన్ను దూఱెదవొ? । యింతకుఁ జెప్పెదనొక్కమాట నీ
మోమును జూచి; నీరసమున । ముంచెదవొ క్షీరమునందుముంచెదో.

గీ. వలచివచ్చిననాయఁడు । బావగారి
నలరఁ జేసెద నీ వని । నట్లు నేఁడు;
"ఏను నిన్ బాయ" నని బాస । యిచ్చెదేని?
మాటపట్టిన మనకు మో । మోటమేల?

చం. అనిన నతండు గోపిబిగి । యారఁగ వుంగిటఁ జేర్చి ముద్దులన్
గొనుమనియిచ్చి, మెచ్చికొన । గోళ్లనుముంగురులన్ నిమిర్చియా
వనజనితాంధుఁడై పలికె । "బంగరుబొమ్మవు నిన్నుఁ బాసి నే
మనఁగలనే? లతాంగి విను । మాయనుమానము మాని మానినీ"

గీ. వానిధన మెల్లఁ గొల్లాడ । వలయు ననుచుఁ
బొలఁతి యీరీతిఁ గావింప । వలసె మనకు

నిన్నుఁ బాసి చరింప నా । కన్నులాన
యనుచు వచియించి వలపుల । నలరఁ జేసె.

వ. అనంతరమున,

ఉ. అక్క ఆతీతెఁజాలునని । యాత్మఁ గడుంగడు నుల్లసిల్లి, "నీ
చక్కచెమర్పకుండఁ గను । (శ్రీ)సతిఁ జేసెద, వెంకునాయనిన్
డక్కఁ గొనంగ నోపుదునొ । టక్కులెఱింగిన టెక్కులాడి వం"
చక్కడనుండి నెవ్వఁడి గృ । హంబున కేగి భుజించి తృప్తిగన్.

ఉ. "ఎక్కడఁ దెచ్చెనో యెఱుఁగ । మింత ధనం"బని యింటనుండు వా
రక్కజమంది లోనలరు । నట్టుల బియ్యముఁ బప్పుకూరలన్
జక్కని బట్టలన్ గొనియె । సంగి యతండు పరుండె; నంతలో
జక్కవ జేఁడు గ్రుంకె నెఱ । సంజను పక్షులుఁ బాఱె గూండ్లకున్

వ. తత్సమయంబున హేమసుందరుండు మేలుకొని,

గీ. కన్నులను విప్పి దిక్కులఁ । గలయఁ జూచి
పొద్దుగ్రుంకెనో యని లేచి । ముకురమునను
ముఖముఁ దిలకించి తిలకంబుఁ । బొందుపఱచి
వెంకునాయని వీక్షింప । వేగఁ జనియె.

చం. చనిచని వెంకునాయని ని । శాంతము మెల్లగఁ జేరి లోనికిం
జని తన రాకఁ దెల్పిన వె । సం జనుదెంచి హసించి నాయఁడే
ట్లని యెను రెడ్డిఁ జూచితి వె । యాగని పంపున వచ్చియుందు వో
ననితలయూచి, భూవరున । కంతయుఁ జెప్పితి హేమసుందరా.

ఉ. వైద్యుఁడునందు మేటివని । పల్వురుఁ జెప్పఁగ నంగవింటి; నా
విద్యరహించుగాదె వన । వీథులపై నధికారమున్న; దు
ర్భేద్యవనాంత్రు తేలుటకుఁ । బెద్దతనంబు నృపుండొసంగెఁగా
రోద్యమభారమూని నర । పోత్తము చిత్తముఁ గొమ్ము మేలగున్

సీ. ఘోరకాంతారసీమాధి । కార మొందు
చేకురెంగద యనిసంత । సింపవలయుఁ
బను లొనర్చినఁ గొలఁది రా । బడియుఁ గలదు
వేతనము స్వల్పమని యెంచి । విడువరాదు.

గీ. వనములన్ బర్వతముల సే । వకులఁ బెట్టి
సొంపు దైవాజ్ఞ నీవు పా । లింపవలయు
భళిర రసికుండ విప్రుఁడు । పాలకుండ
వైతివి ఫలించె నేఁడు నీ । జాతకంబు.

చం. పతి నిను మెచ్చునట్లు పని । పాటుల కెంతయు సాతసించు న
ట్లితరు లొనర్చు తప్పుల గ్ర । హించి యెఱుంగని యట్లులుండుమా
యతివినయంబుతో ననిన । నాఖలుఁ డొదలయూఁచెఁ జిత్తమం
చతివినయంబు ధౌర్త్య మను । నార్యుల వాక్యమెఱుఁగకుండు నే

ఉ. వెండియు నాయఁడిట్లను వి । వేకముఁ గల్గి మెలంగు మింగిత
జ్ఞుండవి భూమిపాలుఁడు సి । నుంగొని యాడినఁ జాలు వాడు రా
కుండ నొనర్చి కష్టముల । కోర్చిన మేలగుఁ గాదె? యద్దియ
ట్లుండెఁ; మఱొక్క మాటకు స । దుత్తర మీఁగలవంచు నెంచెదన్.

ఉ. పాటలగంధిగోపికళ పాటవమొప్పఁగఁ దేన లూరఁగన్
బాటలఁ బాడుజాణయని పల్వురు గొప్పఁ జెప్పుచుందు రా
మాటనిజంబె? పామరుల మాటలలో నిజముండదైన మో
మోటముదక్కఁ జెప్పనిజమో యనృతంబో యెఱుంగఁగోరెదన్
ఉ. గానకళారసగ్రహణ కాంతుకఁడుంగడు హెచ్చె; గాయకుల్
వీనుల కింపునింపరు చలింపక పాడిననేమి? స్త్రీకళా
నూనవికస్వరస్వర సోల్బణముండదు, నిశ్చయంబుగా
సానులఁ జెప్పిచెప్పవలెఁ జానలనెల్లఱఁ బాడనేర్చినన్.
వ. అనిన విని చిక్కఁగదాయని సంతసించి,
చం. సరసులు గోపిపాటవిని సన్నుతులీయఁగ నేనువింటి రాల్
గరఁగిస్రవింప, శుష్కతరు కాండము వెండియుఁబల్లవింపసు
స్వరమునఁగంచుగంటవలెఁ బాడఁగ నేర్చినకంబుకంఠి, యా
తరుణినిఁ జెప్పిచెప్పవలెఁ దక్కినసానులగానమాధురిన్.
ఉ. స్వైరవిహారధీర రతిసంగతుల న్నతిఁగొన్న ప్రౌఢసం
సారిణిఁ బోలియుండు నెఱజాణ నిజంబుగ దానిబోలు శృం
గారవతిన్మఱొక్కరితఁ గానము గానమటుండనిందు; మీ
కోరికఁదీర్చు నామెయనుకూలగతిన్ బహుభాషలేటికిన్,
ఉ. అక్కట వెంకునాయఁడని నంతనయా మెఱుఁ జెప్ప కేమి?ను
జెక్కులు చెమ్మగిల్లుఁదను సీమగఁగుర్పునఁ దల్లడిల్లు; జన్
ముక్కులు కంచుకత్రుటనముల్ బొనరింపఁగ నుల్లసిల్లు మ
క్కువమెట్టిదో యెఱుఁగు మన్మథుఁడొక్కఁడు నిక్కువంబుగన్

గీ. భోజనముఁ జేసి మీర ల౯ । భోజనదనఁ
జూడఁదగియుండు రండని । సుందరుండు
వెడలె; వేశ్యయు వేశ ప్ర । వేశమునకు
గాన మనునట ప్రథమసో । పాన మార.

గీ. హేమసుందరుఁ డాగోపి । యింటి కేగి
రొట్టెవిఱిగి నేతంబడ్డ । యట్టు లయ్యె
నాతి యని పూసగుచ్చిన । రీతిదెలిపె
జరిగినయుదంతమంతయు । సంతసమున.

వ. గోపికయుం బరమాహ్లాదంబుఁ బొంది మీ కశక్యమగు కార్యముండునే యని యనేకవిధంబులం గొనియాడుచుఁ గౌఁగిటం జేర్చి, సరససల్లాపంబుల నాపల్లవుని యుల్లం బుల్లసిల్లం జేయుచు మెల్లగ లోఁ గొనియె. వెండియు,

గీ. ముద్దుగుమ్మ తేనియలూరు । సుద్దులాడి
ముద్దులనొసంగెఁ గడగొట్టు । ముద్దు లేమొ?
పోకలనొసంగి పైఁదెల । నాకు లిచ్చె
నిపుడు విడుగగ యుల్లాకు । లిచ్చెనేమొ ?

వ. తత్సమయమున,

సీ. తైలసంస్కృతకేశ । జాలంబు వ్యామోహ
పాశజాలనిబద్ధ । పక్షిఁ దెలుపఁ
దిలకచిత్రితఫాల । ఫలకంబు నిజగూఢ
గాఢానురాగ ని । రూఢిఁ దెలుప

వక్షోవలంబిత । పద్మసవమాలికనిర్ణి
రోధరతీనాథ । బాధఁదెలుపఁ
దనులిప్తచందన । ఘనసార వాసనల్
తనమనోమలినవా । సనలఁదెలుపఁ

గీ. గాలమేఘోపమితదేహ । నీలకాంతి
యతులకామాంధకార మా । హాత్మ్యంబుఁదెలుపఁ
జెంద మానందముం బొంద । మందగతుల
నోడ కేతెంచె నాయఁడ । ప్రోడజాడ.

మ. అహహా! యాత్మసతీపవిత్రముఖచం । ద్రాలోకజాత్యంధులై
కుహనారాగధనాంగనాముఖకుహ । ఘూకంబులై మోహా
వి,గ్రహులైదుర్విటభోగజాతసుఖరో । గగ్రస్త వారాంగనా
గృహముంజేరుదు రిట్టికాముకులు సం । గీతావదేశంబునన్ -

వ. నడిఁబట్టి నాయండే తెంచెనని గ్రహించి హేమసుందరుం డెదురేగి,

గీ. అతని వీక్షించి, రండని । యాదరించి
యాసనముఁజూపి యిదిమాగృ । హంబయనుచు
నిచ్చకము లాడి యాతిథ్య । మిచ్చి వెడలె ?
వినమె "అభ్యాగతః స్వయం । విష్ణు" వనఁగ.

గీ. హేమసుందరుఁ డారీతి । లేమివలన
దానువలచినపొలఁతుకఁ । దార్చెఁగాని
యాత్మలోఁ బరితాప మ । త్యధికమయ్యె
నింటి కేరీతి వచ్చెనో । యెఱుఁగఁ డతఁడు.

సీ. ఉల్లంబు రంజిల్ల । మల్లెపూవులఁ బోలు
నన్న మంతయుఁ గ్రొత్త । సున్నమయ్యె
దాలిమిం గానఁదగు । మేలిమితాలింపుఁ
గూరలన్నియు మిత్తి । కోలలయ్యెఁ
బరిపక్వవిధులను । సరిలేక యొప్పారు
పప్పు లన్నియుఁ బాత । చెప్పులయ్యె
నల్లారు ముద్దుగ । నిల్లాలు పలికెడు
పలుకు లన్నియు వాడి । ములుకులయ్యె

గీ. నాలు తేలయ్యె, నిల్లు ము । ల్లయ్యె నకట
యాలినొల్లనివానికి । నీలకూర
చప్పగా నుండు నంచు రా । సరసుఁ డింట
నెట్లు భుజియించి బ్రదుకునో । యెవ్వఁ డెఱుఁగు.

గీ. మనము గోపి కొసంగి మై । మఱచి యాతఁ
డేమిభుజించెనో మది । నెఱుఁగకుండెఁ
బండుకొన నెంచి మెల్లగఁ । బఱుపుఁ జేరెఁ
బఱుపుగా దది తనమేని । కుఱుపుగాని.

శా. ఔరా! చక్కనిచుక్క డక్కనని నే । నాశించితింగాని, నా
దారిద్ర్యంబొకభూతమై పరునకుం । దార్పించె, నిర్భాగ్యుఁ డా
సారంగాక్షి రమింపఁగాగలఁడె? యా । చక్కందనం బాహహా రం
గా రామామణి కేతగున్ బలుకు లే । లా? యేలతేకుంటిఁగా!

శా. ఆమోవింగల కెంపు నానగు మొగం। బాకన్నులాచన్న
హామేత్నీలని మెచ్చవచ్చుఁగదరా। యాచెక్కులార్థక్కులె
రా! మైఱీవి, బలారె, మెచ్చఁదగురా। యాటక్కులాఁ బెక్కు
రామారత్నముఁబోలు రామగలదా। రామాజగన్మండలి

సీ. మతిమాలి గతిఁదూలి। రతికేళిఁ బాసితి
గోపికా దధిసుధా। వాపిగాని
సిరిలేక సరిలేని। గరితసర్పించితి
నాతిగా దది మారు। హేతిగాని
బ్రతిమాలు సతినేలు। ధృతిగోలుపోయితి
భామగా దది రతి। సీమగాని
వగలాడి దిగనాడి। జగమోడినట్లైతిఁ
గాంతగా దది జగ। జంతగాని

గీ. తలఁపు తులకింప, వలపులు। తొలకరింప
వాలుఁగంటిని ముద్దార। నేలుకొంటి
మేలుకొంటి నిప్పుడు గోలు। గోలు మంటి
మాటికిని మింటికిని మాట। లంటె నంటి.

గీ. పోకలకు రూకలంగొను। పోకలాడి
యిచ్చకములాడి యేల్కొను। మెచ్చులాడి
దానిసరిమైనజాణ జ। గానఁ గానఁ
దలఁప నాలంజె తియ్యని। తాటిముంజె.

సీ. మరులుగొల్పెడుకల్కి । మరునియారవముల్కి
మురిపెంబులకునండ । విరులదండ
పూఁదేనియలచాలు । పొంకంబులకుఁ బోలు
అందంబులకు నిక్క । యతనుఁదక్క
రమణులపూసెజ్జ । రతులనేరుపుబొజ్జ
వెరవులపోఁదిన వా । వేల్పుటావు
మణిమంత్రతంతులలవిఁ । గణుతికెక్కినజాణ
మాపులదీవి పూ । బోణింతుకోవి

గీ. మంచియన్నులమిన్న తే । మావిగున్న
భళిర ! పూవిన్నరతిచేతి । పసిఁడిగిన్నె
ముచ్చటింపంగఁదగుకొమ్మ । ముద్దుగుమ్మ
దాని సరిసానిఁగాన నెం । దేని గాని.

సీ. జిగిమీఱి వగఁగూర్చి । జగడంబులనుగోరి
మురిపించుముద్దుల । మోవిదాని
అలజక్కవలపెక్కు । లణఁగఁదొక్కఁగనిక్కు
జక్కలించెడుగబ్బి । చనులదాని
ఘనమానులను దీను । లనుజేయు శృంగార
ఖనులఁబోలిన లేడి । కనులదాని
అలపద్మకుఁ గానద్మ । మగుపద్మమున మీఱు
గోముగల్గిన నిండు । మోముదాని

గీ. నీటుగలర భవిలువున । నీరుగాఁగ
నొడలుపులకింపఁ జేయు నన్ । దొడలదాని
నాయనికిఁదార్చి యతను సం । తాప మోర్చి
మరులుకొంటి;నిట్టొంటినైఁ । బొగులుచుంటి.

గీ. స్వార్థనాశంబు వైరాగ్య । మనగ నిట్టి
తనదు సౌఖ్యంబు పెరలకు । ధారవోసి
అతివ యగురాధయున్ నేను । నగ్గలముగ
నగ్గమైతిమి మరుబారి । కక్కటకట.

ఆ. విత్త మీయవచ్చు । విలువఁ జెప్పఁగరాని
ప్రాణ మీయవచ్చు । భయముదక్కి
తానువలచినట్టి । తరుణినొక్కని కిచ్చి
ఇట్లు విరహతాప । మెనయఁదగునె.

చ. నడుమసియాడనేత్రనలి । నంబులొకించుకమోడ్పుఁజెందవ
దుడుకునఁజన్నుఁదోయికదు । ద్రుళ్ళఁగమైఁబులకల్జనింపన
దొడలునటింప,నంగనక । నుంగొననంగజుసంగరంబునన్
గడపయివీటిసానిగతిఁ । గ్రాలుఁగదామదియుల్లసిల్లగన్.

గీ. చెఱకువిలుకాని గరువంబు । చెల్లనీక
అద్దిరాయని ముద్దుల । యుప్పుదీర్చి
వలచి వలపించి నన్నేలు । పొలఁతిఁబాసి
గాసిలితి జాలి గతిదూలి । బైసిమాలి.

శా. హేయంబో ఘనమోసుఖ·బావగతో । నిన్నాళ్ళున్నక్కామినీ
మాయావాగురఁ జిక్కియున్ మదనసా।మ్రాజ్యంబు పాలించితిన్
హాయిన్ జెందితిఁ గంటగించె విధియ।న్యాయ్యంబుగావించె నీ
నాయం డొక్కఁడు దాపరించె నకటా । నాజన్మ మింకేటికిన్.

గీ. జిలుఁగువలిపంబుతోఁ డఁదా । జలకమాడ
వెనుకపాటున నేఁబోయి । కనులు మూయఁ
జనుల నాచేతులన్ దార్చ్చ । సకియఁ బాసి
విరహబాధకు లోనైతి । వెడగుభాతి.

గీ. మురళిమురళించు కలకంఠి । మోహనాంగి
లలితరతిమహోద్యాన లీ।లాకురంగి
సరసులమనంబు భేదించు । స్మరుఫిరంగి
అలఁతియే యాపె నాహృద।యాబ్జభృంగి.

క. ఇంటంగల చక్కనివా
ల్గంటిన్ బొమ్మంటి మచ్చె।కంటీ! విను ని
వ్నంటుకొనె నొక్కఁ డక్కట
రెంటికిఁ జెడి కుందినట్టి । రేవడ నైతిన్

వ. ఇట్లపరిమితచింతాభరస్వాంతుండై యాహేమసుందరుండు-

మ. వలపించెన్ వలచెన్ వెలందియనుచున్ । భావించు భావించి క
న్నులమూయన్ గనులట్లమూసి సఖునిన్దూ।షించు దూషించి ది
క్కుల నొక్కుమ్మడిజూచు జూచుచుఁ గడున్గో।పించుఁ గోపించుచు
న్వలపించున్ బలవించు నించుమిలుకా।నింగాంచినట్లుంచుచున్.

మ. కులుకుం బ్రాయపువన్నెచిన్నెలను జెక్కుల్వ్రాచు వాల్గంటి
పూవిలుకాసిన్ వలపించుజాణ మెయిఁదీవి స్వల్పపుఁబోండ్లయా
దలఁదన్నం గలయందకత్తెయనుచు । న్దైవంబునో నాడుచున్
వలవంత న్దపియించుమన్మథునక । బ్రహ్మణ్యము న్బెట్టుచున్.

చ. జిలుజిలపూవుఁదేనియలఁ జిల్కుచు ముద్దులఁ గుల్కు గోపికోఁ
గలకలనవ్వి నాయఁడఁ । గాముఁడు సోముని మెచ్చువంచుఁదా
వలవల యేడ్చి యేడ్చి తన । పాన్పునఁ బొర్లుచునుండ భల్లవ
న్దెలదెలవాఱె జాఱె సలు । దిక్కుల జుక్కలు కోడికూఁతతో.

సీ. తెలవాఱె బ్రదికితి । వలవంతయుఁ దీఱెండె
నృపుఁ జూచి యుద్యోగ । మొనయు వలయు
నని లేచి వేవేగఁ । జని స్నానముం జేసి,
దబ్బున ధౌతవ । స్త్రములఁ దాల్చి
వడిఁ బోయి యానృపు । ద్వారసీమను వేచి,
తెఱఁ జూచి తనరాక । నెఱుకపఱచి
సర్వౌషధంబుల । సంగ్రహించిన రాజ
వైద్యుండ వెండియుఁ । బండితుండ

గీ. ననుచు వచియించి పలుకుల । నలరఁ జేసి
నృపుని యాజ్ఞను దలఁదాల్చి । వృత్తిఁ బడసి
వచ్చుచుఁ బోవుచున్ రాజు । మెచ్చుకొనఁగ
బ్రదుకుచుండె రవంతయు । వంత లేక.

వైద్యమునఁ గొంత తనవృత్తి। వలనఁ గొంత
విత్త మార్జించి యన్యదు। ర్వృత్తిమఱచి
యప్పులను దీర్చి, యిల్లాలి। మెప్పుఁబడసె
బంధువులు మెచ్చుకొన హే। మసుందరుండు.

ఇట్లు వత్సరద్వయంబు వెచ్చించి
సేవకావృత్తి తగ దంచు। నెనగించి
నిఖిలదుర్జనసేవిత। నృపునిఁ గొల్చు
వృత్తికిఁ దిలోదకంబుల। విడిచెఁ దుదకు
వైద్యవృత్తియె జీవనో। పాధి గాఁగ.

సంకటు మెట్టిదో యెఱుఁగు। జ్ఞానమునుంతయు లేక వేళ్ళు వె
ల్లంకులు దెచ్చియౌషధము। లక్ష్యాగ్రహాభాగములంకరించి వే
షాంకిత భేషజంబున ధ। నార్జనసేయుచునుండెఁ బాపమన్
జంకుఁబొలంగ నేపని నొ। నర్చుట కింక తెగింపకుందునో?

రాజవైద్యవిఖ్యాతిఁ గు। గ్రామములను
జనులవంచించి విత్తంబు। సంగ్రహించె
వానిసిద్ధౌషధంబునఁ। గాని రోగి
నాకలోకంబుఁ జూడఁ డే। నాటికైన.

అమరవిభుఁడగు నూరుయా। గములవలనఁ
గవివరుం డగు నూరుశ్లో। కములవలన
వరుస నూర్వురఁ జంపిన। వైద్యుఁ డగును
జ్ఞాన మట్లుండ నిందు ని। క్కంబు వినుఁడు.

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుండై (రాజభిషఙ్మణిమార్తాండ) కలియుగధన్వంతరీత్యాద్యసత్యబిరుదాంకితములం బ్రకటించుకొనుచు, మృదుమధుర వాక్చమత్కారధురీణుండై, సామదానసమాకర్షితకర్షకాదిజనహార్దవర్షితధనశీర్షుండై, మదాంధుఁడై వెండియుఁ గామాంధుండై,

గీ. గోపికయ్యకు నాయుండు ద్వాపరించె
నార యా యాస యాయాస మయ్యెననుచు
మదిని జింతించి తుదకు మన్మథునిరాజ
ధాని యనఁనొప్పు నొకయొడ్డెసాని వలచె.

గీ. సరసనయనాభిరామ వేశ్యాలలామ
వదననిర్జితసోము, యువగుణధామ
అతులనీలరోమస్తోమ శతసహస్ర
యువకసంగ్రామసీమ యాయోధ్రభామ.

సీ. తనదుప్రపకుని సుందరుని మోహించిన
యట్లు నటించి రహస్యఫక్కిఁ
గామాంధులౌ విటకాండ్రనాకర్షించి
యశ్రాంతమును ధనం బపహరించు
సుందరుండకఁ బురందరునైనను
కన్నెత్తిచూడదీకన్నెమిన్న
యనునట్లు మెలఁగి వైద్యాపదేశంబున
నార్జించు నాతని యర్థరాశి

గీ. సంతతము నొయ్యనొయ్యన । సంగ్రహించి,
యొక్క నాడర్ధరాత్రి నా । యోఘ్రిభామ
యేడకోయేగ నిశ్శ్రాక । తోడ నకట
వేశ్యలను విశ్వసించి వి । వేకి యగునె?.

గీ. మంత్రి మనుచు వైద్యం బం-చుఁ । దంత్రి మనుచు
జనులవంచించి యార్జించు । ధనము ఘనమె ?
ఘనమయ్యెఁగాక యద్దాని । ననుభవింపఁ
జాలునే వెట్టివాఁడైనఁ । గోలుపోవు.

వ. అనంతర మాహేమసుందరుండు,

ఉ. ఆనలినాక్షి మెల్లఁగ మ । దార్జిత విత్తముఁదొంగిలించి మో-
హైననుజూపకుండఁ జనె । నంచుఁ గనుంగొనుఁగుందుచుండనా-
లోనొకఁడేగుదెంచి,మన । శోకము వాఁడనరాదు నాయఁడ
జ్ఞానదశన్ బరుండెననఁ । గా విని యెంతయు సంతసించుచున్.

ఉ. పాపముపుణ్యమో యెఱుఁగ । భారముదైవము మీఁదనుండు
జూ, పోవమి వేఁగి వేఁగి మది । నొందుదలంపకమిన్నకుంటినా-
గోపినిఁ గోలుపోయి కడుఁ । గుంది కృశించితి నేఁడు నాదుసం-
తాపమణంగె, నాయనికిఁ । దప్పదుచావు, విమంబొసంగెదన్.

వ. అని నిశ్చయించి యక్కపటవైద్యుండు,

ఉ. పండినపంటకై పిలుచు । వైఖరి వచ్చినవాఁడు "వేగమే
రం"డనుచుండ నౌషధక । రండముఁ గైకొఁ ధౌతవస్త్రముల్

మెండుగఁదాల్చి, నవ్వుచును । మీసము దువ్వుచు రాజమార్గమం
దండజయానలం గని యొ । య్యారము జూపుచు మాటలాడుచున్.

చం. చనిచని రాజవీథిఁగల । సౌధమున న్నివసించు నాయకిన్
గని యెటులుండెఁ జెప్పుడని । నన్ వినియూతఁడు శూలబాధకున్
దరువు వశంబుగాదని । నవ్వుచు "మేలగు నౌషధం బొసం
గిన" నని హస్తనాడిఁబరి । కించి యొసంగె విషంబు నిర్దయన్.

గీ. ఆతఁడు విషంబు సేవించు । నంత దాక
వేచి, నిద్రింపుఁడని చెప్పి । వెడలివచ్చి
యితరులం జూచి నాయండు । బ్రతుకఁ జాలఁ
డనుచు వచియించి, యాత్మగృ । హంబుఁ జేరె.

వ. అంత,

గీ. శౌర నాయండు గతియించె । ననెడి వార్త
యఖిలదిక్కుల వడివడి । నాక్రమించె
ప్రళయకాలకల్లోల వా । రాశి లీల
నల్లకల్లోలమై యుండె । నాపురంబు.

సీ. ప్రాణాంత మానంత । వ్యాధితే దనువార
లాయువింతకు స్వల్ప । మనెడువారు
దానమందంతటి త్యాగి । లేడనువార
లైననించుక లోభి । యనెడువారు
మనసుందరుం డౌర । ఘనవైద్యుఁ డనువార
లమృతహస్తుండుగా । డనెడువార

లనుమానముగనున్న । నదియేమొ యనువారు
మన కేటి కామాట । యనెడువార
గీ. లవని శాశ్వతం బెయ్యది । యనెడువారు
జనులు పుట్టుట గిట్టుట । కనెడువార
లిట్లు కొందఱు నందఱు । నెల్లయెడలఁ
బొక్కి పారలిరి పురపుర । పురమువారు.

గీ. చంపఁ దలపెట్టి ఘోర విషం బొసంగె
ననెడుదుర్వార్త యంతట । నాక్రమించి
యింత యంతయ్యె నంత మఱించియయ్యె.
సుందరునివైద్యవృత్తియు । శూన్యమయ్యె.

గీ. ఉన్నధనమంతయు హరించె । నోర్వరిభామ
వైద్యవృత్తితో క్షీణించెఁ । బలుకుబడియు
ననుచుఁ జింతించి గోపికి । నభయ మిచ్చె.
ధనము వొడియు సార్జింపఁ । దలఁచి తలఁచి.

ఉ. "పాటలగంధి గోపినెడ । బాయగరాదు పురంబునందు నా
యాటలుసాగిరా" వని । నిజాత్మఁదలంచి మణ్క్యయూరిలో
మాటలనేర్పునన్ మగుడ । మందులనిచ్చెద నింతవంతనా
కేటికిఁ; బూరి మేపెదు నె । సృష్టియొనర్చిన దైవమక్కటా.

సీ. తనకు దక్షిణబాహు । వననొప్పునాయనిఁ
జంపితి రెడ్డి కోపింపకున్న ?

తనప్రాణసఖునిఁ జంపిన నన్ను భూపతి
వీక్షించెనేని చంపింపకున్నె?
విష మిచ్చి నాయనిఁ బిలుకుమార్చితి వాని
యిల్లాలు ననుఁజూచి యేడ్వకున్నె?
జనరంజకునిధనిం జంపితి వానియా
శ్రితకోటి నన్ను దూషింపకున్నె?

గీ. పౌరబృందంబు పాషాణవైద్యుఁ డనుచు
నన్నుఁదిలకించునపు డాత్మ నెన్నకున్నె?
చాలు నీపురి కొకనమస్కారశతము
బ్రదికియుండఁగ నొండుపురంబు లేదె.

వ. అని నిశ్చయించి యాదుష్టవైద్యుండు కుటుంబసహితుండై గోపియు వెంటరా, నర్ధరాత్రంబున నతిరహస్య ప్రకారంబునఁ దత్పురింబాసి చనియె.

— ఆశ్వాసాంతము —

చం. సరసిజపత్రనేత్ర, శివసన్నుతదివ్యచరిత్ర సత్కవీ
శ్వరనుతకీర్తిపాత్ర నిజభక్తజనాఘలతాలవిత్ర వి
జ్వరనుతజైత్రయాత్రపరరాట్కులకాననవీతిహోత్ర సుం
దరతరనీలగాత్ర, నతదానవమిత్ర పవిత్రగోత్రజా!

కం. వరమునిసరసిజభాస్కర
కరధృతశితఖడ్గచక్రఘటితయశోభా

సుర, సురదానవపూజిత
చరణాంబుజ యంబుజభవ । నన్నుతచరితా.

భుజంగప్రయాతవృత్తము.

యశోవాహినీక్షాళి । తాంభోజవైరీ
యశోదాయశోదామ । హాత్కార్యకారీ
ప్రశాంతాల్పహాసస్ఫు । రత్పాండునేత్రా
నిశాటాన్వయధ్వంస । నిర్ణీతయాత్రా.

గద్య:—ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్ష ప్రసాదిత
సత్కవితాలతా ప్రసూనాయమాన నవీనప్రబంధం
బైన హేమసుందరోపాఖ్యానము
నందుఁ బూర్వోదంతంబను
ప్రథమాశ్వాసము.

శ్రీరామచంద్రాయనమః

శుభమస్తు — అవిఘ్నమస్తు

శ్రీరామసుందరోపాఖ్యానము

ద్వితీయాశ్వాసము.

కం. రామా ! వదనవినిర్జిత
సోమా ! జితషంశురామ । సుగుణస్తోమా !
శ్యామానుతనవమేఘ
శ్యామా లోకాభిరామ । సంగరభీమా.

గీ. అవధరింపుము నీకు నా।మాంకితముగ
నొప్పిదంబుగ నిప్పుడు । చెప్పఁబోవు
నవసుధారసమిళిత సూ।నమకరంద
బిందుసందోహమైన న।వీనగాథ.

మ. కలదుత్తుంగతరంగరంగము లనం।గంగా[illegible]లు సౌధంబు
జెలువున్ మీఁటిసుధారుచిన్ దనరు నా।క్షీరాంబుధిం బోలి
చలదంభోరుహమై, వణిగ్జనులకున్ । సంస్థానమై ప్రా
కలనాదం బనుపట్టణంబు భరత।క్ష్మామండలీ రత్నమై.

చం. జగమున నెందుఁ జూడని విశాలవనంబుల సందడించు నా
ఖగముల కాకలీకల వికస్వర రావముతోడఁ గూడి, త
న్నగరవనీనగానకల నాదము దిక్కులఁ బిక్కటిల్లుటన్
దగునని పెద్దలెల్లఁ గల నాదము పేరిడి రింపునింపఁగన్.

చం. పరభృత మాపురస్థవర వారవధూకల నాదమాధురీ
గరిమకు నోడి, వాణికయి గాఢతపఃక్రియ లాచరించి త
ద్వరమహిమన్ వహించినది భాస్వరసుస్వరమాధురిన్ వసం
తఋతువునంద; లేనియెడఁ దక్కిన వేళలఁ గూయకుండు నే.

గీ. వారకామినీసంగీత వైభవమున
శారికాకీరకలనాద కారణమున
నరయ నాపేరు సార్ధకం బగును గాక;
పూర్వ మాపురవర మొప్పు ముక్తయనఁగ.

మ. ఘనసౌధస్థసతీమణీకరయుగోత్క్షాతాంబరహ్రాదినీ
కనకాంభోరుహకాండతాడితనభః కాంతామణీకుట్మల
స్తనహారప్రవిముక్తముక్తలను సౌధశ్రేణి రాజిల్లుటన్
మునుపా పట్టణరాజ మొప్పెఁ బుడమిన్ ముక్తాహ్వయఖ్యాతితో.

చం. అనిశము సాలభంజికల యందమునన్ జెలువొందు మేడలన్
ఘనములఁ దత్తటిల్లతలఁ గాంచి విటుల్ కబరీభరంబుగాఁ
గనకసమానవర్ణతను కాంతులుగా నల సాలభంజికల్
వనితలుగా భ్రమించి కనుపట్టుదు రప్పురిఁ గీలుబొమ్మలై.

సీ. తడఁబాటునకుఁ గాదె । తలకొట్టువడ బ్రహ్మ
యనియెన్న రతని న।ధ్యయనపరులు
పోట్లాడఁజాలక । పోటయయ్యెనరుండు
పోటయేయండ్రు రా।పోటుమగలు
కుడువనా పెట్టనా । కూడఁబెట్టె కుబేరుఁ
డార్యుఁడేయని యందు । రర్యజనులు
వీడు వీటింబుచ్చు । వాఁడేటి నాగేటి
జోదండ్రు ముసలివి । పాదభవులు

గీ. ఆత్మధర్మంబుఁ దప్పని । యనఘు లెపుడు.
న్యాయమార్గంబు విడువని । యలఘుమతులు
మోస మిసుమంత లేని సు।బుద్ధులతుల
భక్తు లార చతుర్వర్ణ।పౌరజనులు.

ఉ. కచ్చియయందుఁ జేకురిన।గాయము కాయమునందు భూష
మెచ్చులఁగాంచి వైరులకు।మృత్యువుసంఘటిలంగఁబోరి
వచ్చుఁడువచ్చుఁగాక యల।భర్గుఁడువచ్చినవచ్చుగాక,
లచ్చికిహాని లేదని చె।లంగుదు రచ్చటి పాదసైనికుల్.

మ. అభిమానంబురతిప్రసంగములయం।దాసక్తి దుర్మార్గ
పథికవ్రాతములన్ మెలంగుటయన।త్సాహిత్యచాంపేయసా
రభమున్ వాసనఁజూడనట్టి మధుప।ప్రఖ్యాతివేశ్యాంగనా
సభలందాండవమాడు వైశ్యులదురా।చారంబులగ్రాహ్యము

గీ. వేల్పుమ్రాని కొమ్మలవాడు వేల్పుఁగొమ్మ
లనిశమున్ గోటకొమ్మల నాశ్రయించి
దేవతటినికి, ఖేయవార్ధికినిఁ బెండ్లిఁ
జేయఁబోలదే యంచు వచించుచుండ్రు.

సీ. మాకుంభకరినత మానినీ స్తనములు
దొంగిలించినవంచు ఘూళియెత్తి
మదమింక స్తనముల మర్దింపుఁ డనునట్లు
ధ్వనిఁజేసి పీనకుంభములఁజూపి
మాయందగమనంబు మగువనేర్చెనుగాక
మముఁబోలదనుచు మందముగ నడచి
దిగ్గజంబులు మాకు మొగ్గియుండు ననంగ
నలుదిక్కులకును తుండములుసాచి

గీ. యందమున కోడి తెలఁబాఱు టట్టులుండె
దానమున కోడిగాదె పాదములనాశ్రి
యించె మేఘంబుఘనమె మా కెందుననుచు
గజము లప్పురరాజమార్గములఁగ్రాలు.

సీ. విటపమాత్రంబుగ నటవీస్థలిఁజేసి
వ్యోమమండలంబు లోష్టముగఁజేసి
స్రోతస్వతినిఁజూచి సూత్రమాత్రముఁజేసి
వార్ధిలంఘించి పల్వలముఁజేసి

సప్తశైలంబుల । సర్షపంబులఁజేసి
లోకత్రయంబు । క్రోడీకరించి
యొప్పంగ నుప్పరం । బొక్కదొప్పగఁజేసి
వాతావరణము । స్థావరముఁజేసి.

గీ. పృథుఖురనిఘాతసంభూత । విస్ఫులింగ
రుచులకినునిఖద్యోతమా । త్రునిగఁజేసి
కసఁబురంగములాకురం । గము లనంగ
వరతురంగములగము లా । పురిఁజెలంగు.

సీ. తనయశస్సౌరభ । తతిదిక్కులఁజెలంగ
మధువనంబులనేలు । మాధవుండు
తనదుమార్వీనినా । దము దిక్కులధ్వనింప
వాహ్యాళిసాగించుఁ । బంచశరుఁడు
తనపండువెన్నెల । వనితలఁగరఁగింప
సౌధవీథులఁజూచుఁ । జంద్రమసుఁడు.
తనగంధవహనామ । మును సార్థకముఁజేయ
గంధంబువెదజల్లు । గంధవహుఁడు

తే. తనమనోహరకలనాద । మినుమడించి
పాటలంబాడు నెలుఁగెత్తి । పరభృతంబు
పౌరజనమనోల్లాసమే । వరుసనుండుఁ
బలుకశక్యంబె? యూహింప । వలయుఁగాక.

గీ. మలయగిరి చందనశ్రీల । మాటయేల?
దేవవనసౌరభశ్రీలఁ । దెచ్చి చల్లు
నచటిసోరణంబుల మల । యానిలుండు
వలచి వలపించునో పురిఁ । గలజవాళి.

ఉ. దంతరుచిఁ జేరిపల్లవుఁడు । "దండనొకించుక యెత్తిచూపుమో
యంచజయానవిల్తు"నన । "నౌఁబడి వే"లనసామ్యొ యోర్తయా
చండికకంటెనీకుసర । సమ్ముగనిచ్చెద రమ్ము రమ్ము నా
దండలకంచునమ్ముదురు । దండలఁదత్పురిఁ బుష్పలావికల్.

సీ. మోవిపానక మిచ్చి । ముద్దారఁ గ్రీడించు
నూత్నయౌవనజీవ । రత్న మనుచు
బ్రియవాక్యచతురిమన్ । విటులను వంచింప
యత్నించుఁ బోవాగ । రత్నమనుచుఁ
జనుదోయిఁ జూపించి । కనుదోయిఁ జీరు వా
మాక్షి రా యౌరకా । మాక్షి యనుచు
ధన మిచ్చినంతనె । చనవిచ్చి కడుమెచ్చి
భోగించురా పద్మ । రాగ మనుచుఁ

గీ. బండువెన్నెల మెండుగ । నిండుకొనిన
వేళ వేశ్యవాటికలందు । విటులుగూడి
మాటలాడుచుఁ బాడుచు । మలయుచుండు
రప్పురము సొంపు వర్ణింప । నలవియగునె?

గీ. అమరభోగినీనిరతసం౹గమువలన
నమరవిభుఁడు సహస్రవ్ర౹ణాంకితాంగుఁ
డైసహస్రాక్షు విఖ్యాతి ౹ నలరునందు
రచటి విటులు రోగగ్రస్తు౹లైన యపుడు.

గీ. పురవనేందిరపచ్ఛక౹స్ఫారపుటనఁటి
యాకులను హస్తములఁ జాఁచి ౹ నాకమునకు
నందనోద్యానమహిమాభి౹నందనంబు
వలదు వల దంచు వలపులఁ ౹ దోలకరించు.

గీ. అన్యభూపాలు రెల్లఱు ౹ నభినుతింపఁ
బౌరు లారోగ్యభాగ్యసం౹పదలఁ బొదలఁ
మేలుమేలనఁ దత్పుర ౹ మేలుచుండుఁ
జంద్రచూడాఖ్యభూపాల౹చంద్రుఁ డొకఁడు.

గీ. రాజమాతృండై ? యామసా౹రంగ విపుల
కర్ణపుటమారుతోద్ధూత౹కాలమేఘ
గర్జనచ్ఛల సన్నుత౹ఘనగుణగణ
రత్నపూరితకాండక౹రండుఁ డతఁడు.

ఉ. భూతల నాకలోకమని ౹ భూజను లెల్లఱు సన్నుతింపఁగా
నాతనిపాలనంబున ని౹రామయమై పుర ముల్లసిల్ల నా
ప్రేతపురాధిపుండు గని ౹ ప్రేతవనం బొనరింపఁబం పెనో
ఘాతుకు నాతతాయి ననఁగా ౹ జనె సుందరుఁ డార్జనార్థియై

వ. దుష్టవైద్యశిఖామణి యగు నాహేమసుందరుండు తత్పుర
ముం బ్రవేశించి, యందు నివసించి,

ఉ. తమ్ముఁడుఁదోడుగాఁగఁబిన।తండ్రియుమేలని హెచ్చరింపవై
ద్యమ్మునగొప్పవాఁడనని।దబ్బఱలాడుచు మోసపుచ్చి, వి
త్తమ్ముహరించుచుండె నిజ।ధర్మపథచ్యుతకార్యమంచు చి
త్తమ్మునసెంచఁ డయ్యె నిది।తప్పనిచెప్పెడివార లెవ్వరో?

వ. అశ్వినీదేవతావరప్రసాదలబ్ధవైద్యవిద్యాపారగులమనియా
సోదరు లిరువురుంగూడి తత్పురంబున సమీపకుగ్రామం
బుల సంచరించుచు ననేకజనంబుల యమనిశాంతంబున
కతిథులంజేయుచుఁ గ్రమక్రమంబున నెల్లయెడల వాఙ్నై
పుణ్యంబునఁ బామరజన సన్మానంబుఁబడసి,

ఉ. స్వోదరపోషణార్థము।యుచ్చము నీచమునెంచకుండభా
గ్యోదయలబ్ధికాసపడి।యుత్తమనీతిఁ బరిత్యజించి సంపా
దితఘోరపాపులయి।మందుల మాఁకులవిక్రయించుచున్
సోదరరాజవైద్యు లను।చుఁ బ్రకటించిరి తత్పురంబునన్.

గీ. సిద్ధమకరధ్వజం బంచు। శుద్ధమైన
పూర్ణచంద్రోదయం బంచుఁ। బుష్పబాణ
పంచబాణ బృహద్ధాతు।వర్ధనాది
రమ్యవాసంత కుసుమాక।రంబు లనుచు.

సీ. శతపుటాభ్రకమంచు। శతపుటవజ్రాభ్ర
కంబంచు హారితాళ।కంబులనుచుఁ

గనకాభ్రకంబంచుఁ । గాంతాభ్రకంబంచు
లోహాభ్రకంబంచు । లోహమనుచుఁ
గాంతలోహంబంచు । ఖడ్గలోహంబంచు
వైక్రాంతమనుచుఁ బ్రవాళమనుచు
ముండలోహంబంచు । భూరినాగంబంచు
హేమాక్షికంబంచు । హేమమనుచుఁ

గీ. గాంస్యవజ్రముక్తావంగ।కఖరి తామ్ర
శంఖ రజత కాసీస ర।సంబులనుచు
భస్మనామాళి నానర।ఘుస్మరు లొగి
విక్రయించుచు నార్జించి । రక్రమముగ.

• శ్రీవిష్ణుచక్రంబు । శ్రీకాలకంఠాగ్ని
కాలాగ్నిరుద్రంబు । కాలకూట
మమృతాంశురసము మ।హాజ్వరాంకుశము నా
రాయణాస్త్రము వాత।రాక్షసంబు
బ్రహ్మరంధ్రంబు స।వగ్రాహికఫ కేతు
సూతికాభరణంబు । సూర్యరసము
తరుణార్క మత్స్యగ్రి।తరుణార్క మతిసన్ని
పాతభైరవి మహా।వాతహరము

గీ. సన్నిపాత సూర్యావర్తి । చండభాను
వనుచు నానావిధౌషధా।హ్వయములెల్ల

గీ. శాస్త్రపరిచయహీనులు శస్త్రపరులు
భక్షితాశేషమానవవ్రాతులైన
మూఢవైద్యుల వైద్యంబు రూఢికెక్క
శ్రాద్ధదేవుండు నేఁడు విశ్రామ మొందె.

సీ. అద్వైతవిద్యారహస్యంబులనెఱుంగ
భ్రాంతి మీకేల వేదాంతులార
కర్కశవాక్కులం దర్కించి బాధలొం
దగనేల తర్కశాస్త్రజ్ఞులార
శ్రోత్రశూలములైన శ్రుతివాక్యములతోడఁ
బనియేమి శ్రోత్రియవర్యులార
అర్థంబులేక శబ్దార్థంబుకొఱ కింత
చింతయేటికిఁ గవిశ్రేష్ఠులార

గీ. గణిత మనిచావనేటికి గణకులార
వ్యాకరణ మేల శాబ్దికప్రవరులార
ధర్మమేటికి ధర్మశాస్త్రజ్ఞులార
ప్రజలవంచించి బ్రదుకుఁడు వైద్యమునను.

గీ. నాడిఁజూచు నెపంబున నారిఁజేరి
పాణిగ్రహియించి భాషింప వచ్చునార
వైద్యమునుమీఱు ననవద్యవిద్య గలదె?
హేమసుందర ధన్యుండ వీవభువిని.

గీ. తొలుత లజ్జాపులకితాంగ ములస్స్పృశించి
బాలరండలవలపింప వచ్చు నౌర
వైద్యమును మీఱు ననవద్య విద్యగలదె?
హేమసుందర ధన్వ్యంఢ యీవ భువిని.

గీ. వారవనితాపరిష్వంగ వైభవంబు
వైద్యనెపమున సతతంబుఁ బడయవచ్చు
వైద్యమునుమీఱు ననవద్య విద్య గలదె?
హేమసు:దర ధన్వ్యంఢ యీవ భువిని.

గీ. పుంస్త్వ ముదయించు ననుచు న పుంసకులను
వంచితులఁజేసి యార్జింప వచ్చుధనము
వైద్యమును మీఱు ననవద్య విద్య గలదె?
హేమసుందర ధన్వ్యంఢ యీవభువిని.

గీ. సంతతి జనించు ననుచు నౌ షధములిచ్చి
వంధ్యలను మోసపుచ్చెడి వైద్యవరుఁడ
వౌర! నీవైద్యనీతి వం ధ్యాప్రసూతి
హేమసుందర ధన్వ్యంఢ యీవ భువిని.

వ. అట్టి యీయాయుర్వేదశిఖామణి యొకనాఁడు,

గీ. ప్రజ్వలించుచుఁగాలు శ వంబుఁజూచి
చోద్యముంబొంది భళిర! నా సోదరుండు
లేడు, నేనూరికేగిన వాఁడ నహహ
యిట్టి హ స్తలాఘవవైద్యుఁ డెవ్వ డనుచు.

వ॰ ఈయంశ మిట్లుండ,

ఉ॰ బేరముసారముంగల కు।బేరుఁడు వైశ్యకులోద్భవుండు చే
హారులకెల్ల నేలిక మ।హాధనవంతు లవేళలక్షలం
గోరినసత్వరంబె సమ।కూర్చు ఘనుండన నొప్పు నొక్కఁడా
యూరవసించువేశ్యలకు।నుండు నె లేమియొకప్పుడేనియున్.

ఉ॰ ఆతఁడు రాజవైద్యులగృ।హంబునకున్ మకరధ్వజాదివి
ఖ్యాతమహౌషధంబులను।గ్రక్కునవచ్చినయట్లువచ్చి వా
రాలెటి నింటలేకునికి। నచ్చటగోపినిజూచి యామె వా
క్చాతురికుల్లసిల్లె సుమ।చాపవిముక్తశరాహతాత్ముఁడై.

గీ॰ సరససల్లాపచాతురీ।సరణిఁజూపి
వానిహృదయంబుఁ గరగించి। వానితోడ
నొందుదలఁపక పున్నెంబు। పండె ననుచు
వెడలె నాగోపి లంజల। విడువదగదె?

చం॰ తనవల వేవగించి సత।తంబును దొత్తులపొత్తుఁగోరు నా
ధునివలపించి యింటఁదన।తోఁడులదూఁగుచుధిక్కరించు నా
వనితతనంత నేగృహము।బాసితొలంగినదంచు నెంతయున్
మనమునసంతసించెఁగుల।మానినిసుందరుఁడాగ్రహింపగన్.

చ॰ సతముగృహంబునహృదయశల్యముకైవడిసంచరించుచున్
బతినెడఁబాయకుండు ధన।భామినిపోకకు సంతసించె నా
సతి; పతివెండియున్ ధనమొ।సంగినవేశ్యలభింపకున్నె? దు
ర్మతియగుభర్తఁద్రిప్పుకొను। మార్గమెఱుంగరుముగ్ధలక్కటా!

కం. కులటతొలంగెనంచుఁ బతి । కొంగుపసిండిగ నుండునంచు నా
కులసతి సంతసించె మదిఁ । గోరిక లీరిక లెత్త; నక్కటా
వలపురవంత లేని తమ । భర్తల నేలుకొనంగ లేక వే
శ్యల నెరసుల్ గణించి ముద । మందిన భార్యలు జాణలౌదురో.

—◆ హేమసుందరుని మనస్తాపము ◆—

శా. "అక్కట దొంగలంజె వల । పంతయు వంతకు వడ్డిగాఁగ నా
దక్కితొలంగె; నేవరుసఁ । దాళెదఁ? దాళెదఁ గాక; తాళు నే
తక్కిడు కాఁడు తుంటవిలు । దంట బొజుంగుల నుండనిచ్చునే
యెక్కడ కేగు? నేవిటుని । యింట మెలంగు నెఱుంగవచ్చునే?

ఉ. రూకలొసంగలేక మఱి । రోసితినో? చెలువారు మేల్ జరీ
కోకలనీయఁజాలనని । కుందితినో? కలనైన? నిట్టిపై
పోకకునెట్టి కారణము । బుద్ధికి సుంతయుఁ దోచకుండె; న
న్నాతుల బెట్టి యేగె నవు । రా వెలచానల విశ్వసింతురే.

సీ. పచ్చపూసాదిగ । హెచ్చుగ వెచ్చించి
కొంపబచ్చులకెల్లఁ । గుదవపెట్టి
పొంకంబు జనుదోయి । బింకంబుఁ దప్పని
యిల్లాలిసొమ్ములఁ । బెల్లగించి
సద్ధర్మములఁ బాసి । సంచరించుటకుఁగాఁ
జింతించుతండ్రికిఁ । జిచ్చుబెట్టి
నీతికిదూరంబు । జాతి యోర్చునెయంచుఁ
దెలుపు పెద్దలదిట్టి । ధిక్కరించి

గీ. ధనము ధన మంచు నాయనిఁ దార్చి యోర్చి
తనకుఁగా ఘోరవిషము నాయని కొసంగి
తన్ను దేవేరిగా నెంచు నన్ను తొత్తు
కూతు రెడఁబాసె నక్కటా కొంపదీసె.

ఉ. ఇచ్చకమాడ నేర్చు విటుఁ డెవ్వఁడో మందునెపాన నింటికిన్
వచ్చి లతాంగిఁ జూచి నయవాక్కులఁ జక్కఁగ మోసపుచ్చి, నీ
యిచ్చకు వచ్చినట్లు ధనమిచ్చెద మెచ్చెద నంచుఁ జెప్పి తాఁ
జెచ్చెరఁ గొంచుఁ బోయెఁ జెలి చెక్కులనొక్కి రమింపకుండునే.

ఉ. నమ్మితి నింటఁ బెట్టి గృహనాయికఁ జేసితి దాని స్నేహమో
హమ్ముల మందహాస పరిహాస విలాసములన్ గరంగి రా
రమ్మని మోసపుచ్చె నవురా విటుఁ డెవ్వఁడో? దొంగలంజె నా
నెమ్మిఁ దలంపకుండఁ జనె; నేటికిఁ దీరె ఋణానుబంధముల్.

చ. చెక్కు చెమర్పకుండ సిరి చిందులు ద్రొక్కుడు నింటఁ బెట్టినే
నక్కున గారవించితి; నొయారి ననుం గికురించి యేగునే?
ఎక్కడి కేగెనొక్కొ? యెటు లీదెద ఘోరవియోగసాగరం
బక్కట! నేడు నాదు గృహమంతయుఁ బాడఱె నేమి సేయుదున్.

ఉ. కక్కసమయ్యె నా వలపు; కాననచంద్రికయయ్యె సొంపు; నే
నెక్కడ దానిఁ జేరుట దెక్కడ? యింతకుఁ దెచ్చె మన్మథుం
డెక్కడ వానినోర్చుట దెక్కడ? వెండియుఁ జిక్కునొక్కొ నా
చెక్కెక్కడ? దేవలోకమది యెక్కడ? హా! విధి కంటగించెనే?

ఉ. చక్కనికన్నుఁదోయి, రతి। సంగతికుబ్బుచుఁగేలుదోయికిన్
జిక్కనిచన్నుదోయి, నునుఁ। జెక్కిలిఁజూచినముద్దులూటుకెం
పెక్కినమోవి, మైవిరుపు। లెప్పటికప్పుడె సొంపులీనఁ గా
నెక్కడఁగానరాదు రమి। యింపుల కింపులునింపు; నక్కటా
యక్కనకాంగిఁ బాయఁగల। నాయిలవాదుశరీరముండఁగన్.

ఉ. పాటలగంధి గోపి నెడఁ బాసితి। వాఞ్ఛితమైన యీధనం
బేటికిఁ? బేటికింక యశ। మేటికి? వీటికి; నిందుజవ్వనం
బేటికి? నేటి కింక బ్రదు। కేటికిఁ? గాటికి; నౌర బోటికిన్
మాటికిమాటికిన్ వెతలఁ గుందెద। గుందెద నేమి సేయుదున్.

సీ. విత్తముఁ దెమ్మని। చిత్తముఁగొమ్మని
వలపించివలచిన। వలపుకత్తె
ప్రేమించి రమ్మని। కామించి కమ్మని
ముద్దులిచ్చినవాదు। ముద్దుగుమ్మ
మనువిచ్చి బ్రతిమాలి। నను మెచ్చి రతికేళి
కిచ్చగింపఁగఁ జేయు। మెచ్చులాడి
వగలనల్లనఁజూచి। నగలు ఘల్లన లేచి
యలరించి యలరిన। యలరుఁబోఁణి

గీ. హావభావంబులకుఁ బేటి। యావధూటి
వలపు బంగరుబొమ్మ సొం। పలరుకొమ్మ
తొంటి నాసాని మానియీ। యింటిదాని
నేల నెవ్వాఁడుగోరు? నా। కేలపోరు?

వ. ఇట్లు,

మ. వెతలం బెట్టిన దంచు సుందరుఁడు గోపీమోహావాపీరస
న్నతిలోస్నానముఁ జేయు భాగ్యమదిశూన్యంబయ్యెనంచున్నద
న్మృతిహీనుండయిసన్నిపాతజనితాక్రాంతిం దూలురోగింబలె
న్మతిఁదప్పెఁ గతిఁదప్పె; దుర్గతియుసంప్రాప్తించు నింతేటికిన్,

వ. మఱియు నామూర్ఛం దప్పుడప్పుడు నిజకాంతంజూచి వే
వగించుటయుఁగాక తన్నలరింపం జేయు తలంపునఁ గుల
సతి,

సీ. దువ్వెన చేఁబూని ♦ దువ్వుచుండెడువేళఁ
"గొప్పువిడిపదు" నని । జెప్పుచుండు
ముకురంబు చేఁబూని । బొట్టుదిద్దుచునుండఁ
"జక్కనిదానవే । చాలు" ననును
పైఠిణీఱవికెపై । పైటజాఱుటఁజూచి
"ఊఁ మొత్తుకొన్నట్టు । లున్న" దనును
మురియుచుఁ దనతోన । ముచ్చటింపఁదలంప
"నోరున్నదా" యని । నొవ్వనాడు

గీ. సొగసుఁ గన్నులఁగాటుక । సొగఁదీర్చి
యలరిపం గనుంగొని "లంజ । వ" నుచుఁదిట్టు
నయ్యొతిరుపతిపరవతి । యమ్మయనుచు
మాన్యులువచించు నార్యోక్తి । మఱచె నేమొ?

వ. ఇట్లనవరతము,

క. కుటిలాత్ముఁడు సుందరుఁ డా
కుటిలాలక నాత్మ నెంచి కోపించుచు, దు
ర్ఘటుఁ డెవ్వఁడో గానెనని, యు
త్కటముగ శోకించుచుండెఁ గామాంధుండై.

ఉ. అంతవసంతమంతయును నాంతనితాంతలతాలతాంతభా
స్వాంతము; నంతరీకృత విహామహోత్సవసంతతారవా
క్రాంతము; కుంతకంఠకల కంఠవధూకలనాదపూరితా
శాంతమునై విరాజిలె దురంతవియోగసతీకృతాంతమై.

వసంతఋతువర్ణనము.

సీ. కరమింపులనునింపు కరకంకణధ్వనుల్
శారికాపంక్తికిఁ జదువు సెప్ప
నడయాడు వేళ ఝుణఝణన్నూపురంబులు
హంసకాంతలఁ జీరి యాదరింప
మేఖలాకింకిణీ మేదురక్వణముల
నంగుగుణాధ్వని సంగమింపఁ
దాటంకమణిగణ ధగధగ రోచులు
మందహాసములకు విందు లొసఁగ

గీ. మాధవుం డేలు నుద్యానవీధులందు
సతము వాహ్యాళిసాగించు సతులవదన
పద్మముల నవలోకింప భాస్కరుండు
స్యందనంబును బోనిచ్చె మందగతిని.

గీ. ప్రాతగుజ్జంబులనుమార్చి । నూతనముల
సంఘటింపంగ మదినెంచి । సత్వరంగ
కోటికుత్పత్తిభూమియై । కొమరుమిగుల
నుత్తరాశకు వెడలెఁబో । యుష్ణకరుఁడు.

గీ. మంజరీరేణుపింజర । మంజుగాత్రి
పికము, కాకపిహితచూత । వృక్షమునను
కంఠమాధుర్యగరిమ, వ్య । క్తత్వమొందె;
సత్కృతులచేఁ గులీనుని । చందమునను.

గీ. అనలచుంబితకేసరుం । డవనిజాధ్వ
తాశయుండు, ప్రసన్నతా । రాధిపుండు
విధురరామాతురాపాంగ । వీక్షితుండు
మాధవుండురాజిలె హను । మంతుఁడనఁగ.

గీ. పల్లవవ్రాతమగ్నియై । ప్రజ్వలించె
వరపికద్విజమంగళ । ధ్వను లెసంగె
మందగతివీచెఁ బవనుండు; । మాధవుండు
పుష్పవతియైన వనలక్ష్మిఁ । బొందువేళ.

సీ. సతతంబు నవవిలా । సంబుల శోభిల్లె
వారాంగనం బోలి । ప్రమదవనము
చోరుని చందానఁ । గ్రూరశరంబులఁ
బాంథులఁ బీడించెఁ । బంచశరుఁడు

వనితోపమితలతా । పల్లవవితతిని
శృంగారరసము మూ । ర్తిభవించె
ముగ్ధకాంతాలజ్జఁ । బోలి క్రమంబున
రాత్రిభాగంబు కా । ర్శ్యంబుఁ బొందె

గీ. సరసుఁ డగు మాధవునిఁ గూడు । సమయమునను
వనతలేందిరా కృతగళ । స్వనము లనఁగ
పికశుక ధ్వను లెల్లెడఁ । బిక్కటిల్లెఁ
బలుకశక్యంబె పరికింప । వలయుఁ గాక.

సీ. మలయజ సౌరభం । బులఁ బూని యేతెంచి
నిర్ఝరౌఘంబుల । నెమ్మిఁ గాంచి
అరవింద మకరంద । మిరవొందఁగ వహించి
మదవదళివ్రాత । మదమణంచి
ద్రవిడకాంతాభ్యంత । రంబుల విహరించి
యతుల రతిస్వేద । మపనయించి
ప్రమదావనంబుల । బహుభంగుల రహించి
కుసుమరజంబు ది । క్కులను నించి

ఆ. మంజరీపరీత । కుంజంబు గుంజించి
పుష్పవతుల లతల । పొందు లెంచి
పంచశరుననంగు । బలవంతు నొసరించి
మలయమారుతంబు । మలసె మించి.

వ. తత్సమయంబున,

గీ. ఘనజఘనతన్వి । స్తనభార వినమితాంగి
వికసితాంభోజపత్రాక్షి । విద్రుమోష్ఠి
యనుచు నాగోపిఁ దలఁచి రో । మాంచమునను
కుందు హాసియించుఁ బ్రలపించు । సుందరుండు.

— వృద్ధవేశ్య —

ఉ. ప్రాయముఁ జెప్పనేల విధి । బాల్య మెఱింగిన వృద్ధవేశ్య
రాయణి, యర్థసంగ్రహప । రాయణి మన్మథమంత్రశాస్త్ర
రాయణి యోర్తు తత్పురవ । రంబున రాజిలు వేశ్యవాటికి
బాయక సంచరించు రతి । మల్లవరుల్ కడుఁ దల్లడిల్లఁగ

గీ. జానుపర్యంత లంబిత । స్తనయుగాఢ్య
ద్విపురుష భుజపరిగ్రాహ్య । విపులమధ్య
అతులభేరీనినాదస్మి । తావృతాస్య
విటజనేభ పంచాస్య యా । వృద్ధవేశ్య.

సీ. విటులఁ జూచినవేళ । వెలిపుచ్చు దరహాస
మమవసచీఁకటి । ననుకరింపఁ
దేటతెల్లంబుగఁ । దెల్లబాఱిన బుఱ్ఱ
ముగ్గుఁబోసిన బుట్ట । పోలుపుఁ దెలుప
లొట్టకన్నుల తల । కట్టు నాకన్బొమల్
గొంగళి పురుగుల । రంగు లీన
వెన్ను వంగిచలింప । వ్రేలాడు చన్నుల
నుయ్యాల లని బాలు । రుల్లసింప

గీ. నమ్ములకు మంచి యిమ్మగు । తమ్మలంబు
లొత్తవోయిన బుగ్గలో । నత్తమిల్ల
హేమసుందరు వీక్షింప । నేగుదెంచె
విటజనేభపంచాస్య యా । వృద్ధ వేశ్య.

సీ. "అత్త యెచ్చటి కిప్పు । డరుదెంచు చుంటివి
పలుకవా" యని విటుల్ । పలుకరింప
"ధన మిచ్చినం గాని । తలుపుదీయ" దటంచు
ధనహీనవిటులు కొం । దఱు వచింపఁ
"గామింపఁ దగిన యా । కామాక్షికిం దల్లి
యీవృద్ధ" యనికొంద । ఱేవగింపఁ
"గొత్రయల్లుని కొఱ । కత్త వచ్చుచు నున్న
దైయుండు" నని కొంద । ఱపహసింప

గీ. "నింతులకుఁ గాంతులకు మంచు । లిచ్చు" ననుచు
అఱకు టిల్లాండ్రు కొందఱు । ప్రస్తుతింప
నేరి కేరీతిఁ బలుక కా । వృద్ధవేశ్య
హేమసుందరుగృహమున । కేగుదెంచె.

ఉ. ఇంచుకమైన జంకక య । నేఁ జనంబులఁ జంపి యాతఁ డా
ర్జించినవిత్తముం గృహము । క్షేత్రముల న్మణిభూషణంబుల
న్గాంచి హరింపఁగా వినుచు । గజ్జెలతల్లికి మాటఁ బ్రవే
శించె గృహంబునన్నిరిన । శింకకయుండు నెయొక్క-ద్రవేల్మిడిన.

సీ. వాడిఁ బరీక్షించి । నయనంబు లెత్తి పై
త్యాధికంబుగ నున్న । దనెడువాని
క్షీణించె ధాతువు । శీఘ్రంబుగా స్వర్ణ
భస్మంబుఁ గొండని । పలుకువాని
సకలంక మగుమందు । మకరధ్వజం బని
యత్యధికంబుగ । నమ్మువాని
సుఖసంకటములకు । శుష్కించె మీమేను
మేలుకొం డని చెప్పు । మేలువాని

గీ. మదనకామేశ్వరీలేహ్య । మహిమవలన
సురతమింపొందునని సాక్షి । సోలువాని
బ్రదుకఁ డాతఁడు పొండని । వదరువాని
హేమసుందరు వీక్షించె । వృద్ధవేశ్య.

వ. తత్సమయంబున వేఱొక్కరుండు వచ్చి హేమసుందరు
జూచి యిట్లనియె.

ఉ. అక్కట! నిన్ను నగ్రతను । ణార్కము సంగితినం చురూకల
గ్రక్కున సంగ్రహించితిమి । కాలములో గుణమిచ్చు నంచుమి
రక్కడనుండి వే వెడలి । నంతనె యేమనవచ్చు...రోగియి
కెక్కడ? దిక్కులేని ధన । హీనుల నివ్విధి మోసపుత్తురే.

గీ. ఉన్నరోగంబు స్వల్ప మ । త్యున్నతముగఁ
జేసి వేగ బాగా నని । యాసవెట్టి

రకట తుదకు నిట్లయ్యె మీ హస్తములను
ఘల్లుమనినంత వారింట ఘొల్లుమనిరి.

గీ. అనిన విని వాని కున్నతాసనమొసంగి
"యొసఁగఁదగు నౌషధం బాయు వొసఁగఁగలమె?"
యనివచించి భస్త్రాదిలేహ్యముల నొసఁగ
హేమసుందరు నైపుణ్య మెన్నఁదరమె.

వ. ఇట్లిల్లరఁ బ్రియవాక్యములందనిపి వీడ్కొల్పి యనంతరము వృద్ధవేశ్యఁజూచి మందస్మితమండితముఖమండలుండై నీవువచ్చినకార్యం బే మనిన నామె సవినయంబున మృదుమధురవాగమృతంబు వర్షించుచు నిట్లనియె.

—♦ వసంతోత్సవాహ్వానము ♦—

ఉ. కమ్మనికుందనంబనఁగఁ గ్రాలెడుచక్కఁదనంబుఁగల్గి లో
కమ్మునవైద్యరాజులనఁగా నుతికెక్కిన మిమ్ముఁజూచు భా
గ్యమ్ముఁ లభింపకుండెనిపుడయ్యదిచేకురెనంచు నెంతయున్
నెమ్మదిసంతసించెద గణించెదమీసహవాససౌఖ్యమున్.

ఉ. అక్షయమైనసంపదయు నంతకుమించినవిద్యయున్ సతీ
లక్షితచారులక్షణవిలాసములున్ గల యొమ్మెకాండ్రిక
ధ్యక్షుఁడు సుందరుండు ఘనుఁడంచు గడుంగడు నాకుమారి కా
మాక్షి వచించు చుండు నపుడప్పుడు నేవిని సంతసించెదన్.

గీ. ఋతువులకునెల్ల సామంత మీవసంత
ముత్సవశ్రేష్ఠమగు వసంతోత్సవంబు

జరుపనున్నారు నేఁడు మా । జాతివారు
తమరు సరసులు రాఁ దగు । సమయ మిదియు.

వ. అనిన విని హేమసుందరుం డట్లయగుఁ గాక యని యామె
వీడ్కొలిపి యిట్లని వితర్కించె.

ఉ. వంతలపాలొనర్చి, నను । బాసిన యాలలితాంగి నెంచి నే
నెంతయుఁ గుందుచుండఁ దన । యింటికి రమ్మని వృద్ధవేశ్య వా
సంతమహోత్సవంబను మి । షన్ ననుఁగోరినయంత నారవా
స్వాంతము చల్లనయ్యెఁ గను । లారఁగఁ జూచెదఁ గామినిఁ గామినిన్.

గీ. విటులు కామించి తుదకు ని । ష్ప్రితము చెడిన
వెఱ్ఱులై మాఱుపేరులఁ । బిలుచుచుందు
రంతమాత్రాన నేమయ్యె । నఖిలజనులఁ
గామియను పేరఁ గామాక్షి । ఘనతఁ గాంచె.

—॥ సంకల్పము ॥—

ఉ. చక్కని చుక్కయంచు సర । సంబులెఱింగిన జాణయంచు నా
జక్కవదోయిసొంపు నెక । సక్కెము లాడెడు చన్నుదోయిఁ బెం
పెక్కిన చానయంచు విటు । లెల్లఱుఁ గామినిఁ గామినెంచి న
ల్దిక్కులఁ జాటుచుందురుగ । దే జగదేకమనోహరాంగిఁ గా.

చ. వలచితి ముద్దులిచ్చి బహు । భంగుల నక్కున గారవించి కో
ర్కెలఁ దుది ముట్టఁ దీర్చి యుల । రించితి నింటికిఁ బెద్దఁ జేసితిన్
గులసతి రోసితిన్ గడకుఁ । గొంపము నింగిన యట్టులిన్ని యున్
దలపఁక కాళ్ళఁ దన్నుకొని । తప్పిచరించు నెగోపి యక్కటా.

ఉ. ఇక్షుశరాసనవ్యథ సహించిమనంబును నిగ్రహింపఁగా
దక్షుఁడెవండు? గోపితలఁ దన్నులతాంగి లభింపకున్న నా
యక్షుయమైన కల్మి కదిరా మదిరాక్షిసరోరుహాక్షి కా
మాక్షిలభించె నాదుకఱవంతయుఁదీరె విచారమేటికిన్.

ఉ. చిన్నదియందకత్తె యని చెప్పుదు రింతకునామెతల్లి ర
మ్మన్నది సంశయింపఁదగు నామగవానికి? నాకులోప మే
మున్నది? తృప్తిదీఱ ధనమున్నది, యాపయిఁ బ్రాయమున్నదే
మున్నది చచ్చినంతఁదనుఁ వుండు నెఱామనువుండు నేభువిన్.

గీ. ఆడఁబోవుతీర్థం బెదురైనయట్లు
వెదకఁబోవుతీగియ కాళ్ళఁ బెనఁగినట్లు
తెలమి గామాక్షి వీక్షింపఁదలఁచినంత
నింటి కేతెంచిపిల్చె నీవృద్ధవేశ్య.

ఉ. కోపముఁ జెందుఁగాక జనకుండు కులాంగనకుండుఁగాక యా
క్షేపకులైనయూధు లడికింతురు గాక కులంబొగిన్ మన
స్తాపముఁ జెందిభీయని దిసంతులుఁ కొట్టినఁ గొట్టుఁగాక; నే
నీపయి విత్తమిచ్చి భరియించెదఁ గామినిమందగామినిన్.

చ. సరసత లేక దేహమున శక్తిరవంతయు లేక కామినీ
సురతసుఖంబులన్ బడయుచొప్పునెఱుంగక జాణలైనసుం
దరులవరించి యేలుకొను ధైర్యము లేక వచింతురక్కటా
పరసతిఁజూడరాదనుచు వారునపుంసకులంచు నెంచెదన్.

ఉ. సంపదఁ బ్రాయము న్మతియుఁ । జక్కదనంబుఁ గలట్టివాఁడ గా
మింపఁగ రాదె? వేశ్యలర । మింపఁగ రాదె? సుఖింపరాదె? నా
పెంపుసహింపలేని యవి । వేకులు లోకులు వీరికేమి? లో
గొంపము నింగినట్లు కడుఁ । గుందెద రన్యులసౌఖ్యవృత్తికిన్.

శా. ఈలోకంబున సౌఖ్య మొందవలెఁ గా । కీజన్మ మింకేల వే
శ్యాలోలుండని లోకులందు రని నే । శంకింతునే? వృద్ధవే
శ్యాలాపంబుల వీనులార విని నే । నాశించితిన్; వేగ మా
బాలారత్నముతో రమింపవలదా । వైద్యాపదేశంబునన్.

వ. ఇట్లు వితర్కించి వసంతోత్సవంబు సందర్శింపనిశ్చయించి ధౌతవస్త్రముల నలంకరించుకొని గృహంబుఁ బాసి శీఘ్రగమనంబున.

—♦ వేశ్యవాటిక ♦—

చం. చనిచని చూచె సుందరుఁడు । సజ్జనదూషితదంభవాటికన్
వనరుహపత్త్రివఘటిత । పంజరబద్ధసుమాస్త్రఘోటికన్
వినయవిలాసవేషయుత । విత్తవధూకులరత్నపేటికన్
జనసుత తేహితత్తహిత । నాట్యకళంకిత వేశ్యవాటికన్.

వ. ఇట్లు వేశ్యవాటికం జూచి యందుఁ బ్రవేశించి,

సీ. తనుఁ జూచి యెలమి లేచినయట్లు నటియించి
యించుకపృథుపృష్ట । మెత్తుదానిఁ
దనుఁ గాంచినంత జార్చినపైట సవరించు
వడువునఁ జనులఁ గేలిడినదానిఁ

దనమోముపీక్షించి । నెనరున్నరావచ్చు
నమసట్లు లోనికి । నరుగుదానిఁ
దనతోన నించుక । చనవున్నచందాన
దరహాసముంజేసి । మురియుదాని

గీ. సుందరుండు పీక్షించి యా।నంద మొంది
వాదిగాక జన్మం బని । నవ్వుకొనుచు
మోసములఁ ద్రిప్పుకొనుచు వి।లాసగతులఁ
జనియె నావసంతోత్సవ।స్థానమునకు

సీ. ధన్వంతరియొవచ్చె । దర్శింపుఁ డనియోర్తె
వాలుఁ జూపులఁ జూచి । వానిఁదెలుప
రతియేడనున్నది । రతినాయకుఁడువచ్చె
మేలుకొండనియోర్తె। మేలమాడ
నాలోకదేవేంద్రుఁ । డీలోకమున కిప్పు
డేతెంచె ననియోర్తె। యింపునింప
నలరంభ నెడబాసి । నలకూబరుఁడువచ్చె
నాశ్చర్యమనియోర్తె । నిశ్చయింప

గీ. నెన్నఁడునురాని వారిపు । డేగుదెంచి
రనుచునోర్తుక సురభిచం।దన మొసంగ
వచ్చిరని వృద్ధవేశ్యయుఁ । బలుకరింప
నతఁడు కూర్చుండె నాసభా।భ్యంతరమున.

చ. జరగెమహోత్సవంబు నర।సప్రియతాప్రతిమానగానసు
స్వరనటనానుకూలవర । వారవధూపదనూపురారవ
స్ఫురితవిటప్రవర్షితవ । సుగ్రహాణాగత చేటికాజనో
చ్చరితమహాప్రసాదజయ।శబ్దవిమోహిత నాకలోకమై.

—♦ వసంతోత్సవము. ♦—

వ. తత్సమయంబునఁ గామాక్షి తన నైపుణ్యముం జూపుతలం
పున నాట్యరంగపురోభాగంబున కేతెంచి,

ఉ. కంగులుదీర్చినట్టిఅవి।కక్ జనుఁదోయి యణంగకుండ ను
ప్పొంగినయట్లునిల్చి జిగి । మోవిని చిల్నగవంకురింపమా
ర్దంగికుఁజేరి యాతనిమృ।దంగము పైఁగరమూనినాలుఁజూ
పుంగవపొంతనుండు విట।పుంగవులంగరఁగింపఁజూచుచున్.

సీ. తళతళ త్తళలీను । జలతారుగాగర
పసిడినిగ్గులనింపు । భ్రాంతిఁగొలుప
నెత్తమ్మిపూవుల।క్రొత్తయుత్తరుతావి
మెయినుండి దిక్కుల । మేలుకొలుప
అవికబిగింపున । ఆపాదకేపారు
చనుఁదోయి పైటలో । గునిసియాడ
విడనాడ కేనాఁడు । వెన్నాడి వ్రేలాడు
కీలుజడంగ్రాలు । పూలుఁ రాల

గీ. ఘుల్లు మని గజ్జెలందెల । గర్వమణఁచి
తాళమానంబులంగూడి । ధ్వనులనీనఁ

బాటకనుకూలముగనుండు । నాటలాడి
కపటవినయాభినయముల । గరిమఁజూపె.

గీ. భళీభళీ బాగుబాగు వహ్వాయటంచు
చాలురా మేలుమేలురా । జాణయనుచు
నౌర యయ్యారె యొయ్యారి । యహానటంచు
సభ్యులెల్లలుఁబొగడిరి । సంతసమున.

శా. గానప్రక్రియకానుకూల్యమగు నాకంఠంబు,విన్నాణమౌ
నానాట్యంబుమనోజ్ఞమౌనభినయం । బాతాళ మామేళమ
త్యానందంబుఘటింపమైమఱచి మోహాంభోధి నోలాడుచుణ్
మానంబూనెను హేమసుందరుఁడుబాహ్యంబోలిని శ్చేష్టుఁడై.

సీ. పెండ్లాడ నని యింట । బీరంబులాడిన
వాఁ డామెనపుడ పెండ్లాడ నెంచె
భార్యఁబాయని యేకపత్నీవ్రతుం డొకఁ
డాజాణమైఁబేవి । నభిరుచించె
సన్యసింతుఁదలంచు । జనుఁ డొకఁడామెతోఁ
బొంపొంది పైసన్యసింపనెంచె
ధనమేటికింక యీతనువేటి కీమోఁ గూ
డెదనంచు నొకలోభి । మొదఁదలంచె

గీ. విత్తహీనుండ ననికుందె । విటుఁడొకండు
జవ్వనమణంగెనని యేడ్చె । సరసుఁడొకఁడు

సమయమూహించెభాషింప । జాణఁడొకఁడు
డెందమేమయ్యెనెఱుఁగఁ డా । సుందరుండు.

చ. అలరులఁ దేనె లూరినటు । లాధనకామిని పాడినట్టి పా
టలవిని పాడినప్పుడు త । డంబడకుండఁగ నాడినట్టి యా
టలఁగనియొక్క జూదరి, యొ । డందఁగఁ డుంగడు మెచ్చి నేఁడు నే
గెలిచినవిత్తమిచ్చెదసు । ఖించెదనంచు విమోహితాత్ముఁడై.

మ. తనపిత్రార్జితవిత్తమున్ సరసుఁడై । ధ్వంసంబుఁ గావించి, ని
ర్ధనియై వేశ్యలపొందికన్ దలఁచుచున్ । రంజిల్లు దేవాంకుఁడా
ధనకాంతామణియాటపాటలకెడం । దన్ మెచ్చి చింతించె, ఛీ
జననం బేటికిఁ బేదనైతినను చున్ । సంభోగవాంఛామతిన్.

చం. పసచెడి పేదవైనయొక । వైశ్యవరుం డపుడా మెఁజూచి సం
తసమున మెచ్చి సారె! తటి । తప్పెగదా యిపుడేమియున్న దీ
యొనపరిసాని నేబ్రదికి । యుండినయప్పుడు చిక్కియున్న నా
మనకమెసంగఁ గూడికల । మాన్యమొసంగనె యంచు నమ్మదిన్.

వ. అత్తరి నా హేమసుందరుండును వ్యామోహితాత్ముండై యమందానందంబు డెందంబునం గ్రిందుకొన నమ్మందయానం జూచి,

మ. భళిరా యియ్యది నాట్యరంగమొ? నవ । స్వర్గంబయౌఁగాక యీ
యలరుంబోణియు మర్త్యకాంతయగునే । యారంభయౌఁగాక కో
యిలయొక్కింతుకయౌఁగాక గలదే । యీ పాటయీయాట; నే
గలిమింగాంచినదానికి స్ఫలముగాఁ । గామార్తిఁ గామించెదన్.

వ. అని యిట్లు తం దూహించి, యమ్మహోత్సవానంతరమునఁ గామాక్షి నివసించు గృహంబున కేగినంత, లోనుండి యావృద్ధవేశ్య వీక్షించి, తనకుమారిం బిల్చి,

ఉ. ఎన్నఁడు రానియీసరసు । లిప్పుడు వచ్చిరి, రూపుఁ దాల్చి సం
పన్నిధి వచ్చె; నీగృహము । పావనమయ్యెను చూడ వేని నీ
కన్నుల పండువయ్యె నని । కమ్రవచోవిభవాభిరామయై
మున్నెదురేగి రంగుగృహ । ముం గనుఁడం చును దెచ్చె లోనికిన్.

ఉ. రండని యాదరించి పలు । రంగులఁ గ్రాలెడు పీఠముందుఁ గూ
ర్చుండఁగ నిచ్చి, పైవినయ । ముట్టిపడన్ దమ రీపురంబునం
దుండియు మా నివేశమెటు । లుండెనొ చూడరు వైద్యవిద్యలో
బండిన వారు, ఖ్యాతిఁ గల । పండితు లీముది లంజెఁ జూతురే.

చం. అనవుడు సుందరుం డదర । హాసము మోమున లోరహింప ని
ట్లని యెను; రాక యుండఁగల । నా? యపుడప్పుడు రాఁదలంచుచుం
దును సమయంబు చిక్కదు; జ । నుల్ నను బాయక యౌషధంబుల
న్గొని చనుచుందు రెట్టులొన । గూడును కాలము మిమ్ముఁ జూడగన్.

చం. పురిఁగల పేదసాదలను । బోఁచుట కై మనయూరి రాజు గా
రిరువది వేల రూప్యముల । నిచ్చిరి మందుల కంచు నందు చేఁ
బరులను జూడఁగన్ గృహము । బాయఁగఁ గాలము చిక్కకుండె నే
ప్పురసున నైన రాఁదలఁచి । వచ్చితి మీసభఁ జూచి మెచ్చితిన్.

— । సుందరుని వికత్థనము. । —

సీ. వైద్యుల మెప్పించి । వైద్యనాథఖ్యాతిఁ
దేజరిల్లితి వంగ । దేశమునను
వరపండితులమించి । వాదించి యోడించి
దీపించితిని యోధ్య । దేశమునను
ధన్వంతరియనంగ । నన్వర్థమగునట్లు
తార్కాణముగనుంటి । దక్షిణమున
వైద్యరాజఖ్యాతి । బహుమానములఁబొంది
సంచరించితిరాజ । సభలయందు
గీ. దృష్టిదీటంగ విత్తమా । ర్జించినాఁడ
వేలకొలదిగ వెచ్చింపఁ । జాలినాఁడ
వైద్యులకు సద్యశంబు శా । శ్వతధనంబు
దానికింగళంక మొదవిన । హానివచ్చు.
గీ. వైద్యులకు జారవృత్తి స్వా । భావమగుట
నించుకంతలోపంబు వీ । క్షించిరేని
కింవదంతులఁ బుట్టించి । కేరుచుండ్రు
లోకులను నమ్మవచ్చునే । కాముకులరయ.

పరదూషణము.

గీ. అనుపూర్విగ రాజవై । ద్యవరులనఁగ
ఘనతకెక్కిన వారింట । జననమొంది

యుంట నధికవిఖ్యాతితో । నొప్పుచుండె
జారుఁడయ్యెను మాధవా । చారియొకఁడు.

ఉ. జారుఁడు దుష్టవర్తనుఁడు । సజ్జనదూషితుఁడైనమాధవా
చారి కొసంగెభూపతిభి । షగ్మణి యన్ బిరుదంబునిప్పురిన్
బౌరులు గౌరవించెదరు । వైద్యమెఱుంగఁడెఱింగినట్లు సం
చారముఁజేయుచుండుజన । సమ్మతి మొందినకారణంబునన్

ఉ. ఆతనివృత్తివేశ్యలగృ । హంబులయం దభివృద్ధిఁగాంచె; వా
క్చాతురిఁజూపు; నౌషధ మొ । సంగఁగఁ జేవయు లేదు దంభవి
ఖ్యాతినిఁబట్టి వైద్యవరుఁ । డంచునుతింతురు పౌరు లింతకున్
హేతువు వేషధారియతఁ । డెన్నఁడుజూడఁడు వైద్యశాస్త్రముల్.

ఉ. పేదలనుండివిత్తము ల । భింపకయుండుట యట్లులుండె; నే
మాదిరి వారలైన నొక । మా రతనింగని పిల్చినంతనే
యేదియొయిచ్చివచ్చు ధన । మేమియుఁగోరఁడు వైద్యరాజమ
ర్యాదనశించె నీపురము । నందున వాతనికారణంబునన్.

గీ. అందుచేఁ జూవె నే నప । ఖ్యాతియనిన
నధికముగ భీతిఁబొంది గృ । హంబుఁబాయ
ననుచు శ్రీరంగసీతుల । నాడుచుండ
వానివీక్షించి యావృద్ధ । పలికెనిట్లు.

శా. మీ రేలిట్లువిచారమొందినమదిన్ । మేమెట్లు దుఃఖింతుమో
వార స్త్రీలిపుడెంద ఱెందఱని నే । భాషింతు లెక్కింతు ? నం

పారస్త్రీలని వారకాంతలనియున్ । శక్యంబె భేదింప? సం
కేరీతిన్ బ్రదుకంగవచ్చు నకటా । యేమందునిక్కాలమున్.

—♦ జారస్త్రీ దూషణము ♦—

సీ. విటులనువంచించి । పెద్దమేడంగట్టె
నడ్డుమీాటి చరించు । నొడ్డెముండ
మన్నింపఁదగినట్లు । మన్నెంబులార్జించె
బహువేషములఁదాల్చి । బలిజలంజె
ఈడిగిలంబడు । వేడుకకాండ్రకు
వగలాడియయ్యె సీడిగలమగువ
అది యదృష్టంబేమొ । యందజీతలఁదన్నె
నిపుడు దూదేకుల । యెమ్మెలాడి
గీ. నాగరత్నాది నూతన । నామములను
బెట్టుకొని వీరలిప్పుడు । పెద్దలైరి
సానులావీరు మాకు స్సై । తానులైరి
సంకరంబయ్యె మాజాతి । స్వచ్ఛమయ్యె.
౦. వెడఁగులఁజూచివీరువల । పించెదరయ్యదియట్లులుండె నె
న్నఁడువినమిట్టివింతఁదమ । నాథులకన్నులదుమ్ముఁగొట్టిమా
పడపుఁ బడంతులేద్చుటకు । బాఁపనసానులు లేచిరింక మా
కడుపులునిండవచ్చునె జ । గన్నుతకీర్తి ఘృణీభిషఙ్మణీ.
సీ. కోమటిజగ్గయ్యఁ । గొంపముంకొనునట్లు,
జోగిఁగావించె ని । యోగిభామ

మగవాండ్రి కియ్యది । తగునె భర్తంబాసి
స్వైరిణియయ్యె వ్యాభిచారినారి
రానివానిదెశప్పు । రతులను మెప్పింపఁ
జాలినజాణ వైష్ణవ వధూటి
వాలుఁజూపులఁజూచి । వలపించుఁ గుసుమాస్త్రి
ఘోటిఁబోలిన వెలనాఁటిజోటి

గీ. అతులబలులను పడిమంది । నైననోర్చు
సాటిలేపట్టి కాసలనాఁటిబోఁటి
విటులగర్వం బణంచు ద్రావిడులపడుచు
సాను లమితక్షుధావ్యధా । గ్లానులైరి.

మ. తొలుతన్దానొకలంజయైవిటులసాత్త్వుక్తోఁ చుటట్లుండెఁగూఁ
తులనల్లుండ్రనుజేరనీయక జనుల్దూషింపఁగా నక్కటా
కులటావృత్తికి హెచ్చరించి ధనముంగొల్లాడు నేవేళ మా
యలమర్మంబులఁబన్నుచుండుఁదగునే యావీధియమ్మన్న కుశ.

గీ. బాఁపనమ్మలు కొంద ఱీపట్టణమునఁ
బగలు సంసారిణులఁబోలి । పలుకుచుండ్రి
సానులంబోలి రాత్రిల । సంచరింతు
రేమనఁగవచ్చు మాయాగ । మిట్టులుండెఁ?

సీ. పగలుముసుఁగూని । పరవితంతువుమాఁఱుఁ
గామినినైమె రాత్రి । గణెముఁగోరుఁ

బగలు శుద్ధవిభూతి ఫాలంబునందీర్చు
రాతిరి ఘనసారభూతిఁ జేర్చుఁ
బగలు రుద్రాక్షంబు లగణితంబుగఁ దాల్చు
వలపూర రాత్రి స్రక్కులనుబోల్చుఁ
బగలు చక్కనిజరీబట్టలం గడుఁదిట్టు
రాతిరి నట్టివస్త్రములఁగట్టుఁ

గీ. బగలు జారిణులంజూచి పరిహసించు
సరససల్లాపముల రాత్రి సంచరించు
విటులవంచించు నీరీతి విధవయోర్తు
ఎల్లిదంబయ్యె మావృత్తి యెట్టు లోర్తు.

గీ. ఎండ రేయెండ నెన్నఁడు నెఱుఁగనట్టి
సతులఁ గూడనంతఃపుర సౌధములకు
విటులు స్త్రీవేషధారులై వెడలుచుండ్రి
మాకు వ్యతిరేకముగనుండు మన్మథుండు.

వ. అనిన విని యక్కపట వైద్యుండు,

చ. సరిసరిచెప్ప కేమి వ్యభిచారగుణం బిల నన్నిజాతులం
దిరవుగ నాటుకొన్నయది యెవ్వరెఱుంగరు దానికేమి
వరసుత నేలుప్రాపకుఁ డెవండనినంతనె సొంపునింపుచు
గరితయనంగఁ గామినిని గ్రక్కున నాదలవం దనత్తఱిః
వృద్ధవేశ్య యిట్లనియె.

గీ. వినుఁడు మీనాక్షి కామాక్షి । యనెడుకూఁతు
లిరువురున్నారు చిన్నది । యీలతాంగి
అకట! మీనాక్షి పెద్దది । యామెయిపుడు
కందువాతె లూతారోగ। కారణమున

గీ. నీతియుఁ గీర్తి ఖ్యాతియుఁ గాన లేవి । జాతులందు
నరయ మాజాతి యతిహీన । మయ్యె నకట
ధనము ముఖ్యంబుగా నెంచు। వనిత కింక
పాపకుల కేమిలోపంబు । వైద్యరాజ.

ఉ. మన్నములం సువర్ణ బహు। మానములం రతనాల పేరులన్
గ్రన్నన నెన్నియైన నొక। రాత్రికిఁ బూటకునొక్కమాటకున్
కన్నెకునిత్తుమంచువిట। కాండు ప్రవదించుచుఁ బోవుచుందురీ
కన్నులఁజన్నులం గరయు। గంబునముట్టివచింతునొట్టుగా.

మ. ధనమా! పావనమింతకున్ దగినవి। ద్వద్వంద్య నేగానియ
న్యనివీక్షింపనుమాటలాడననుచు। న్గూర్చుండెఁగా మాక్షియా
నని కానిమ్మనిమిన్నకుంటి నెవఁడ। య్యాయట్టవాఁ డొక్కనిం
గనసానే? మిముఁబోలువారుగలరే । తొమ్మండలింజెప్పుడీ

సీ. అనవద్యహృద్యగ। ద్యాది పద్యాన్విత
భవ్యకావ్యంబులం । బలుకఁగలదు
గంటుఁగోయిలమూక। దండెత్తి నట్టుల
సరసనంగీతంబు । జరుపఁగలదు

కలవాణి యగువాణి । వలపించుచందాన
నింపుగా వీణవా। యింపఁగలదు
పాణి మున్నట్టుల । రంగులసొంపు ర
హింపఁజిత్రములఁ జి। త్రింపఁగలదు
గీ. లాస్యమున నీమెఁ బోలు చం। ద్రాస్య లేదు
మీరు వీక్షింపలేదె క। న్నార నేఁడు?
చెప్పుటకు సిగ్గుగానుండు । సృష్టియందు
సుదతిఁ బాలింపఁగా నర। సుండు లేఁడు.

వ. అని వచియించి, కామాక్షిం జూచి, మఱియు నావృద్ధ వేశ్య యిట్లనియె.

ఉ. గోలవుగాక నీవు వెల। కోమలివే? నెఱజాణ వౌదువే?
చాలునుచాలు మెచ్చఁదగు। సానివిఁ కమ్మనికప్పురంపుఁదాం
బూల మొసంగ వేమి? చనవుంగొని యించుక పల్క వేమి? నీ
లీలలఁ జూచి వారలు బ। లేయని మెత్తురె? చిత్తమిత్తురే.

క. అనిన విని యక్కామాక్షి.

చ. వలపిగురొత్తసుందరుని। వాలికచూపులఁ జూచి యేమియుం
బలుకక వక్కలన్ సురభి। వస్తుచయంబును సంగ్రహించి లో
నలరుచు నెండిపళ్ళెరము। నందిడి పైఁదెలనాకు లేర్చుచున్
జిలుకలఁ జుట్టుచుండె దన। చేరుపుఁగూరుపు విస్తరిల్లఁగన్.

వ. అట్లు చిలుకలం జుట్టుచు నానెఱజాణ,

ఉ. సొత్తుహరింపఁగా సొగసు జూపుల రెప్పల నప్పళించుచుఁ
జిత్తము పల్లవింప విటశేఖరు మెల్లఁగఁ జూచి నవ్వు; ను
న్మత్తత మోవి నొక్కఁ బలుఁ నాటఁగ విత్తమొసంగినంత మో
మొత్తెదు లంజె కిన్నివగ లేటికి? మూఢుఁడెఱుంగఁ జాలునే.

వ. తత్సమయంబున హేమసుందరుండు వృద్ధవేశ్య కిట్లనియె.

చ. స్థిరముగ నొక్కవాక్యము వచించెద మానము నిండినంత నే
యిరువదియైదు రూప్యములు నిచ్చెద; నాపయి నప్పుడప్పు డా
భరణములిచ్చువాఁడఁ గఱవా తెఱవా గల యాస్తియంతయున్
గరమనురక్తి నిత్తు ననుఁ గాదని యన్యునిఁ జేరకుండినన్.

వ. అనిన విని వృద్ధవేశ్య యిట్లనియె;

ఉ. పొచ్చెము లేని మీ వలపు పొల్లగునే? దయ నేలుకొందు మీ
మెచ్చులకున్న దేవిలువ మీకును మాకును బేరమున్నదే?
ఇచ్చకు వచ్చెనేని ధన మిత్తురు భూముల నిత్తు రింతకే
మిచ్చిన నిచ్చువారె తమ యెన్నిక కెక్కిన ప్రాణకాంతలున్.

సీ. పదివేలు రాబడి వచ్చు మాన్యము లిచ్చె
సరసీరుహాక్షికి శంకరుండు
ఒడలు నిండఁ బసిండి తొడవుల నిడ లేదె
జీవరత్నమునకుఁ జిన్నసెట్టి
ఒక్కరాత్రికిఁ గాదె యొక్కగ్రామం బిచ్చె
మధురవాణికి నాఁడు మాధవుండు

మిన్నందుకొనుగొప్ప మేడఁగట్టింపఁడే
కృష్ణవేణికి జెమ్మి కృష్ణమూర్తి

గీ. వలపులిగురొత్త ముద్దుల వలపుకాండ్రు
ప్రాణకాంతల కేమీయ రాదు చెపుడి ?
మెచ్చులిచ్చి యేమిచ్చిన నిచ్చువారె
వలపులకు వేఁకలకింక విలువగలదె.

చ. అరువదియేండ్లు పైఁబడియె నంతకుఁడుం దఱిచూచుచుండెఁ; నే
సిరువదియేండ్ల దానన యేపుగనుందునె? కల్మియేటి కి
సరసిజనేత్రి మీకిపుడొ సంగతి నెవ్విధి నేలుకొందురో [రుల్.
యెఱుఁగరె వైద్యనాథుఁ బరేంగితముల్ గ్రహియించు నేర్ప

ఉ. మీనతయయున్నఁ జాలునని మేనములోసురరాజ్యమబ్బినీ
పైదలి మీపదాబ్జములఁ బాయకయుండినలోపమున్నె? నా
కేదిసుఖంపగాసమయ మెక్కడనుండి లభించుఁ? గల్మిఁగొం
పోదునె? యక్కటా ముసలి ముండను కాటికిఁ గాళ్ళుచాచితిన్

శా. కోటియొనర్చు మీసుగుణ కోటి మదిక్కని యాశ్రయించునీ
బోఁటియదృష్టమెట్టిదియొ బుద్ధిగ్రహింపఁగనానె? యింతకున్
గూటికిగుడ్డకున్ మఱియుఁ గొంపకు లోపముసంభవింప దే
నాఁటికి నిశ్చయంబు విట నాయకధిక్కృతవిత్తనాయకా.

గీ. నికరమైన ముహూర్తంబు నిశ్చయించి
కన్నెఱికమును బాపి యీ కన్నెమిన్న

నేలకొండు దాని యదృష్ట మెట్టులుండు
నట్లయగుఁగాక చింతింప నన్యమగునె ?.

వ. ఇట్లావృద్ధవేశ్య భాషించు నవసరంబున,

సీ. కెంపులరవలతో సొంపారుకమ్మలు
చెక్కులకాకవింత చెలువమొసఁగఁ
దాంబూలమునఁగొంత డంబుమీఱినమోవి
మందహాసంబున నందమొంద
వగలచే నగలచే వలపించునెమ్మేన
వలిపంపుజలతారు వలువగ్రాల
గబ్బిగుబ్బలయుబ్బు నిబ్బరంబణఁచిన
పైరిణీఅవికెపైఁ బైటజార

గీ. బెళుకుకొనునజాళువా తళుకుకులుక
గరయుగంబున వెండిపళ్ళెరముఁబూని
యందియలమ్రోఁత వింపొందు మందగతిని
యల్లనల్లనఁదరిజేరి యామిటారి

గీ. లేనిలజ్జ నటించుచు లేనినీవి
వగలఁజూపుచు నందిచ్చెఁ బళ్ళెరంబు
నైదుకాసులఁ బడవైచి యావిటుండు
వీడియంబును గైకొనెఁ బెంపలర్ప.

వ. అట్లతండు వీడియంబుఁగైకొని వృద్ధవేశ్యంజూచి, నీవని
నట్లు తగినముహూర్తంబు నిశ్చయించెదు; తన్ముహూర్త

వేళ నీకుమారిం గనకాభరణాలంకృతం జేసి నూటపది యారులం గానుకగా నొసంగెద, మిగిలిన మర్యాదలం గూర్చి నీకుం జెప్పఁగా నేటి కని లేచి నిలువ నావృద్ధవేశ్య యిట్లనియె.

శా. చేతో జాతునిధిక్కరించు జిగితోఁ జెల్వొందుమీమేను; మీ తేతన్మాతురికె? కామినేలఁగలవారీమాటయిట్లుండఁగా లూతారోగనివారణార్థమయి యిల్లున్ గుల్లఁగావించితిన్ మీతోఁ జెప్పకతప్పనేయకటమా మీ నాత్మీఁగాపాడుఁడీ.

చ. అనవుడుసుందరుండువివిధౌషధముల్ గలవెన్నియైననుం గొనఁదగునిట్టి రోగములఁ గోటికి హెచ్చుగబాగుజేసితిఁకా ధనికులుభూమినాయకులు నావరవైద్యమునెన్నుచుందు రే వనయము వేయినూటపది యారులఁగైకొను వైద్యనాథుడన్

క. అని వచించి హేమసుందరుండు తద్గృహంబుఁ బాసిచనియె అనంతర మావేశ్యమాత కామాక్షింజూచి యిట్లనియె.

చ. ఇదివఱ కెందఱెందఱిని యివ్విధి బూమెల మోసపుచ్చినం పదలహరించియుండము; ధూర్తవంబనియాతఁడువిశ్వసించె నీ వదనముఁజూచి నీనటన వైభవముంగనిసాక్షి-సోలిలో నదవదఁజెందె మోహసము దగ్రిత; నేమనవచ్చుఁ గాముని న్

—♦ వృద్ధవేశ్య ప్రగల్భములు. ♦—

ఉ. చెప్పెదనొక్క-మాట విటశేఖరులంగరఁగించునేరుపుం

గుప్పలుగాఁ గడింపవలెఁ గూరిమిఁ జేరిమిఁ జూపి యెమ్మెలన్
జప్పన వీనిలోఁ బఱచి సంపదలన్ హరియింపఁగావలెన్.

గీ. తాళిగట్టినమగఁ డఁటే తలిరుబోణి
వీనితలఁదన్ను సరసులు వేనవేలు
ఇతనివిత్తమే పాటిరో మఱి నెఱింగి
సాగనంపుము వేగమే స్వస్తి జెప్పి.

చ. ఒకనికి ముద్దులిచ్చి, మఱియొక్కనితో సరసంబులాడి, వే
ఱొకనిని కౌఁగిలించి, మఱియొక్కని రమ్మని కన్నుగీటి యిం
కొకనికి స్వస్తిఁ జెప్పి మఱియొక్కనితో రతికేళిఁ దేలి ప్రా
పకుని వరుండఁ బెట్టఁగల వారలతాంగికి లోపముండునే.

ఉ. ఆటవెలందికిం దగిన యందముఁ జందము లేక యుండినన్
బైటకుజార్చు నేర్పు, చను బాతులఁ జూపియుఁ జూపనట్టి స
య్యాటలు మందహాసపరిహాసములున్ నవ్వుఁబువ్వుఁ దేనెఁబో
ల్మాటలుఁ జాలు మా పుటకు మంటులు మాకులు పెక్కు లేటికిన్.

ఉ. ఎమ్మెలు బూమెలుం గలవనేకము లయ్యెవి కానరాని మేల్
సొమ్ములు వారకాంతకుఁ బ్రసూనశరుండు లభింపఁజేసె, నీ
వెమ్మెయి వీని విత్తము గ్రహించి రహింపుము సాగనంపు మో
యమ్మరొ యావనంబు మన యాస్తిగ నమ్ముము నెమ్మనంబునన్.

గీ. యావనం బున్నయప్పుడె యఖిలవిటుల
ప్రాపకముఁ బొంది యార్జింపవలయు ధనము

యౌవనము లేని జీవన । మౌవనంబు
గణిక యొకనితోఁ జేయునే । కాపురంబు.

సీ. వాలుమీలం బోలు । వాలికచూపులఁ
గనినంత నొక్కండు । కడు రహించుఁ
బాడు వెన్నెలనిండ । మెండుగ బకపక
నవ్వినంత నొకండు । ననుపుఁబొందు
ఘుణఘుణన్నూపుర । స్వనము లింపొందఁగఁ
దన్నినంత నొకండు । తనివిఁజెందుఁ
దాంబూలరాగంబు । డంబారనవ్వుచు
నుమిసినంత నొకండు । బ్రమసిపడును

గీ. సరసగోష్ఠికి నొక్కండు । సంతసించు
ముట్టినన్ బాడినన్ జేరి । మూరుకొనినఁ
గసరినన్ గౌఁగిలించిన । నెనఁగుచుండు
నొక్కఁ డొక్కఁడొ చక్కని । చుక్కవింటె
భేదమున్నదె? విటులకు । విటపులకును.

సీ. సోమసుందరుఁ గోరి । కామించి ప్రేమించి
జోగిఁ గావించితి । సుందరాంగి
వాడు స్థానాచార్య । నాచాయకుం ద్రిప్పి
కొంపనమ్మించితిఁ । గోమలాంగి

విశ్వనాథుని మెచ్చి । విశ్వసింపఁగఁ జేసి
చేతి కిచ్చితిఁ జిప్పఁ । జిగురుఁబోఁడి
పద్మనాభున కంక । బాంధవంబును గూర్చి
యిల్లు గట్టించితి । నిందువదన

గీ. ఆవిలాసంబు లారంగు । లాహొరంగు
లాసొబగు లాహంగులా । యాబెడంగు
లహహ యావన్నెలా చిన్నె । లనుపమాంగి
తలఁచుకొన్న నిప్పుడుఁ బుల।కలుజనించు.

వ. నాయనుభవం బెంతయని చెప్పం గలదాన, వీటులు వచ్చు వేళయయ్యె భుజించి సిద్ధంబుగ నుండుమని యావృద్ధ వేశ్య కామాక్షితో లోపలికరిగె అనంతరమున.

ఆశ్వాసాంతము.

మ. హరకోదండవిఖండనా!యతులశౌ।ర్యౌదార్యధీమండనా!
శరపుంఖాంకితకుండలా!నిజయశ।స్సంఛన్నభూమండలా!
వరభక్తాంబుజభాస్కరా!సురనుత।బ్రహ్మర్షిహృత్తస్కరా!
అరిభూనాయకలోకశిక్షక! యహ।ల్యాదేహసంరక్షకా!

మాలిని. మదవదరికులాంతా।క్ష్మాసుతాప్రాణకాంతా
కదనతలకృతాంతా । క్షితిభారుద్వసంతా

పదగమితవనాంతా । భక్తకేళీనిశాంతా
విదితసుగుణవంతా । విస్ఫురత్కీర్తికాంతా.

గద్య. ఇది శ్రీరామచంద్రకరుణాకటాక్ష ప్రసా
దిత సత్కవితాలతా ప్రసూనాయమాన
నవీన ప్రబంధంబైన హేమసుంద
రోపాఖ్యాన గ్రంథంబునం
దుత్తరోదంతమను
ద్వితీయాశ్వాసము.

శ్రీరామచంద్రాయనమః

శుభమస్తు — అవిఘ్నమస్తు

శ్రీహేమసుందరీమాహాత్మ్యము

తృతీయాశ్వాసము.

కం. శ్రీమానినీకుచద్వయ
సీమా! కాశ్మీరపంక । చిహ్నితవక్షా!
కామాదివర్గశిక్షా!
భీమాహవకార్యదక్ష! । పృథివీరక్షా!

గీ. అవధరింపుము నీను నా । మాంకితముగ
నొప్పిదంబుగ నిప్పుడు । చెప్పఁబోవు
నవసుధారసమిళితసూ । నమకరంద
బిందుసందోహమైన న । వీనగాథ.

గీ. అఖిలపామరజన వంచ । నావగుణ ధు
రంధరుండగు నా హేమ । సుందరుండు

సత్వరంబ సువర్ణంబు । సంగ్రహించి
స్వర్ణకారున కిచ్చె నా।భరణవిధికి.

వ. అట్లుతం డాభరణనిమిత్తము కొన్ని దినంబులుగడపి యొక నాఁ డేకాంతమునఁ గూర్చుండి నిజకార్యముంగూర్చి చింతించుచుండు నవసరంబున,

గీ. స్వస్తి; ధనసిద్ధిరస్తు, దీ।ర్ఘాయురస్తు
మంగళానిభవంతు తే । మానినీ వ
శీకరణతంత్రియనుచు నా।శీర్వదించి
వచ్చికూర్చుండె బ్రాహ్మణ।వరుఁడొకండు.

వ. వచ్చినవానిఁ జూచి యాహేమసుందరుం డిట్లనియె;

గీ. ఇంతకాలంబు ననుఁబాసి । చింతఁదక్కి
దివ్యపుణ్యస్థలంబులఁ । దిరిగితిరిగి
వచ్చి వాఁడవు నినుఁజూచి । మెచ్చివాఁడ
మఱచితే నాదుస్నేహంబు । తొల్లెసురేంద్ర.

క. అనవుడువానిఁజూచిహృద।యంబుననించుకసంతసించి, నీ
నెనరునఁగాదెయార్యజన।నిశ్చితపుణ్యనదీనదంబులన్
ఘనులమహామునీంద్రుల జ।గన్నుతదేవతలన్ బురంబులన్
గనుఁగొనినాఁడ నీసదుప।కారము నెమ్మది విస్మరింతునే?

గీ. సఖ్యమును విస్మరింపఁగ । శక్యమగునె?
అరయ సఖ్యంబునకు దూర । మనఁగఁగలదె?

బర్హిమేఘంబులును, పద్మభాస్కరులును
కుముదచంద్రులుమనకు సాక్షులుగనుండ్రు.

వ. అని యిట్లు భూసురుండు వచింప నానని తలయూచి యాహేమసుందరుం డిట్లనియె;

గీ. సరససంగీతసాహిత్యసరిమఁజూడ
సానులందునుగలదు నిశ్చయము సఖుఁడ
నీవు వీక్షింపవైతూర లేవుగనఁక;
వరవసంతోత్సవం బొందు జరగె నిచట.

గీ. నాఁడు కామాక్షి యను వారసారసాక్షి
యాటపాటల నలరించె నఖిలవిటుల
నావిలాసంబు లాహావభావములును
చూడవలెఁగాక చెప్పిన సొగసుచెడదె.

గీ. అహహ కామాక్షి వదనశశాంకలక్ష్మి
అతులమణినూపురారావజితమరాళ
అధరనిర్జితబంధూక; ప్రాణసఖుఁడ
యామెశరదాగమంబన నతిశయిల్లు.

గీ. చక్కఁదన మిట్టిదని చెప్ప శక్యమగునె?
అహహ! సౌందర్యలక్ష్మికి నాలతాంగి
తిలకమగుఁగాక; యారతీదేహమునకు
కాంచనాభరణం బగుఁగాక సఖుఁడ.

గీ. ఎలమి నానాడు దానింటి । కేఁగియుంటిఁ
జెప్పవచ్చునే? నీతోడఁ । జెప్పకేమి?
వలచివలపించి పలుకుల । నలరఁజేసె
వలపు బంగరుబొమ్మ యా । యలరుఁగొమ్మ.

గీ. వీగ్రహించితిఁ జూవె నీ । యింగితంబు
నేనెఱుంగనిసాను లెం । దైనఁగలరె?
వలపులేదను పలుకు ధ్రు । వంబయగును
మోదుగుంబూవులకును రో । పాలఁతులకును.

చం. రసికజనావతంస! మక । రధ్వజశాస్త్రరహస్యవేదివే
యొసపరిలాడినిన్నుఁగని । యుబ్బిళులూరకయూరకుండునిం
పెసఁగవచించువాఁడ నతి । హీనసుఖానుభవ ప్రసక్తి; నేఁ
బసచెడిపేదనై తిఁగద । వారవధూపరిరంభకామినై.

—♦ హితోపదేశము. ♦—

గీ. వారవనితాపరిష్వంగ । వైభవంబు
స్వర్గమనియెంచి కామినై । సంచరించి
చిత్తమిగురొత్త నకట వె । చ్చించినాఁడ
నూర్జితంబైన యమిత పి । తార్జితంబు.

చ. తలఁచినయంత నేయమిత । తాపముఁగూర్చుచుచూచినంత నే
మొలమినిమోసపుచ్చి మతి । హీనునిఁజేయును తాకినంత నే
వలపులఁగుల్కి మోహమను । వారిధిలోఁబడవైచునక్కటా
కులటతపించుఁగాక కుల । కోమలిఁబోలునె? హేమసుందరా!

చం. వదరుదురొక్కవేళ, వల। వంతకుఁ జిక్కి కృశించినట్లు కుం
దుదురొకవేళ, నమ్మకము। దోఁపనటించుదురొక్కవేళ, న
వ్వుదురొకవేళ, లేనివల। పుంబ్రకటించుదురొక్కవేళ, సం
పదలహరింప; భోగినుల। మాయలెఱుంగఁ దఱంబె యేరికిన్

గీ. వారకామినిమన్మధ। వహ్నికీల
కపటరూపేంధనంబునఁ। గ్రాలుచుండు
విటులు యౌవనధనముల। వేల్చివేల్చి
తుదకు జీవచ్ఛవంబులై। బ్రదుకుచుంద్రు.

గీ. విటులు సంతతంబు మిసెను। పీకిగాను
హీనకాముకమృగముల। కినుపబోను
వలపుకాండ్రను వంచించు। వలపుచేను
హానిగలిగించునై తాను। సానిమేను.

గీ. మేలుకాండ్రను వంచించి। యేలుకీలు
భూరిసుఖసంకటంబులు। పుట్టుప్రోలు
కమ్మవిల్తుచౌడోలు, పెద్దమ్మవాలు
ఔర! విలయాలు తో లూడి। నట్టడోలు.

ఉ. చిక్కనపాలుగారు నును। జెక్కులు గా వవినత్తగుల్ల తే
పెక్కనగబ్బిగుబ్బలవి। యేసొరకాయలుగాక, సొంపుపెం
పెక్కనకావిమోవియగు। నే యది యెంగిలిబావిగాక, ఛీ
పొక్కిలికిందనుండు నొక। ...మిక్కిలిపాక నేటికిన్

ఉ. హేయముగా దెచూచియు స । హింపగవచ్చునెవిత్తకామినీ
కాయమునంతలో నిసార । కాయకులన్ వెలచానలూనుచం
దోయికి భేదమేమిఁగల । దో? కపటానలకీలలైన కం
దోయిహారంగురంగులఁగ । నుంగొని వెంగలివైకలంగుదే?

సీ. బుద్ధినాకర్షించు । పూఁతమెఱుంగుల
పైఁడిసలాక్కై । వడిఁదనర్చి
అత్తరుపూఁతతో । నతిరమ్యముగనుండు
కాగితపుగులాబి । కరణిఁగ్రాలి
మెఱసితళుక్కున । మిఱుమిట్లుగొలుపు ప్రా
వృట్కాలచంచల । వితముమెలఁగి
అందమింపొంద నా । నందింపగాఁజేయు
సాయంసమయసంధ్య । సరణిఁదనరి

గీ. పెదవినంటినపూఁదేనె । పెంపునింపి
అతిపవిత్రపాతివ్రత్య । మవనియందు
నెట్లు మూర్తీభవించిన । యట్లు వఱలు
వేశ్యవలచిన మగవాఁడు । వెంగలీఁడు.

సీ. భోగినుల్ కపటాను । రాగసంపాదిత
జీవనల్ ఘోరదు । శ్శీలఖనులు
వైధవ్య మెన్నఁడు । బాధింపకుండ వ
ర్తించువిలాసినుల్ । హ్రీరహితలు

దుష్టచేష్టితముల । దోషంబులేదండ్రు
దుర్నయనిర్ణయ । దుర్నివార
లతులమాయోపాయ । లభిమానశూన్యలు
కరుణావిహీనదు । ష్కామమతులు

గీ. రాజభయమించుకయు లేని । రాజవదన
లట్టివారలఁ గామించి । యాటపాట
లనుచు నామోదముం బొంది । స్వార్జితంబు
చిల్లిగవ్వగ నెంచి వె । చ్చింపఁదగునె?

సీ. హేమసుందరుఁ డౌర! । యెంతటివాఁడయ్యె
ననుచు నోనాడుదు । రఖిలజనులు
ఘనవైద్యుఁడగుఁగాక । కామినీపరతంత్రుఁ
డని యేవగింతురు । గృహస్థులెల్ల
జారుండు కపటవే । షధరుఁడు వంచనా
పరుఁడంచు దూషింతు । ప్రాణసఖులు
సంగబాహ్యుండు స । త్సాంగత్యహీనుండు
నీతిదూరుండండ్రు । జాతివారు
అత్తమామలు ఛీయని । యాదరింప
రాలు దుఃఖించి వెలిచవు । లభిలషించు
బలుకుబడిపోవు వెలలేని । పరువుతోఁ గు
నిల్లు చిల్లిగవ్వయు లేక । గుల్లయగును.

గీ. విషయములనేవగించెడు । విబుధవర్యు
లింద్రియసుఖాభిలాషయే । హీనమందు
రందువారాంగనాసంగ । మాభిలాష
నీచమనుచు నిందింపరే । నీతిపరులు.

గీ. అఖిలశాస్త్రంబు లెఱిఁగిన । యార్యవర్యు
లతివలనునమ్మరాదని । యందురందు
వెలవెలందుల నేమన । వలయు సఖుఁడ
వారల జయింపశక్యమే । బ్రహ్మకైన.

సీ. వలువలిచ్చినయంతఁ । బ్రాణనాయకయంచు
వగలవన్నెలఁజూపి । పలుకరంచు
రూకలిచ్చినయంతఁ । బోకలాడులనిచ్చు
ముచ్చటించుచుముద్దు । లిచ్చుమెచ్చుఁ
గాసులిచ్చినయంతఁ । గామించుబ్రేమించు
దాసురాలనటంచుఁ । దారసించు
సొమ్ములిచ్చినయంత । నెమ్మొలం బ్రకటించు
భోగింపు మనివేగ । కౌఁగిలించు

గీ. వలువ లీకున్న దూషించుఁ । బలువయంచు
రూక లీకున్నఁ బొమ్మని । యీకసించుఁ
గాసు లీకున్న విరసించు । నీసువెంచు
సొమ్ము లీకున్న నుమ్ములఁ । గ్రుమ్మరించు.

గీ. వారకామినీ స్నేహంబు । వలదువలదు
కూర్మిచెలికాఁడవౌట నా । కుఁ బ్రచ్చివాఁడ
నఖిలసుఖసంకటములబ్బు; । ననుభవించి
పలుకుచుంటిని వెలలేని । భాషణముల.

వ. ఈయంశమిట్లుండె; మఱియు నొండురహస్యముగల దాకర్ణింపుము.

గీ. నీచసౌఖ్యానుకూలంబ । గోచరంబు
చంచలంబు; కామాంధకా । రాంచితంబు
జ్ఞానశూన్యంబు దారిద్ర్య । కారణంబు
ద్రోహచింతాన్వితంబు, వ్యా । మోహమనఘ.

మ. జరవ్యాఘ్రింబలె వేచివేచితుదకున్ । సాధించు, బాధించు భీ
కరరోగంబులు శత్రువర్గమువలెన్ । గాయంబు భుజించు, నే
పారిదిన్ బ్రోచినఁగాని యాయువు స్రవిం । చుచ్ఛిన్నభాండాంబువై
పరమార్థంబునుగాక తుచ్ఛసుఖము । ల్వాంఛింతురే సజ్జనుల్.

వ. అనినవిని యవ్వైశికుండు తిరస్కారసహితమందహాసాంచితవదనుండై.

శా. ఈవేదాంతము నీ వెఱుంగుదువుగా । కీనాఁటికెవ్వానికేన్
భావింపందరమౌనె? వేశ్యలకు వి । శ్వాసంబు లేదంచు భా
షావైదగ్ధ్యము మీఱఁ బల్కెదవు వే । శ్యాలోలురై యెందఱో
కైవల్యంబును బొందిరీ వెఱుఁగుదే । ఘ్మదేవతాఖండలా.

—♦ వేశ్యాసమర్థనము ♦—

సీ. మునుదాశకన్యను । మోహించి క్రీడించె
నాపరాశరుఁ డెట్టి । యార్యవరుఁడు?
వేల్పుసానిం జూచి । వెంబడించి రమించెఁ
గౌశికుం డెంతటి । వైశికుండు
సురవేశ్యలం బట్టి । సురత కేళిం దేల
మాందకర్ణియు నెట్టి । మానిచంద్రుఁ?
డానాఁడు వంచించి । యలయహల్యను గూడె;
జంభవైరియు నెట్టి । సజ్జనుండు?

గీ. చంద్రుఁడు మహానుభావుఁ డా । చరితమేల?
దారుకావనభాగవ । తంబులుండ
శివునిఁ గూర్చి కృష్ణుని గూర్చి । చెప్పనేల?
యీరహస్యంబు లెఱుఁగని । వార లెవరు?

ఉ. ఏలఁగ సొత్తు లేక, రమి । యించి సుఖింపఁగ సత్తు లేక ప్రా
ల్మాలినవార లెల్లఁ గృతు । లన్ విరచించిరి నీతు లక్కటా
చాలు; నెఱుంగమే? నిగమ । శర్మకు లోపము గల్గెనే? యజామి
ళుఁడు మోక్ష మొందుటది । మిథ్యయె చెప్పుము బ్రాహ్మణోత్తమా.

వ. అనిన విని యవ్విప్రుం డిట్లనియె.

గీ. కృష్ణునిం బోలి పదివేల । స్త్రీలతోడఁ
దానురతికేళిఁ దేలుట । ధర్మమైన

ద్రౌపదింబోలి యేవుర। తగుల మొంది
తనదు కులకాంతమెలఁగిన । దప్పుగలదె ?

వ. అత్తఱిస్వర్ణాభరణంబులం గొని యేతెంచు స్వర్ణకారుం జూచి, లోనికేగుమని కనుసన్నం దెలియంజేసి, సుందరుం డవ్విప్రవరునితో నిట్లనియె.

గీ. ఎంతలో నెంతవాఁడైతి । విట్టినీతి
యిట్టిపరమార్థచింతయు । నెట్లు గలిగె ?
నీకుచిత్తంబు గ్రహియింప । నిశ్చయించి
వాదులాడితి నిబ్బంగిఁ । బ్రాణసఖుఁడ.

గీ. భోగశాలివినీవు వి।రాగివైతి
వౌనునీవనినట్లు స।ర్వాపదలకు
స్థానమగుఁగాదె? వేశ్యల । సంగమంబు;
సంతసించితి నీదువి।జ్ఞానమునకు.

గీ. మగుడఁ గన్పట్టెదవుగాక । తగినరీతి
నిన్నుఁగొనియాడ నెమ్మది । నిశ్చయించి
నాఁడనని లేచి, లోనికి । నవ్వుకొనుచుఁ
జనియె; నతఁడట్లయాఁగాక । యనుచు వెడలె.

వ. అట్లతండు లోనికేగి, స్వర్ణకారుఁడొసంగిన యాభరణంబుల నొండుకరండంబున రహస్యంబుగఁ బొందికంజేసి యనంతరంబున.

గీ. ఎపుడు సూర్యుండు గ్రుంకు నే । నెపుడుదాని
యింటికేగెద నెప్పుడు । తుంటవిల్తు
గేరి రతిసంగరమున సు । ఖించువాఁడ
ననుచుఁ జింతించుచుండ స । హ్యావసరమున.

చ. కటకట శీతరుక్కిరణ । కాంతికినోపని యీవియోగులు
త్కటమగువాదుచండకర । కాంతికిఁదాళుచురోక్కాయించున
క్కటికముఁ బూనినట్టు దిన । కాంతుఁడు తీవ్రతదక్కి వారుణీ
విటుఁడను వైఖరిన్ జరమ । విధినిఁ దిమ్మరె సానురాగియై.

—— సంధ్యాసమయము ——

చ. అరుణరుచుల్ దిగంతముల । నంతట నెంతయుఁ బ్రజ్వలింప ని
ర్ఝరిఁ గలనీరు రక్తమను । భ్రాంతికిఁ జిక్కుమృగప్రకాండముల్
బిరబిర నేగుదెంచి ప్రతి । బింబితసూర్యునిఁ జూచి సాధ్వస
త్వరితగతిన్ దొలంగినవి । పావకకుండము గాభ్రమించుచున్

వ. "మనపతి వారుణిన్ వలచి । మాంద్యమునన్ స్మృతిఁదప్పి పద్మినీ
వినుననుఁ బాసె" నంచునళి । నీరవవాక్కులఛాయ మున్నప
ద్మిని కెఱిఁగించి ప్రక్కతికిఁ । దెల్పఁగ నేగెననంగ నీడ, తూ[న్.
ర్పున కేగఁ బ్రాకె నెంతయున । భోమణి పశ్చిమదిక్పరుండుగా

గీ. జగతిఁ జక్రివనఖ్యాతి । నంతరించి
కువలయంబును పీడించు । క్రూరుఁ డితఁ
డనుచుస్మితముఖ కుముదిని । యినుని,జూచి
పాడెనాన్ మదబంభర । ధ్వనులెసంగె.

సీ. రాగాతిశయమున ׀ రంజించి మునుమున్న
పూర్వదిశాంగనన్ ׀ ముద్దులాడి
యంతకంతకు మోద ׀ మభివృద్ధిఁబొందంగఁ
బద్మినినలరించి ׀ ప్రజ్వలించి
వరకరంబులఁజాచి ׀ వారకాంతనుపరి
రంభసంభ్రమపరి ׀ శ్రాంతఁజేసి
వైభవం బుడివోవ ׀ వసుహీనుఁడై యంతఁ
జరమాంగనన్ జేరి ׀ సంగమించి
గీ. తనదుసద్గతిచ్యుతి లోనఁ ׀ దలఁచి తుదకు
నకటసత్సంతతిహసించు ׀ ననుచు వెఱచి
యేఁకింగానరాకుండ ׀ నేగె నినుఁడు;
అట్లయగుఁగాదె యమితకా ׀ మాంధకుండు.
చ. వరుణునిమూవటేఁడు మద ׀ వారణదానవారణార్థమై
పఱచినశోణమృచ్ఛయము ׀ వైఖరిసంధ్యరహించినంత భీ
కరమగు దావపావకము ׀ గా మదినెంచిభయంబు పెంపునన్
బరువిడెదిక్కులన్ విధుర ׀ బాధకుఁడోడుగఁజక్రవాకముల్.
చ. జలరుహపత్రసంచయము ׀ చక్కనిశయ్యవిహారభూమియున్
వలపులనీనుపుష్పవన ׀ నాటి శ్రమంబు నివారణంబుగాఁ
గలువలతావితోమలసెఁ ׀ గమ్మనితెమ్మెరయైన నేమి తా
వలచినకాంతుఁబాసి వల ׀ వంతకుఁజిక్కుచక్రవాకి యే
స్థలమునహాయిగా మెలఁగఁ ׀ జాలు;సుఖంపనుపాయముండునే.

చ. రవియనునట్టువుం డపర। రంగముఁ బాసినయంత సంధ్యయన్
యవనిక నెత్తి వేగమె ని। శాహ్వయ లాసికవచ్చి, రిక్కలన్
బువులను జల్లి బంభరస। మూహము పాడఁగఁ జోరసంచయం
బవునని సన్నుతింపఁగ భ। యానకమున్ నటియించె నెంతయున్

చ. స్మరుఁడను నైంద్రజాలికుఁడు। సాంధ్యరుగం బరమంబరంబున
న్బఱచి, మహాంధకారమను। భస్మమునన్ గనుకట్టుకట్టి, బాం
భరకుల నాదబీజయుత । మంత్రములన్ బఠియింప వక్త్రగ
హ్వరమును బాసి పైకెగసి। నట్టిసుమంబులఁ బోలెఁ దారకల్.

—♦ అంధకారము. ♦—

మ. నను రూపంబున మీఱదంచు శివుకం। ఠంబున్ బరీక్షించి, కృ
ష్ణుని చక్కందనమున్ హసించి, హలిమై। సాంపారు వస్త్రంబులం
గని ఛీఛీయని యీసడించి, గిరిజా। గర్వాపహారంబుగా
ఘనమై, సుందరుకీర్తిఁ బోలి చెలఁగెన్ । గాఢాంధకారంబిలన్.

సీ. విజ్ఞాన మనుసూర్య। బింబాస్తమయమున
మహి నాక్రమించిన। మాయయనఁగఁ
దనకాంతు నెమకంగఁ । దలఁచి సంచరియించు
ఛాయాసతీకేశ । జాలమనఁగఁ
బ్రజలు భీతిల్ల భీ। భత్సరౌద్రభయాన
కంబుల వర్షించు । ఘనమనంగ
వంచించి పాలించు । ప్రభువుల పాపంబు
పృథివిపై మూర్తిభ। వించెననఁగ

గీ. వ్యోమసుమవనీదోహద । ధూమమనఁగ
శాకినీఢాకినీభూత । జననియనఁగఁ
గామినీకాముకానంద । కందమనఁగఁ
జటుల గాఢాంధకారంబు । జగతిఁ గ్రమ్మె.

సీ. పల్లవైశ్వర్యమున్ । వారాంగనవిధాన
నంభోజవనలక్ష్మి । నపహరించి
వరగుణవంతునిఁ । బరదేశముం బలె
భృంగంబులను దైన్య । మొనయఁజేసి
ధనకామియై యేలు । కునృపతివైఖరిఁ
బ్రజల నిర్బంధించి । బాధపెట్టి
విపులసంపదాశ్రిఁ । గృపణుని చందాన
జ్ఞానంబు వ్యర్థంబు । గా నొనర్చి

గీ. పృథివి నిమ్నోన్నతంబుల । నెఱుఁగకుండ
సత్పథంబును గ్రహియింపఁ । జాలకుండఁ
గడల వ్యాపించి జృంభించి, । కన్నులున్న
చీకులం జేసె లోకులఁ । జీకువాలు.

—♦ అభిసారికలు. ♦—

ఉ. "అండజయాన యిట్టినిబి । డాంధతమస్విని నేడకేగ దీ
వుండుము భీతి లేదె" యను । నొక్క విటుం గనినవ్వి "నాప్రియుం
డుండుస్థలాంతరంబునకు । నొంటిగఁ బోయెదఁ గాక, పంచబా

ఖుండు మదీయరక్షకజ।నుండయియుండగ భీతియుండునే
మందుఁడ" యంచుఁ బల్కె నభి।సారిక యోర్తుక శారికంబలెన్

చం. దినముఖ వేళఁ గాకిఁ గని । తేకువఁ దప్పి భయంబు పెంపునన్
బనులనుమాని, యాత్మవిభుపైఁ । బడి యట్టినిశీధవేళఁ జం
గునవడి గోడదాటి యవ।గుంఠనయై యుపనాథు నింటికిన్
జని సుఖయించె నొక్క యభి।సారిక కోరిక దీర ధీరయై.

చం. రయగతి నాఁటి రేయి నొక।రామ విటోత్తముఁ గూడఁ గాళికా
లయమున కేఁగి యింకొక వె।లందికి నై చను దెంచు వాఁడె స్వ
ప్రియుఁడని కౌఁగిలించి, రతి।రీతుల కించుక సంశయించి, భ
ర్తయని గ్రహించె, నా సతిస।తండను భార్యగ లోనెఱింగి నీ
పయి నెడఁ బాసియుండమని।బాసయొనర్చిరి దేవిసన్నిధిన్.

సీ. పెండ్లాడ ననూహించి । విత్తమార్జించితి
నావిత్తమంతయు । వ్యర్థమయ్యె
నీబ్రహ్మచర్య మిం।కెంతకాలం బంచు
నెలమి నే తెంచు సా।నింటిదాఁక
నే తెంచి యచ్చోట । నెవనినో వీక్షించి
సమయంబు గాదని । జంకి మెలఁగుఁ
దొలఁగి యింటఁ బరుండఁ । దలఁచు నిద్దుర లేమి
"ననుజూచి నవ్వె నా।వనిత" యనుచు

గీ. నచటికిం బోవు, సాహస। మనుచుఁ దొలఁగు
వెండియును వేశ్యలుండెడి । వీధి కేఁగు

సంకటములుండు ననియెంచు సంచలించు
వలపునగఁగూరి యపు డొక్క బ్రహ్మచారి.

వ. తన్నిశాసమయంబున నాహేమసుందరుండు కామాక్షీ
సుందరముఖచంద్రబింబావలోకన లాలసుండై,

సీ. దర్పణంబునుబూని దర్పకు దర్పమ
ణఁచుఁ జక్కనివాఁడ నంచుఁదలఁచి
ఘనసారమిళిత సుగంధతైలముఁబూసి
కమనీయకాకపక్షములదువ్వి
వలపు నల్దిక్కుల వ్యాపించునట్టుల
మున్మారు పన్నీట ముఖముఁగడిగి
కుంకుమంబునఁగొంత గోరోచనముఁగల్పి
తిలకంబు వేమారు దీర్చిదిద్ది

గీ. మీసముల నత్తరువుపూసి మెఱుఁగువెట్టి
చందనములంది ధౌతవస్త్రములఁదాల్చి
ప్రసవములఁబూని పాలు స్వల్పముగఁద్రావి
యాభరణ పేటికంగొని యరుగుచుండ.

గీ. వానివేషంబుఁజూచి యాభరణపేటిఁ
బట్టుకొని వేగముగఁబోవు వరునిఁజూచి
తండ్రియించుక పసిపట్టి తనయు, యనుచు
నిట్టులనియెను ప్రేమంబు నెట్టుకొనఁగ.

—♦ జనకానునయము ♦—

శా. తండ్రీ! తండ్రిని నీకు, నీప్రథనకాం।తం గూడుటంబుట్టువా
వేండ్రిం బేమనవచ్చు; రో వెలఁదులన్। బ్రేమించువారిట్టు లి
ల్లాండ్రం బాసి యశంబుఁ గోసి కులమ।ర్యాదన్ విసర్జింతురే?
గుండ్రాఁ బోలిన నీదుమానసము నా।కుండ్రిప్పఁగా శక్యమే?

కం. కులకాంత యౌవనంబునఁ
బులుగడిగిన ముత్తియంబు। పోలికనుండన్
వెలకాంతఁ గౌఁగిలింపఁగఁ
దలఁచెదు వైద్యుండవయ్యుఁ। దగునెఁ కుమార.

గీ. విభుఁడవని యెంచి ప్రేమించి। వేచివేచి
విసిగి వేసారి నీభార్య। బెంగవలనఁ
జిక్కిక్షీణించె శల్యావ।శిష్టయయ్యె;
జాలి సుంతయు లేదె? పా।షాణహృదయ.

ఉ. మూఁడుదినంబులయ్యె, సతి। మూల్గుచునుండె, జ్వరంబు హె
చ్చెఁ జే, నాడియు మందగించెనొక। నాఁడును దేనియలొల్కునట్లు
మాటాడవు; తిండిలేక తడి।యారెను నాలుక; జావఁ ద్రావ దే
గోఁడును లేక నీవు ధన।కోమలిఁ గూడి సుఖింపఁ బోయెదే?

కం. కులకాంత యిట్టులుండఁగ
వెలకాంతను విశ్వసించి। వేదురుగొను నీ
తలఁపేమొ నే నెఱుంగను
తలమా; నినుఁ ద్రిప్ప నింద। తలపై కెక్కున్.

ఉ. మంచముఁ బట్టియున్న కుల । మానినిఁ జూడవు లంజెఁ జూచి వే
లంచము లిచ్చి పైఁబడి స । లాములఁ జేసెద విట్టి ఘోరముం
బంచముఁడైనఁ జేయుటకుఁ । బాల్పడఁ డోర! వివేకమిట్టిదే?
కుంచముఁ బాసి పోలఁ గయి । కొన్న విధంబిది చూవె పుత్రకా.

ఉ. ఈదురవస్థ యిట్లు ఘటి । యిల్లెఁ గదా; విధి నేమనందు? మ
ర్యాదనతిక్రమించి ప్రశ । మాభరణంబును వీటిబుచ్చి, నీ
త్యాదిగుణంబులన్ విడిచి । సూటవెలందికి జిక్కితే? నయా
పాదితబుద్ధి సూనశర । వహ్నికి నాశనమయ్యె నక్కటా.

మ. తనయా! నీయవివేకమాపదకు స । త్స్థానంబుగా నుండుఁ నే
పనికిం దొందర యెన్నఁడుం దగదు; సం । భావించి రాఁబోవు మే
లును కీడుం గల లాభనష్టముల నా । లోచించు వానిం దనం
తన తాసంపద కౌఁగిలించుకొను త । థ్యం బేను బోధించితిన్.

కం. వినురా! నాయుపదేశముఁ
గనురా! నీకులపవిత్ర । గౌరవపాత్రా
జనురా! సన్మార్గంబునఁ
మనురా! జనలోకమాన్య । మాన్యంబులతో.

కం. అనరాదుర, కనరాదుర,
వినరాదుర, సానిదాని । పెంపుఁ సొంపుఁ
ఘనరాజ్యవైభవాఢ్యులు
ధనరాములఁ గూడి చెడిరి । తథ్యము పుత్రా.

వ. అనిన విని యాలంపటుండు, రోషకషాయితలోచనుడై భీ
షణభాషణంబుల దూషించి, పెడతలఁగలబుద్ధి నిట్లాడిన
వృద్ధుండవుగాక యనుచు, నింటందిని పరుండఁజాలక నీ
యధికప్రసంగ మేటికనుచు ధిక్కరించి,

శా. ఏ నీమాటలసుంతయున్ విననుఁ; నీవే కాదు బ్రహ్మాదులుం
గానీ, తిట్టినఁదిట్టనీ, కలిమియుం బ్రాణంబులుం బోయినం
బోనీ, చెప్పెదనున్నమాటఁదగ దీమోమోటమేమైననుం
గానీ, నాచిలుకన్ హరారంగు మొలకం గామాక్షిఁ గోల్పోవునే

వ. మఱియు ననేకవిధంబుల నోనాడి, గృహంబుఁబాసి వీధిం
బడి యేగుచు,

కం. అనుమానమేలరతులకుఁ
జనుమా, కామాక్షిపలుకుఁ జక్కని మొగముం
వినుమా, కనుమా, మనమా
మనుమా సౌఖ్యంబులొందు మాసంతతముం.

మ. అనియిట్లాతఁడు కామసంజనితమోహభ్రాంతికిం జిక్కి తం
డ్రినిదూషించుచుస్వార్జితంబుధనమున్ వెచ్చించిభోగించిన్
ననునోనాడునె? చూడలేకకులకాంతారత్న మిప్పట్టునన్
దనువుంబాసినఁబాయుఁగాక ధనమున్నం బెండ్లిగాకుండునే?
మనమా చింతిలనేటికంచ ఁజనియెన్మార్గంబు గుఱ్ఱించుచున్

వ. అంత నక్కామాక్షి యాతనిరాక కెదురుచూచుచుఁ ద
చ్చేటికం జూచి,

ఉ. అక్కట యేటికింత తడవయ్యెనొ? వచ్చెదనంచుఁ జెప్పి, తా
నెక్కడ కేగెనొక్కొ? తన యింటిలతాంగికిఁ జిక్కెనొక్కొ? యిం
కొక్క ధనాంగనన్ వలచెనో? నెఱసంజను బంపెఁ జీర ల
మ్మక్క విచారమేల కనకాభరణంబుల కేగి యుండుఁబో?

వ. అని చింతించుచుండ నవసరంబున నాహేమసుందరుని రా
కఁ గ్రీగంట జూచియుఁ జూడనియట్లు నటించి, యతండు విని
సంతసింపఁ దన చేటికతోఁ బ్రసంగవశమునఁ బలుకుచున్న
ట్టు లిట్లనియె :—

ఉ. సుద్దులకేమి లెమ్ము సరసుం డిటువచ్చినఁ జాలమేలుగా
కద్దిరరాకయున్న విరహాబ్ధిఁ దరింపఁగ శక్యమౌనె? యో
ముద్దియ! నేను నాప్రియుఁడు బొందుగ గూడిన లోపముండునే?
ఎద్దులుబాడియుఁ గలిసి యేగినఁ గొండలదాటుటబ్రమే.

సీ. పూర్ణేందుబింబమై ముద్దులవర్షించు
మోముగా దదిసిరి గేముగాని
వర్ణింపఁబోలదే కర్ణాంతములఁదాకఁ
గనులుగా వవి కాంతిఖనులుగాని
భోగింపవలెఁగాక రాగంబు పెంపొందు
మోవిగా దది తేనెబావిగాని
వలుదగుబ్బలుపొంగఁ బైపడవలెఁగాక
యురముగా దది సౌఖ్యభరముగాని

గీ. ప్రియునివినుతింపశక్యంబె । వినమె మనము
వయసుకోలఁదిని ప్రార్థించు । వన్నె లనఁగ
సిరులకోలఁదిని చెన్నొందుఁ । జిన్నె లనఁగ
పుణ్యముకొలందిల భియించుఁ । బురుషుఁ డనఁగ.

ఉ. వానితనూవిలాసములు । వానియుదారము వానిమీసముల్
వానిమెఱుంగుముంగురులు । వానిమనోహరమందహాసముల్
వానివిశాలనేత్రములు । వానిచొకాటపు వాలుఁజూపులన్
మానిని! కంటివే యితర । మానవులన్ బహుభాష లేటికిన్.

ఉ. ఎన్నఁగరానిమోహమున । నెందఱొ వచ్చిరి వన్నుమెచ్చి రీ
కన్నెతికంబుఁ బాపుటకుఁ । గా వినుమీనవయావనంబు నే
జన్నియగట్టుటెందులకు? । చక్కనియీవిట కానిగామసం
పన్నిధిఁ బోలు వానిబహు । భంగులఁగూడఁగఁ గాదె కోమలీ.

శా. ఆకంజాననుఁ, డావిశాలనయనుం, । డావైశికాగ్రేసరుం,
డాకళ్యాణగుణాధికుండు, సుభగుం । డావైద్యలోకోన్నతుం
డాకాంతానవమన్మథుండుఁ సరసుం । డాసుందరుం డెట్టులో
నాకుందక్కునుగాక, యేసతికినై । నన్ దక్కునే? నెచ్చెలీ.

సీ. కులకాంత యెట్లున్న । వెలకాంతలనుగోరి
సంగమించి సుఖించు । సంగడీఁడు
వలకూబరునిగోరు । వలరంభనైనను
వలపింపఁ జాలిన । వన్నెకాఁడు,

మురిపెంబులనుజూపి । ముద్దుముచ్చటలాడి
భోగింపనేర్చిన । ముద్దులాఁడు,
తనునమ్మికొనియుండు । ధనకాంతఁ దనకాంత
యనియెంచి పాలించు । నందకాఁడు,

గీ. మేలుమేలన రమియించు । మేలువాఁడు,
నన్ను మెప్పించి పోషింప । నున్నవాఁడు,
చాలు నీలీలఁజాలమే । సైఁపఁజాల
నేఁడురాఁడాయెఁ జూడు మే । జాడఁబోయె.

మ. అనియీరీతివచించుకల్కులకున । త్యానందముంజెంది "నేఁ
డనివిం జెందితి నిట్టితర్వాఁగలదే । ధన్యోస్మి, ధన్యోస్మి, యీ
యనురాగంబునకేమిసంగఁగలనో । హామన్మథా" యంచు, న
వ్వనజాతాస్త్రుదలంచుచున్జని, కనె । న్వామాక్షిఁగామాక్షినిన్.

ఉ. ఆతఁడు లోనికింజనిన । యంతనె వంచితముగ్ధమానినీ
వ్రాతకులాభిఘాత, నవ । పల్లవమత్తగజావపాత, మా
నీతవినీతవాక్యనవ । నీత, సమస్తజనాభిభూత, త
న్మాత, విభీతభూత విట । నాథముఖేందుకళాపరిభాతమై.

చం. ఎదురుగ నేఁగుదెంచియుపు । డిప్పుడుమిమ్ముగుఱించిపల్లుచుం
డఁ దమరువచ్చినా రిలదృ । ఢంబుగ నాయువుఁగల్గియుండుఁడీ
పదపరిచారికల్ కుసుమ । బాణపతీకరశారికల్ నవా
భ్యుదయముగాఁగ నేలుకొను । డోరుపు నేరుపునివ్వటిల్లఁగన్.

చం. అని మృదుభక్తిఁబల్కి కన। కాభరణాంబులనొప్పు పేటికం
గొనితనపుత్రికం బిలిచి। కొమ్మని యిచ్చినయంత నామె హ్రీ
వినతముఖాబ్జయైగొనియె; । వేశ్యల కింతటిలజ్జ యొప్పునే
యనిపరిహాసవాక్యముల। నాడిరి తోడిఘనాంగనామణుల్.

ఉ. కన్నెఱికంబు వేర విట। కాండ్రను రండనిచీఁ వారి సం
పన్నిధులన్ హరించి యొక। బాలవలెన్ దలవంచె నిప్డు డీ
కన్నియయంచు బాలికయొ। కర్తుక నెచ్చెలితోడఁ బల్కఁగ
న్నన్ననదల్చెనొక్క నెఱ। జాణమనోహరచంచలాక్షియై.

వ. అంత నాహేమసుందరుండు సుందరదరహాసవదనుండై
కాల మిట్లు వెచ్చింపనేటి కని విళంబమున కోర్వఁజాలక,

సీ. సరిలేనిబంగారు। జలతారుచీరల
ననురాగ మొనరఁ గా। మాక్షి కిచ్చి
పట్టంచుగలచీరఁ। బళ్ళెరంబునఁ బెట్టి
మర్యాదగా వేశ్య। మాత కిచ్చి
మించుమించిరహించు। మీనంచుగలచీర
నత్యాదరమున మీ। నాక్షి కిచ్చి
సింగార మేపారఁ। జెంగావిరంగుచీ
రల సానిముత్తైదు। వులకు నిచ్చి

గీ. మొల్లలుంజాచుచుండఁగఁ। బళ్ళెరమున
నూటపదియాఱులం బెట్టి। మాటనిల్పి

కొంటి, ననిసంతసించుచుఁ । గోర్కెలూఱఁ
దాను గదిలోని కేగిన । తత్క్షణమున.

సీ. కమనీయనూతన।కనకాభరణకాంతి
జలతారుచీరతో । సరసమాడఁ
దాటంకములకాంతి । కాటంకముగఁగ్రాలు
జిగిచెక్కులను చిన్ని।నగవులూఱఁ
దిలకించినన్ మేను।పులకించు నన్నట్లు
తిలకంబువలపించి । వలపు లీన
గుబ్బలిపై నెల్ల।మబ్బుప్రబ్బినరీతి
గబ్బిగుబ్బల ఱైక । గుబ్బతిల్లఁ

గీ. దనదుపదనూపు రారవ।మునకు మెచ్చి
యసమశరునిమౌర్వీనాద । మైక్యమొంద
విత్తకామాక్షి కామాక్షి । బిత్తరించు
నడలఁ గదిలోని కేఁగె నె । న్నడుమువడఁక.

గీ. వృద్ధవేశ్యయు మీనాక్షిఁ । బిల్చి చంద
నాది తాంబూలములనీయ । నానతిచ్చి
లేచియొక కేల వెండిప।ళ్ళెరముఁ బూని
యామె యారీతి సానుల । నాదరించె.

గీ. చెలఁగి ముసిముసినగవులు । చెంగలింప
నప్పుడంతులు గుసగుస।లాడుకొనుచు

వెలఁదికి సదృష్టమిట్లుండ । వలయుననుచు
నేగి రెల్లఱుఁ దమతమ । యిండ్ల కపుడు.

శా. ఆవేళ న్మన హేమసుందరుఁడు కా।మాక్షిన్ విలోకించి "యా
హావక్త్రాంబుజమిట్టిసొంపుఁగలదే । యాకన్నులున్ జన్నులున్
గావా! లక్షలుఁగోటులున్నరుచిభా।గ్యంబబ్బె రా" యంచు, మో
హావేశంబునఁ గౌఁగిలించుకొని భా।ర్యంగూర్చి చింతించునే.

ఉ. ఆనన మెత్తుమత్తగజ।యాన! యొకించుక మోవిపానకం
బానెద నానఁదక్కి నను।నానఁగనిమ్మని చెక్కు గీటి యో
మానిని! నీసుమాన ము ప।మానవిహీనముగాననిమ్ము న
న్నానముఁ జేసి నీకు బహు।మాన మొసంగెదనంచునవ్వుచున్.

శా. శ్రేష్ఠంబంచుమనోహరంబనుచు స।త్సీమంతినీకోటికిన్
బ్రేష్ఠంబంచుఁదలంచి మైమఱపున న్సే।వించుచున్నమ్మధా
నుష్ఠానక్రియ కానుకూల్యమనుచున్ । ముద్దాడెనల్పిష్టబిం
బోష్ఠంబున్ ధనన ష్టదుష్టవిటులో।కోచ్ఛిష్టభూయిష్టమున్.

ఉ. కాయము యౌవనంబుఁగల।కల్మియు శాశ్వతమంచు నెల్లెడన్
హేయముగన్ రతిచ్ఛనతి।హీనమృగంబులఁబోలి యెల్లఱున్
ఛీయనసంచరించి కుల।నీతిఁద్యజించిన తుచ్ఛనాయకీ
నాయకదుశ్చరిత్రరచ।నన్ రతివర్ణన మింపుమీఁపునే?

సీ. రతపాలకమ్ముల । జతఁగూర్చి యిచ్చెదఁ
జెక్కులముద్దిమ్ము । చిగురుబోణి

కట్టు కాసుల పేరుఁ । గట్టించియిచ్చెద
               వైకకట్టునడల్చు । రాజవదన
ఆణిముత్తెము లిచ్చి । నాణెంబుఁగట్టెదఁ
               గుచములానఁగనిమ్ము । కోమలాంగి
ఒడ్డారముడుగుమే । నొడ్డాణమిచ్చెదఁ
               గౌఁగిలింపుము నన్నుఁ । గంబుకంఠి

సీ. కనకకమలంబొసంగెదఁ । గాంచనాంగి
వాడిచూపులఁజూడకు । పద్మనయన
మాటలాడకయుండిన । మధురవాణి
కడకుబ్రిదికియుండుట మిథ్య । గగనమధ్య.

సీ. అనుచుఁ గామాక్షి పైఁబడి । యావిటుండు
తల్పమునఁగూడె స్వల్పసంకల్పబుద్ధి
నర్థసురతక్రియావేళ । నలరుచుండఁ
"దలుపు తలు" పని తమ్ముండు । తలుపుఁదట్టె.

సీ. "ఎవరువా" రని లోనుండి । యేగుదెంచి
"పిలుపులకుమేరలే" దని । తలుపుఁదెఱచి
విటునిగఁ దలంచి పరికించి । వృద్ధవేశ్య
హేమసుందరుఁ డాలింప । నిట్టులనియె.

సం. భళిభళి నీతిలేనిధన । భామలసీమల కేఁగి రవ్వకున్
దలుపులఁదట్టిన ట్లిచటఁ । దట్టితికో? వినుఁడెంతతప్పు; నూ

ఖులవలపించితుచ్ఛముగ । రొక్కముఁ గైకొనుసానియిల్లుగాఁ
దలఁచితిరో తలంపవల । దా? యనినన్ వినియాతఁడిట్లనున్.

గీ. విటుఁడనని లోఁదలంచితి । వేశ్యవగుట
హేమసుందరుతమ్ముండ । నిపుడు వాని
భార్య కవసానసమయంబు । ప్రాప్తమయ్యెఁ
ననిన విని వృద్ధధనకాంత । యతనిఁ జూచి.

చ. భళిభళి హేమసుందరుని । వానిసతిన్ వినియుండమయ్యయీ
పలుకుల నేడ నేర్చితిరొ? । బాగనుచున్ గనుసన్నఁ జేసి లోఁ
గలఁడని; పొందు పొందుతఱి । గాదని నంత నతండు లోగదిం
గల తన సోదరుం బిలిచెఁ । గంఠరవంబు దివంబుఁ దాకఁగన్.

వ. లోనుండి తమ్ముని పిలుపు పాలకించి యా హేమసుందరుండు.
"ఆఁ" యని "వచ్చుచుంటి" నని । "యర్ధరతిన్ రసభంగమయ్యె ఛీ
ఛీ" యని లేచి యావలకు । శీఘ్రగతిన్ జనుదెంచి, "యారనీ
వీమొడ కిట్టివేళ నిపు । డీగతి రాఁబని యేమి? బుద్ధి లే
దేయిసుమంతయైన వచి । యింపు" మనన్ వినియాతఁడిట్లనున్.

చ. వదినెకు వ్యాధిహేతువునఁ । బ్రాణము మీఁదికి వచ్చె, దీనుఁడై
ముదుసలి తండ్రి యేడ్చి పడి । భూమి పయింబడి మూర్ఛఁ బొందె లో
నదవదఁ జెంది యింటఁ గల । యందఱు భీతిలుచుండి రక్కటా
యిది తటియానె? నీదుసుర । తేచ్ఛకుఁ గాలము లేదె చెప్పుమా?

చ. అనవుడు నేవగించి హృద । యంబు ననించుక తల్లడిల్లి, "యీ
ధనవనితాగృహంబునకుఁ । దక్కితినంచు నిజం బెఱింగి, నా

వనితసహింపలేకరస।భంగముఁజేయ నిటుల్ నటించియుం
డు”నవితలంచి యొత్తునిక।నుంగవఁ గోపముదోప నిట్లనున్.

ఉ. వచ్చెదఁగాక; నిక్కముగఁ। బ్రాణముమీఁదికి వచ్చెనేనినీ
యిచ్చకువచ్చునౌషధము।లీయగృహంబునలేవె? యింతకుం
జచ్చినఁజచ్చుఁ బొమ్మని పెఁ।సన్ గదిలోనికిఁబోయెనక్కటా!
యచ్చపలాక్షినప్డు విడ।నాడఁగ నెట్టిఁడునిచ్చగించునే?

వ. అంతవానితమ్ముండు విచారమనస్కుఁడై, యతండు చని
నదెస దృష్టినిగిడ్చి

ఉ. పాడినెఱుంగఁడయ్యెఁగుల।భామినికిన్ జ్వర మెట్టులున్నదో
చూడఁ దలంపఁడయ్యె వెల।జోటికినై వెసఁబోయె, నెట్లుకా
ళ్ళాడెనొ? నమోమయంబుహృద।యంబనియించుకనిల్చిమాటుమా
టాడక యింటికేగె; నక।టా విధిఁదిట్టినఁ దోసముండునే?

వ. అనంతర మాహేమసుందరుండు కామాంధీభూతనేత్రుండై
కులనిందాపాత్రుఁడై.

చ. వలచినవిత్తకాంత నెడ।బాసి కులాంగనఁజూడకున్న జ
చలహృదయంబొకించుక యు।సంగమకేళికినిచ్చగింప దా
స్థలమును బాసియింటికి పె।సంజనఁజాలఁడు కామమోహశృం
ఖలితుఁడుముందునుయ్యి।వెనుకంజనగొయ్యిసుఖంపవచ్చునే?

వ. అంత నక్కామాక్షి వానిచెంతం జేరి.

ఉ. సమ్ముదముండునే? ప్రథమ।సంగమసౌఖ్యమువ్యర్థమయ్యెమీ
తమ్ముని కారణంబున; గ।తంబగుచున్నది కాలమెల్ల, ధై

ర్యమ్ము వహించి వేగ మెసు। మాస్త్రిని మెప్పులఁ గొమ్ము లెమ్మురా
రమ్ము సుఖప్రదమ్మ నియు। రమ్మును గ్రమ్మ చుఁ గాఁగిలించినన్.

ఉ. ఆతఁడు సంతసించు దర। హాసముఖమ్ము సముద్దులాడు, "నే
మే తరుణీమణీ" యనుచు। నేమొ వచింపఁగఁ బోవునంతలోఁ
జేతము తల్లడిల్లఁగ న। చేతనుఁడై "కులకాంతయింట నే
రీతిగ నున్నదో" యని ప్రా। రింబోఁ జింతిలుఁ దేఱిచూచుచున్

సీ. పడఁతి చెంతకుఁ జేరి । పరిహాసములఁ బల్క
నాతఁ డౌదల యెత్తి । యాలకింపఁ
డీరీతిఁ జింతింప । నేటికంచు వచించు
మాటమాటాడక । మానమూనుఁ
దన మోము వీక్షింపఁ । దనువుఁ దట్టి హసించుఁ
జెంతఁ దెల్లఁ బోవు దృ। క్కుల నిగుడ్చు
వేళ లేదని వాని । బిగికౌఁగిటం జేర్చ
నించుకంత హసించి । యేవగించు

గీ. "నిట్లు కాలంబు వెచ్చింప। నేటి" కనుచు
ముద్దులాడుచు వలపించు । సుద్దులాడు
"నాతఁ డేమంటివే" యని । యామెఁ జూచు
మారు మాటాడఁ గమకించు । మైఁ జెమర్చు.

ఉ. "నేరము లేదు నావలన। నీ విటులుండఁగ నేటి" కంచు శృం
గారవికారచేష్టలను । కామిని పైఁబడి "సంగమింపఁగాఁ

గోరిక లేదె" యన్నఁ జాఱుఁగుందన మేమియు లేక వేఁడిని ట్టూరుపుఁబుచ్చి లేచి యతఁడు దూరక దిక్కులఁజూచి మ్రాన్పడుక.

క. వలపించిన నునుజూపులఁ
దిలకించినఁ గౌఁగిలించి । ధృతిలేని మతిక
గలఁగించిన విలపించిన
బుల కించున తాతిపత్రిమఁ । పుంస్త్వముఁ గను నే?

గీ. తమ్ముఁ డేతెంచి సురతమ్ము । వమ్ముఁజేసి
పిడుగుఁబోలిన యువార్త । విడిచి చనియె
భార్యఁ జంపినవాఁ డంచుఁ । బలుకుజనుల
నిందకుఁ డిందికుందునో । డెందమందు.

సీ. మనసారఁ బ్రేమించు । మగనాలిఁ బడఁదన్ని
నోనాఁడు నాఁడు లో । లేనిచింత
దారిద్ర్యబాధతుఁ । దాళఁజాలక గోపి
మాన మమ్మినవాఁడు । లేనిచింత
వలపులఁ బ్రికటించి । వంచించి తనయొడ్డి
సాని యేగినవాఁడు । లేనిచింత
విషమయౌషధ మిచ్చి । వెంకుసాయనిఁ జంపి
లేచి వచ్చినవాఁడు । లేనిచింత

గీ. ముప్పు వాటిల్లు నని నీతిఁ । జెప్పి తండ్రి
క్లేశమొందుటకైనను । లేనిచింత

యిప్పు డేటికిఁ గల్గెనో । యించుకంత
యెఱుఁగశక్యంబె? మన కేటి । కింతవంత.

సీ. అతివపైఁ బడినంత । నభ్యాసవశమున
జబ్బు జబ్బుగ గబ్బి । గుబ్బలానుఁ
బరితాపముం బాపఁ । బణఁతి ముద్దాడిన
జిహ్వేంద్రియము మోవిఁ । జేరఁగోరు
వెలకాంత పరిహాస । ములఁ బల్కు నవ్వేంప
నతియత్నమున నవ్వి । యాలకించుఁ
గాంత్శేతకేళిడకుఁ । గాంతె హెచ్చరికింప
గట్టంబుపై నామెఁ । గౌఁగిలించుఁ

గీ. గక్కుటితిఁజూపి యంతలోఁ । గలఁతఁజెందు
నుస్సురని లేచి వేడి ని । ట్టూర్పుఁబుచ్చు
మనసుతునిసిన నెంతటి । మానవుండు
రక్తిఁ గాంచునె వెండియు । రతిఁ బెనంగ.

వ. అంత,

సీ. బహుళాంధకారోగ్ర । ఫణిఫణాగ్రములందు
రాజిల్లు నాయక । రత్నమనఁగఁ
బాలోమినిదిగ్రించు । భర్మహర్మ్యమ్మునఁ
గ్రాలువిద్యుద్దీప । కళికయనఁగ
జారచోరులకు సం । జ్ఞాసూచకంబుగ
సముదయపూరుషుఁ డూఁదు । శంఖమనఁగ

గగనసంగ్రామ రంగస్థోమ చీనరుం
దోర్విజృంభణవచ్చు దొరయనంగ

గీ. ఉదయదిక్కాంతయును నరు నొసంగఁగూర్చు
స్వచ్ఛసంఫుల్లమల్లికాగుచ్ఛమనఁగఁ
బొడమెఁ దూర్పునఁ గాముకు లడలిపోక
వెలుఁగులకు నిక్కయగు నొక్క వేఁగుఁజుక్క.

గీ. ప్రాచినప్పుడు నవసాంధ్య రక్తకాంతి
వెలువడిన యంత రాజిల్లె వేఁగుఁజుక్క
యినసభాగతోమఃకాల ధనలతాంగి
ముక్కునధరించు ముక్కెర ముత్యమనఁగ.

ఉ. "గాయకులార మేల్కొనుఁడు గానకళాభ్యసనార్థమై గవా
నాయకులార లెండిఁక పునారతికిన్ నిమిరింపుఁ డింకభూ
నాయకులార" యంచుఁ దమ జ్ఞానముఁ దెల్పినరీతిఁ 'గుక్కురో
కో' యని కోళ్లుకూసినవి కొండలఁ బల్లెలఁ బట్టణంబులన్.

ఉ. మానివరుండొకండు మతిమంతుఁడు కుక్కుటభుగ్నకంఠని
స్వానము నాలకించి నదిస్నానముఁ జేయఁదలంచి లేచి చం
ద్రానన భార్యఁ జూచి "యపురా" యని వెండియుఁ గౌఁగిలించె న
జ్ఞానమొ మోహమో యమరనాధుని మోసములోఁ దలంచెనో

చం. తనసఖి తామ్రచూడరవితంబును వీనుల నాలకించి మే
ల్కనిమును పూర్వదిఙ్ముఖముఁ గాంచిగవాక్షమునుండి వీథులన్

గని తటిమించెనంచు వడఁగాళ్లు తడంబడ నేఁగుచుండఁగన్
గనుఁగొని కాఁగిలించెఁ దమకంబున నొక్క గృహస్థుఁ డత్తఱిన్.

మ. ఒకస్వైరాంగన తృప్తిఁ దీఱ నుపరత్యుత్సాహమందుండఁగాఁ
గృకవాకుధ్వని యాలకించి సురతక్రీడన్ విసర్జించి లో
"సకటా రాత్రి గతించెనే" యనుచుఁ బూర్వాశన్ విలోకించి కా
ముకునిం గాఁగిటఁ గ్రుచ్చి గ్రుచ్చి శయనంబున్ బాసె శీఘ్రంబుగన్.

గీ. వాగసతిఁ జూడ దినరాజు వచ్చెననుచు
సమయపురుషుండు ప్రాక్సభాస్థానమునను
పఱచినట్టి కెంబట్టుతివాసియనఁగఁ
బ్రాచిదీపించె నవసాంధ్యరక్తకాంతి.

గీ. పురుషకారంబు లేని భూవరునిఁ బోలి
ఋక్షములకాంతి క్షీణించె నించుకంత
యెక్కడెక్కడ నొక్కొక్క చుక్కగాని లేఁ
గలియుగంబున సుజనుల పొలుపుఁ దెలుప.

సీ. ఆర్యులనెడఁ బాయు నజ్ఞానులనఁగను
గకుబంతములను జీకటులు తొలఁగె
నర్థకాంతంగూడు యతితేజముం బోలి
యఖిలదీపనికాయ మంతరించె
జనపతిమానిత జనముఖంబులరీతిఁ
గుందంబు లెల్లెడఁ గొమరుమిగిలె

నిబిడద్రుమంబులు । నిబిడగర్భిణులట్లు
పాండువర్ణంబున, । బరిఢవిల్లె.

గీ. నల్పముగఁగూసె రాజస । భాంతరమునఁ
బరిచయములేని కవిభాతిఁ । బరభృతంబు
వరతపశ్చాలిహృదయంబు । సరణి నపుడు
గగనవీథి నిర్మలకాంతిఁ । గ్రాలుచుండె.

సీ. వరపల్లవవ్రాత । పరిచయంబున ఫుల్ల
కుసుమాసవంబును । గ్రోలిక్రోలి
క్షితిజగర్త్పాణుఁడన । గీర్తిసంపాదించి
దిక్కులనల్లెడఁ । దిరిగితిరిగి
పురవీథులందారి । వరగవాక్షంబులఁ
జొరనిచందానఁ । జొచ్చిచొచ్చి
రాత్రినిర్భయముగ । రాజప్రియాంగనన్
గుముదినిఁ బుష్పిణిం । గూడికూడి.

గీ. సరసులంజేరి పంకజ । సౌరభమున
నలరి సంతతగమన ప్ర । యాసమునకు
నలసి నొలసెనోయిపుడు మం । దానిలుండు
మందగతిఁబూనె మనుజు లా । నంద మొంద.

గీ. వింగినక్షత్రకాంతి । క్షీణించినంతఁ
దన । లిమివోయెనని నిశా । తరుణి సకల

విహగకృతరుతచ్ఛలమున । వెక్కి వెక్కి
వసుధ నెల్లెడఁ దుహిన బాష్పములవిడిచె.

మ. జడలన్ జుట్టినపుష్పహారములువిస్రస్తంబులై యూడఁగాఁ
బొడిసున్నంబునుబోలిచందనము సంభోగశ్రమాంగంబులన్
నడలన్ బైటలఁజార్చుచున్నరసులన్ నవ్వించుచున్నవ్వుచుం
జడయానంబుల నేఁగుచుండిరిసగస్నానార్థ మర్థాంగనల్.

—♦ సూర్యోదయము ♦—

గీ. గగనస్థనక్షత్రగణతండులంబుల
మిక్కుటంబుగ మెక్కు । కుక్కుటంబు
స్ఫురదిందుమండల । జ్యోత్స్నాగ్నితప్త ప
ద్మోద్యానవనవసంతోదయంబు
సక్రమపక్రియం । జక్రవాకములకు
ననురాగముం గూర్చు । నౌషధంబు
భూరిరాగావృత । పూర్వదిక్కామినీ
కుచకుంభవిన్యస్త । కుంకుమంబు

గీ. అంధకారకాంతార దావానలంబు
కమలదళబద్ధ భృంగమోక్షప్రదంబు
ప్రాచినుదయించి దీపించె । వారసతికి
మండనంబుగ మార్తాండమండలంబు.

గీ. కమలపత్రవిశాల నేత్రములఁజూచి
కరములంజాచి బిగియారఁ । గౌఁగిలించి

మున్ను ఘటమానకుచకోక | ములస్పృశించి
యరుణబింబాధరామృతం | బానియాని
వారసతిఁగూడి సుఖయించె | భాస్కరుండు.

ఉ. అరుణముఖప్రతాపరుచు | లంతటఁ జిమ్ముచుఁ దోఁచినట్టియా
వారిఁ యుదయాద్రిసీమపంబి | డాంధతమఃకరికుంభమున్ గరో
త్కరనఖరంబులన్ దునుమఁగా భువిరక్తముతోఁచుముత్యముల్
తారఁగెనసంగనాతపము | తోఁడరహించెఁదుషారబిందువుల్

అనంతర మాహేమసుందరుండు ప్రాంచినలంకరించిన మా
ర్తాండబింబావలోకనంబునఁ దల్లడిల్లి కామాక్షిం గౌఁగిలిం
చుకొని, మగుడవచ్చెదం గాకయని వచించి,

వేళ యతిక్రమించెఁ బుర | వీథులనందఱు హెచ్చె, నార! యే
లీలగృహంబుఁజేరవలెఁ? | గేళమునన్ మతిఁదప్పెఁదండ్రి; యి
ల్లాలెటులున్నదో; యకట | ప్రాణము మీఁదికివచ్చె నేమొ? నే
జాలమొనర్ప రాదనుచు | జంకుచు నింటికి నేగె నెవ్వఁడిన్.

ఎటులో కామాక్షిఁ బాసి, త | ద్గృహమునుండి
యతఁడు పురవీథులంబడి | యరుగుచుండ
నెల్లఱుంజూచి ఛీ యని | యేవగించి
"ఇంతవాఁడయ్యె నే" యని | యెంచి రపుడు.

పువ్విలుకానితూపులకు, మోహితుఁడై సదసద్వివేకమున్
దవ్వుగఁబాసి, వైద్యమను | దంభమునన్ ధనయావనంబులన్

గ్రొవ్వి, కులాంగనన్ విడిచి । కొంకక సొమ్ములఁ బెట్టియూఱకే
అవ్వరకుఁ బాత్రుఁడయ్యె ధన । రామనుగూడి సుఖింపఁజాలెనే?

గీ. ఆతఁ డారీతి నాత్మగృ । హంబుఁ జొచ్చి
శోకవిహ్వల చిత్తులై । సొలియేడ్చు
వారలంజూచి తండ్రియ । వస్థఁ జూచి
చచ్చిపడియున్న యిల్లాలి । సరణిఁ జూచి.

గీ. భోరు మని యేడ్చి యక్కట! యం । భోరుహాక్షి
నన్ను విడవాడె నకట రా । నున్నచావు
రాకయుండునె? యెట్టిదు । ర్గతి ఘటిల్లె
దైవమా యంచు దుఃఖమం । తయు నటించె.

మ. కడుపుం గానుపులేక యున్నఁదగు సౌ । ఖ్యంబేమియున్లేక యా
న్నడువారోగ్యము లేక చూడనగలు । న్నాణెంబులున్లేక, రాఁ
బడి రోతొత్తులకిచ్చి మెచ్చుచు గనిన్ । బ్రార్థించి దుఃఖించి యి
ప్పుడు ప్రాణంబులఁ బాసె నమ్మగువయా । మూర్ఖుండు చింతించు నే.

సీ. పేర్మింపకుండినఁ । బెడ్లాడినందుకే
నాడైనఁగూడి ము । ద్దాడె నొక్కొ?
అనురాగ మెట్లున్న । నాకుపోకల కంచు
నొకనాఁడు రూకైన । నొసఁగ నొక్కొ?
వెలకాంతఁగూడెఁబో । కులకాంత యనియైన
నరసి నోరారమా । టాడె నొక్కొ?

వలపెంతలేకున్న | జ్వరపీడితగు భార్య
నెప్పుడైనఁజూచి మం|దిచ్చెనొక్కొ ?

గీ. నరసుఁ దగుఁగాక యవసాన|సమయమునకుఁ
దమ్ముఁ జేతెంచినన్ జూడఁ|దలఁచె నొక్కొ
లోకు లేమందురోయను | శోకమొందు
దక్క తదితరదుఃఖ మా|తనికిఁ గలదె ?.

వ. అట్లుతండు లేనిదుఃఖము నభినయించి భార్యకు దహనసం
స్కారాదిక్రియల నిర్వర్తించి,

సీ. బ్రదికియుండినవేళ | భార్య కీయకయున్న
వలువల ముత్తైదు|వులకు నిచ్చెఁ
గాసైననొకనాడు | కాంత కీయకయున్న
నేడు దక్షిణల సం|తృప్తిఁబఱచె
భుజియించెనో లేదో | పొలఁతిఁజూడకయున్న
తమ్మసురెండ్రిలకు భో|జనముఁబెట్టె
నా లంచుఁ బ్రేమించి | యాదరింపకయున్న
నాత్మబంధువుల నే|డాదరించె

గీ. నగ్నిసాక్షిగఁ దాను పెం|డ్లాడినట్టి
భార్యదురవస్థకుఁ గాఁడు | వగవకున్న
బంధువులు పరామర్శకు | వచ్చినంత
బోరుమని వెక్కివెక్కి నే|డేడువెట్టె.

వ. అనంతరమా హేమసుందరుండు భార్య మరణించినందుకు సంతయుఁ జింతింపక మీఁదుమిక్కిలి మచ్చమాసెనని యమితానందకందళితస్వాంతుండై, యథేచ్ఛసుఖంబులం గామాక్షిఁగూడి విహరించుచు, నామెయింటికివచ్చుచుం బోవుచు నపూర్వవామంబులఁ బెట్టి యౌషధంబులం గల్పించి విక్రయించు చు, నమితవిత్తంబుఁ బ్రజలవంచించి యార్జించుచుఁ గులమర్యాదల విసర్జించుచు నెల్లర నీసడించుచు స్వాతిశయంబున సంచరించుచుండె నంత.

—♦ గ్రీష్మము ♦—

సీ. చారవాతవిభీత । సర్వజీవవ్రాత
సంచారరహిత నిర్జనపథంబు
చండరుజ్మార్తాండ । మండలాతపతప్త
సత్వస్వవావృతా । శాతటంబు
క్లుప్తవల్మీకాంత । సుప్తాహినిశ్వాన
దీప్తాగ్నితప్త పృథ్వీరుహాంబు
పంకావశిష్ట పల్వలమధ్యవాసకృ
ద్భికరసూకరీ । సూకరంబు
గీ. కాసరీకాసరోత్క్షిప్త । కర్దమంబు
ఖగసమాశ్రితసకల వృక్షవ్రజంబు
ఉష్ణకరతప్తకూపజలోష్మమైన
గ్రీష్మమే తెంచె జనలోకభీష్మమగుచు.

సీ. తనదుకాయచ్ఛాయఁ । గనుఁగొని మహిషంబు
పంకంబుగా నెంచి । పందుకొనియె
భూరిగుంజాపుంజ । ముం జూచి కాకంబు
రక్తపూరంబని । భ్రాంతిఁ జెందె
ఛాయలవీక్షించి । జలముగా భావించి
శునకంబు పైఁబడి । సోలుచుండె
సంతాపముంబొంది । సర్పంబు గజతుండ
ముం జొచ్చి వల్మీక । ముగఁ దలంచె

గీ. ఛాయ, సతిఁబోలి పాదంబుఁ । బాయకుండె
ఖలుని దుర్వచనంబుల । పొలుపు వింపి
యుసకరంబులు ప్రాణుల । యేపణంచి
చెప్పనొప్పెనె? నిప్పుల । నుప్పుచుండె.

గీ. సకలవిరహులు దీర్ఘ ని । శ్వాసమునఁగ
వీథులను వేడిగాడుపు । వీచుచుండెఁ
బాకుటాకులరాలిచి । పాదపంబు
వనమునఁ దపించె పరదిగం । బరుని బోలి.

గీ. ఛాయవిరహిణిఁ బోలి కృ । శత్వమొందెఁ
బిశునమానసమట్లు త । పించె జలము
కృపణునైశ్వర్యముంబోలి । వృద్ధిఁ బొందె
నర్థగుల ఘోర దుర్దా హ । మవనియందు.

గీ. ఉగ్రసూర్యాంశువుల వేడి । కోడి లేడి
యక్కటా హీనవృత్తంబు । నాశ్రయించెఁ
దనదు భాగ్యపరిక్షీణ । దశ దలంచి
సాధువొక నీచునిం జేయు । చందమునను.

చ హరహరులున్ని దాఘసమ । యంబునఁ గోడి, తుషారభూమిభృ
త్సరిదధినాధులందుఁ దమ । చానలఁ గూడి సుఖించుచుండఁ దు
స్తరపరితాపముల్ స్వరహ । తాపము నోర్తుమె యంచుఁ బచ్చక
ప్పూరముఁ గలట్టి చందనముఁ । బూసి సుమంబులఁ దాల్చి కుర్వ
టుల్ బిరబిర సంచరింపఁ దల । పెట్టిరి పుచ్ఛమ రేయి నెల్లెడన్.

గీ. విటులు కొందఱు వేశ్యల । వీధులందు
సంచరించుచుఁ గామాక్షి । సదనమునకు
సుందరుఁడు లేని సమయంబుఁ । జూచి జొచ్చి
సరసగతిఁ జేరి రామెను । సురతమునకు.

వ. అంత నక్కామాక్షియు,

చ. ధనముఁ బరిగ్రహించి సుర । తంబున వారలకోర్కెఁ దీర్చనె
మ్మనమున నిశ్చయించి, యను । మానవశంబున భీతి పెంపునన్
దనదు మనోహరుండు దఱిఁ । దప్పక వచ్చునో యంచు నెంచి
పొం డనుచు నిరాకరించిన మ । దాతిశయంబున వారలెల్ల ఱుం
చ.కినుక వహించి "మచ్చుఁ బరి । కింపవొ? విత్తము సంగినంత, యౌ
వనమును విక్రయించి విట । వర్యులఁ గూడెదు తొత్తువయ్యు బొం

డనుచు నిరాకరించెదిది । యామరి యాదః? భవచ్ఛరీరముఁ
దని మెదవటా నెలంజ" యనె । సమ్ముఖ బిల్లుఁడవో వమోహుచున్
చ. "ధనముఁ బరిగ్రహించి సుర । తమ్ముఁ బమమ్ముఁ సుఖింపనిమ్ముఁ బిఁ
దనుమక యేలుఁ గొందు" మనె । దూఱుచుఁ గట్టు సడల్చి రొక్కఁడా
వనితనుఁ గౌఁగిలించి బల । వంతముగన్ రతి కుద్యమించినం
తనె చనుదెంచి సుందరుఁడు । తద్దురవస్థ చూచి మాన్పెడిన్.

గీ. మాన్పడినవాని వీక్షించి । మండిపడుచు
విటులు గుమికూడి దుమ్ముల । విఱుఁగఁ గొట్టి
రంత నాతండు దైవమా । యనుచు నఱచి
చతికిలంబడి యెంతయు సంచలించె.

గీ. అతని యాక్రందనధ్వని । యాలకించి
యిరుగుపొరుగులఁ గలవార । లరుఁగుదెంచి
వాత్తుహత్తని బెదరించి । రంత విటులు
వెఱచి పఱచిరి దిక్కుల । వెదకికొనుచు.

వ. అంత నా హేమసుందరుఁడు బ్రిదుకుజీవుఁడ యనుచు మె
ల్లగ లేచి, యొల్లఱం జూచి లజ్జించి, వెండియు ధైర్యము
వహించి.

గీ. "నారహాస్య మెఱుంగని । వారు గలరె?
ఇంక యూఱక లజ్జింప । నేటి" కనుచు
వాఁటినుండియు భయము సం । తయును లేక
వెలవెలందిని దనయింటఁ । బెట్టుకొనియె.

వ. ఇట్లు కామాక్షి నింటఁ బెట్టుకొని యథేచ్ఛాసుఖంబుల సం
చరించుచు.

సీ. "అర్థంబు లేదయ్యెఁ । దీర్థయాత్రలి"కంచుఁ
దనివిఁ బొందని దాని । తల్లికొఱకుఁ
"గట్టుబట్టయు లేదు । కఱవు తీఱదె"యంచు
వాదులాడెడు దాని । సోదరునకుఁ
"గూటికిఁ గఱవయ్యె । గొప్పపాపక"మంచు
వెక్కిరించెడు దాని । యక్కకొఱకు
"నెంతవాఁ డనుకొంటి । నేమి లే" దని వాని
వాసి రోసిన దాని । దాసికొఱకు

గీ. సన్నగారంచుఁ ద్యాగంబు । సున్న యంచు
వావులం గల్పుకొను దాని । వదినకొఱకు
నున్న దనియు లేదనియు లో । నెన్నకుండ
కలిమియంతయు వెచ్చించెఁ । దెలివిఁ దక్కి.

గీ. వలువ లనుచు నలంకార । ములకు ననుచు
సొత్తుఁ గామాక్షి సంగ్రహిం । చుటయుఁ గాక
దొంగతనముగ గృహమును । దోచుకొనియె
నప్పులకుఁ జిక్కె నాతని । యార్జితంబు.

గీ. తమ్ముఁ డొకవిత్తకాంతను । దగులుకొనియెఁ
దాఁగుఁబోతయ్యెఁ బినతండ్రి । తగవుమాలి

తండ్రి దుఃఖించి యేడకో । తలఁగిచనియె
వానిదురవస్థ వర్ణింప । వశమె మనకు.

గీ. వంచకుం డంచు నజ్ఞాన । వైద్యుఁ డనుచు
శాస్త్ర మెఱుఁగనివాఁ డంచు । జారుఁ డంచు
జను లెఱింగినయంతనే । సన్నగిల్లె
నంతకంతకు నచ్చోట । నతనివృత్తి.

గీ. తనదుగృహలక్ష్మి పరలోక । మునకు నేగ
నకట పెద్దమ్మఁ బోలిన । యర్ధకాంత
యింటి కేతెంచె నైశ్వర్య । మెట్టు లుండుఁ?
గడకుఁ గడతేఱకుండునే । కపటవృత్తి.

ఉ. మాన్యములెల్ల నప్పులకు । మాటువడెన్ గలలోనికల్మి నా
ధాన్యము సన్నగిల్లె, జల । తారుగలట్టిదుకూలవస్త్రముల్
శూన్యములయ్యె నిల్లుగను । సొంపుచెడన్ గులమేవగింపఁగన్
దైన్యమునన్ గృశించె మతిఁ । దప్పి చరింపఁగఁ జొచ్చెనల్లెడన్.

మ. మడిమాటందలపెట్టరాదు తొలఁగెన్ । మాగాణియే గానికిన్
దడవోటన్ గడువడ్డియున్ బెరుగుటన్ । దాకట్టువాకట్టుగా
బడివమ్మయ్యెఁ గ్రమక్రమముగా । వస్త్వంబు క్షీణించె, రాఁ
బడి కాసైనను లేదు తుట్టతుదకున్ । బాధించెఁ గామాతియున్.

ఉ. దైవభయంబుఁ దక్కె భుజ । దర్పము విత్తము విశ్వసించి, స
త్తోక్కవిదులన్ జనోత్తములఁ । గుత్సితులంచుఁ దృణీకరించిదు

ర్భావనలఁ మదించిధన। భామఁ బ్రాపకుఁడై "వినాశ కా
లే విపరీతబుద్ధి" యను। లీలఁ జరించిన లక్ష్మి నిల్చునే?

వ. ఇట్లు కొంతకాలంబు గడచిన యనంతరమున,

ఉ. తామము దక్కియుంటఁ గన। కం బొకయించుకయుఁ లభింప దీ
లేమికిఁ దోడు వృత్తియు ఫ। లింపక పాడయె నన్యవిత్తకాం
తామయభక్తి తాత్ముఁడని। యాతసవీడొక్కనె నామదేభ రా
డ్గామిని నీతిలేసిధన। కామిని కామి మఱొక్క కామినై.

గీ. తైలమంతయు క్షీణించు। దనుక వ్యాఖ్య
వ్రాయఁదగు నన్న పండిత। న్యాయమెంచి
యాతని యైశ్వర్య మంతయు। ననుభవించి
యన్యునిం జేరి సుఖియించె। నాలతాంగి.

వ. భార్య మరణించుటకుం దోడు తావలచిన యక్కామాక్షి యన్యవిటసమాకర్షితచిత్తయగుటకు మిక్కిలి చింతించి, దారిద్ర్యభారవహనక్లేశంబునఁ దల్లడిల్లి పరితాపంబునఁ దపియించుచుండ,

— వర్షాకాలము —

శా. హర్షం బెట్లగు? హంసధర్షమయి, చి। త్తాకర్షమై యంబుదో
త్కర్షంబై గృహిణీవియోగగతచిం। తాక్రాంతపాంథవ్రజా
మర్షంబై కకుబంతకుంభగళితాం। భఃక్లిన్నభూశీర్షమై
వర్షాకాలము వచ్చెఁ బ్రజ్వలితశం। పామాలికాభీలమై.

గీ. వగవలాకదంతంబుల । వాసిఁగాంచి
ప్రస్రవద్వారిదాన ధా।కల వహించి
భారితటిదంకుశవిఘాత।ములకు నలిగి
గగనవీథిని గర్జించె । ఘనగజంబు.

గీ. ఇండ్లకుంబొందు భార్యల । నేలుకొనుఁడు
పాంథులార యంచు జగానఁ । బంచశరుఁడు
ఢమఢమధ్వనిమ్రోఁగించు । ఢక్క యనఁగఁ
గడల నడరె ఘనాఘన।గర్జనంబు

గీ. మేఘుఁడనుక్రూరదైత్యుఁ డ।మోఘబలుఁడు
నింగిఁగలచంద్రసూర్యుల । మ్రింగినంత
వార లొనరించు రోదన।ధ్వనియనంగ
దిక్కులను గర్జనంబు ప్ర।తిధ్వనించె.

గీ. యువతిచిత్తవృత్తి గ్రహింప । నోపకెందు
మూఢులై సంచరించు కా।ముకు లెఱుంగ
నస్థిరము నేకరాగర।మ్యంబు గుణవి
హీన మను రేంద్రచాప మొ । ప్పెసఁగెడి విని

గీ. ఘననృపతియుండు గగనప।త్తనమునందు
నింద్రచాపమను గోపుర । మెత్తువేళ
విరసవాక్కులవర్ణించు।భేకనామ
కాకవులకుఁ బంకాభిషే।కములభించె.

సీ. సూచికాభేద్యమై । చూడసొంపుగ మేఘ
మఖిలదిక్తటముల । నాక్రమించె
మబ్బులవీక్షించి । మదవికారంబునఁ
గేకులు క్రేయని । కేకరించె
నాశాంగనాతార। హారంబులనుబోలి
యమితధారాసార । మతిశయించె
నదులునూతులుచెఱువు । లెదిగి యేకముగాగ
నధ్వగసంచార । మణఁగిమణఁగె

గీ. వాతపోద్ధూతసంతాప । మంతరించె
విరహిణీమనస్తాపంబు । పెచ్చుపెరిగె
దుర్దినం బని జనులు కుం।దుటకుఁదోడు
దుర్గమంబుగ వ్యాపించెఁ । గర్దమంబు.

శా. ఆరావప్రతిరావముల్ నిగుడనీ।లాభ్రంబువర్షించె నే
డౌరా! చిత్రము; వారికాంతయు నసూ।ర్యంపశ్యమైయుండఁ
గా సీశేజా ప్రునిఁజూడకంతిపురులన్ ।నిద్రించుచు న్భైక్షుణల్
వారస్త్రీఁ దిలకించి హేళనముగన్ । భాషించినం జెల్లునే?

కం. చిటపటచినుకులు రాలెను
పటపటమనిపండ్లుకొఱికె । పాఱెను హంసల్
వటవటపేలిరి విరహులు
కటకటపడుచాతకములు। కడుపులు నిండెన్.

వ. ఆహేమసుందరుండు వర్షర్తుశీతలవాతపోతసందీపితకామా
గ్నిసంతప్తుండై, యనేకభంగులం జింతించి, దుఃఖించి కుల
కాంతం దలంచి, పశ్చాత్తాపముంబొంది, యన్యవిటన
మాకర్షితచిత్తయై తన్నుఁ బాసిన కామాక్షిం దలంచి వల
వంతకుఁ జిక్కి, సొక్కి, పంచబాణనిర్భిన్నహృదయుండై,
పూర్వపరిచయంబునకైన నన్నాదరింపకున్నె, మోమో
టము లేకయున్నె యని నిశ్చయించి సత్వరంబుగఁ గామా
క్షిగృహంబున కేగినంత,

గీ. అకట కుందేటి వేటకు । నరుగువాని
బెబ్బులి యెదుర్పవచ్చిన । విధము దోప
వలచి కామాక్షి వీక్షింప । వచ్చువాని
నెదురుకొని రండు రండని । వృద్ధవేశ్య.

గీ. రండు రండని యత్యాద।రమునఁ బిల్చి
యానన మొసంగి భాషించి । వేసముఁ గని
భళిర కాసైన లేకుండ । వచ్చె ననుచు
వికటముగ నవ్వి కోపించి । వెక్కిరించె.

గీ. "తగునునని యెంచి కామాక్షి । తగులమునకుఁ
బరుగుపరుగున వచ్చితే । బాగు! బాగు!
పొట్టకును బట్టకును లేక । పొక్కెదీవు.
కానియున్ లేనివానికి । సానియేల."

మ. రజతంబున్ గనకంబునంబరములన్ గ్రామంబులన్ మేడలన్
గజయూథంబుల గొప్ప వారువములన్ గామాక్షి కీవచ్చితో?
రజకుం డిచ్చినయస్వవస్త్రములు మై రాజిల్ల నుప్పొంగుచున్
భుజముల్ ద్రిప్పుచుఁ జూడవచ్చితివి పో పో బోడి పో మాదిగా.

గీ. అనుచుఁ బైఁబడవచ్చిన యామెఁ జూచి
సరససల్లాపసంభోగసౌఖ్య మనెడు
బిచ్చమున కొక్కదండంబు వేఁపెఁ గట్టు
కొనుము కామాక్షి యనుచు నాకుటిలుఁ డేగె.

చ. అరిగి గృహంబుఁ జేరి కులటాంగన చేసిన మోస మెంచి సుం
దరుఁడు సుమాస్త్రబాధ కెదఁ దాళఁగ లేక కృశించి యింటికిన్
బొరుగున వాసమున్న యొక ముద్దులగుమ్మను జూచి యామెతో
సరసముఁ జేయ నెంచి కనుసన్నలఁ దెల్పి గ్రహించె సమ్మతిన్.

ఆ. అర్ధరాత్రిమువేళ నా పె వాసముఁ జేరి
సురతకేళిఁ దేలి సోలిసోలి
గళమునందుఁ గ్రాలు కాంచనాభరణంబు
సంగ్రహించి యేగు సమయమునను.

చ. కులటను మించు నంచుఁ దన కోమలి పైఁ గలసందియంబు చే
నలికి కడిఁ బట్టి యెవ్వఁడో నిజాంగనకై చను దెంచె నంచు లోఁ
దలఁచి మగండు మేలుకొని దాని విటుం గని చోరుఁ డంచు న
క్కలిపడి దొంగ దొంగ యని కెవ్వన నేడ్చెఁ బురంబు మేల్కొనన్.

చ. పలువురువచ్చిసుందరునిఁ బట్టి గళాభరణంబుఁ గాంచినాఁ
డలరి తలారులంబిలిచి రంతట వారలువచ్చి చోరుఁడు
క్కలుఁడనివానిదుమ్మెలను గట్టిగఁ గొట్టి కరంబులన్ వడిన్
గొలుసులఁ జేర్చికట్టి చెఱ కున్ జని రేమనవచ్చు దుర్విధిన్.

వ. అమ్మరునాఁ డారాజభటులు,

గీ. చంద్రరేఖాదేవి కొలువుండు సమయమునకు
హేమసుందరుఁ గొంపోయి యెదుటఁ బెట్టి
యపహరించినవాఁ డంచు నాభరణముఁ
జూపి యాజ్ఞకై తలవంచి చూచుచుండ్రి.

వ. అనంతర మాభూపాలవరుండు జారచోరశిఖామణియగు
నా హేమసుందరుం దిలకించి యతండు వైద్యవృత్తిని జీవిం
చువాఁడుగా సభ్యులవలన నెఱింగి నిజాస్థానరాజవైద్య
వరుల రావించి, వైద్యశాస్త్రజనితజ్ఞానం బమోఘంబని
ప్రశంసించుచుఁ హేమసుందరుఁ బరిశోధింపఁదలంచి, సభ
లోఁ గూర్చుండఁబెట్టి,

ఉ. చలమే పారఁగ వైద్యశాస్త్రవిధులన్ జర్చించి, రోగంబులం
గలభేదంబుల నౌషధంబులఁ బరీక్షం జేసి, మూర్ఖుండుఁ లో
కులవిత్తంబుహరించుచోరుఁడనుచున్ గోపించి యత్యుగ్రుఁడై
"వలువా" యంచువిధించె భూవరుఁడు యావజ్జీవనిర్బంధమున్.

వ. ఇట్లా హేమసుందరుండు,

శా. కారంజిక్కి కృశించి దైన్యమున ముక్తాలంబు దుఃఖించి యా
కారా! దైవము ప్రోవుమంచు నెదలో ధ్యానించి క్షీణించె, సం
సారంబంచుఁ గులాంగనం దలఁచి పశ్చాత్తాపమున్ బొందె దా
గారాబంబుగ నేలినట్టి కులటన్ గామాక్షి గర్హించుచున్.

గీ. నీతి నెడఁబాసి ప్రాణహానియు నొనర్చి
జనుల వంచించి విత్తంబు సంగ్రహించె
భార్యఁ బీడించె వేశ్యకుఁ బ్రాపొసంగె
ననుభవింపక తప్పునే ఘోరయఘంబు.

మ. గురవస్థం దలపెట్టి యిప్పుడు మదిన్ దుఃఖించినన్ జెల్లునే?
స్థిరుఁడై యార్యుల వాక్కులన్ వినెనె? బుద్ధిం గల్గి వర్తించెనే?
సిరియున్ యౌవనమున్ భుజద్వయబలోత్సేకంబు గర్వింపం బన
శ్వరమే యాత్మకృతంబు వ్యర్థమగునే "భ్రష్టస్య కావాగతిః"

క. మతిమంతుఁ డెవ్వఁ డీన
త్కృతిసారాంశము గ్రహించి కీర్తించును వాఁ
డతిధృతిమై క్షితిలో స
ద్గతికిన్ గుఱియై మెలంగు గౌరవ మొందున్.

మ. ఘనభావార్థపదప్రయోగసరణిన్ గ్రంథంబులన్ వ్రాసినన్
వినివిద్వాంసులు సంతసింతురనుచున్ "విద్వత్సుదారిద్ర్యతా"
యనున్యాయ్యంబటులుండఁగా "సుకవితా యద్యస్తి రాజ్యేనకిమ్"
మ్మనువారోక్తిఁ దలంచి వ్రాసితి నుపాఖ్యానంబనూనంబుగన్.

మ. ధనకాంతాకుచమండలంబునకుఁజిత్తంబిచ్చి చిత్తంబుయౌ
వనముం బాసి విరక్తిఁ జెందితు దకున్ "వైరాగ్యమేవాభయం"
బని వర్తించి జనాళికిన్ హితము సౌహార్దంబు సందెల్పు నా
తనికి న్మెచ్చు లిఖో నొసంగితిని యేతద్గ్రంథకర్తృత్వముల్.

—♦ ఆశ్వాసాంతము ♦—

క. నయవినయసుగుణధుర్యా
భయదాసురధైర్యకార్య భంజనచర్యా
జయలక్ష్మీప్రియకాంతా
నయనీకృతపుష్పవంత నతహనుమంతా.

—♦ మంగళమహాశ్రీవృత్తము ♦—

చిత్తజవిరోధివిధిజిష్ణుసురసన్నుత విశేషగుణరత్నగణపేటీ
మత్తరిపుదైత్యగజమారణకళాకలితమంజులయశస్తురగధాటీ
కృత్తశివచాపరవకృష్టకృశకర్ణయుగకృచ్ఛ్రయుతభార్గవ
జయశ్రీ, చిత్తనువిలాసముని సేవితపదాంబుజ! విశిష్టజనమం
గళమహాశ్రీ.

గద్య: ఇది శ్రీరామచంద్ర కరుణాకటాక్షప్రసాదిత సత్కవిత
లతాప్రసూయమానంబై నవీనప్రబంధంబయిన హేమ
సుందరోపాఖ్యానంబు నందుఁ జరమోదంతం బను
తృతీయాశ్వాసము నందు సర్వంబు
సంపూర్ణము.

శ్రీరామార్పణమస్తు.

"రాష్ట్రేతరాంధ్రులు" Andhras Abroad.

ఇదియొక ఆంధ్రమాసపత్రిక. క్రౌన్ $\frac{1}{4}$ సైజున ముద్రింపబడుచున్నది సంవత్సరచందా ఒక రూపాయి ముందుగా చెల్లించవలెను. ఖరగపుర ఆంధ్రజనసంఘము వారి యాజమాన్యమున ప్రకటింపబడుచున్నది. దీనికి ముఖ్యసంపాదకులు ఆంధ్రసభారత్న భండారు దండపాణి పంతులుగారు. ఇందు సాంఘిక, ఆర్థిక, విద్యా, ఆరోగ్య, పారిశ్రామిక, నైతిక, వాఙ్మయ మత విషయములగూర్చిన వ్యాసము లుండును. రాష్ట్రేతరాంధ్రులం దాంధ్రత్వము స్థిరత్వము వహించునటుల జేయుటకును, ఆంధ్రోద్యమప్రచారము గావించుటకును, ఆంధ్రులకును ఇతరజాతులవారికిని నడుమ పరస్పరసోదరభావము నెంపొందించుటకును, రాష్ట్రేతరాంధ్రుల సాంఘిక కార్యక్రమముల నెల్ల కేంద్రీకరించుటకును నిరంతరకృషి సేయును. రాష్ట్రీయ, రాష్ట్రేతర ఆంధ్రులెల్లరును స్త్రీపురుషవిచక్షణలేక చదువవలసిన పత్రికారాజము. రాష్ట్రేతరాంధ్రుల నడుమ ప్రచారము గోరువారు "రాష్ట్రేతరాంధ్రు"లందు ప్రకటించిననే మనోరథసిద్ధినందగలరు. వివరములు గోరువారు.—

"ఆంధ్రజనసంఘ గౌరవకార్యదర్శిగారికి
ఖరగపురము" అని వ్రాయనగును.

SRI RAMAKRISHNA.

A High Class Religions Monthly Magazine English
Editor:-G. L. N. SARMA, ADRA. Manbhum dt. India.

GIVES— Full information of all the Rama Krishna Missions established throughout the length and breadth of India and other Continents.

DEALS WITH—All forts of religions Philosophical, Educational & Moral subjects written by Eminent Scholars.

TEACHES—Teachings of the Great men such as Sr. Ramakrishna, Buddha, Sankaracharyai Vivekananda Etc

☞ Annual Subscreption Rupee one only to be paid in advance. Single copy Annas two only.